విత్తనం.. మొలకెత్తిద్దాం..

చిట్టి చేతులు.. లక్ష విత్తన బంతులు

స్వచ్ఛమైన గాలి, శుద్ధమైన నీరు, ఆరోగ్యకరమైన పర్యావరణం.. ఇవే రాబోయే తరాలకు మనం ఇచ్చే అత్యంత విలువైన ఆస్తులు. ఈ రోజు మనం తీసుకునే చిన్న చిన్న పర్యావరణ అనుకూల నిర్ణయాలు, రేపటి పెద్ద మార్పులకు నాంది పలుకుతాయి. ఈ ఆశయంతోనే గుంటూరులోని రోటరీ క్లబ్ ఆదర్శ్.. విద్యార్థులతో లక్ష సీడ్ బాల్స్ (విత్తన బంతుల) తయారీ కార్యక్రమం చేపట్టింది. వేప, చింత, గానుగ, రాగి వంటి బలమైన వృక్షజాతులకు సంబంధించిన విత్తనాలను మట్టి, కంపోస్ట్ మిశ్రమంలో విద్యార్థులు బంతులుగా తయారు చేశారు. వీటిని ఖాళీ స్థలాలు, కొండ ప్రాంతాలు, అడవులలో వెదజల్లడం ద్వారా ప్రకృతి సహజమైన పద్ధతిలో మొలకెత్తుతాయి. గుంటూరులోని చిన్మయ స్కూల్ ఆవరణలో వెయ్యి మంది విద్యార్థులతో లక్ష విత్తన బంతులు తయారు చేయించారు. వాటిని ఆరబెట్టి అటవీ శాఖ అధికారులకు అందించనున్నామని గుంటూరు రోటరీ క్లబ్ ఆదర్శ్ అధ్యక్షురాలు అన్నె శివకుమారి తెలిపారు.

\- ఈనాడు అమరావతి

తయారు చేసిన విత్తన బంతులను చూపుతున్న విద్యార్థులు

విజయ పాల సేకరణ ధర పెంపు

సెప్టెంబరు 1 నుంచి అమలు

విజయవాడ, న్యూస్‌టుడే: పాల సేకరణ ధర లీటరు రూ.88కు పెంచడంతో సుమారు లక్షన్నర మంది పాడి రైతులకు అధిక ప్రయోజనం చేకూరుతుంది. చిట్టినగర్ సమీపంలోని విజయ డెయిరీ ప్రాంగణంలో పాలకమండలి సభ్యుల సమావేశం శనివారం నిర్వహించారు. పాల సేకరణ ధర పెంపుపై చర్చించారు. ప్రస్తుతం గేదె పాల సేకరణ ధర 10 శాతం వెన్న ఉన్న లీటరు పాలకు రూ.85 ఇస్తుండగా, అదనంగా రూ.3 పెంచడం వల్ల రూ.88కి చేరింది. ఆవు పాల ధర లీటరు రూ.25లు ఉండగా, ఇప్పుడు రూ.4 పెంచడంతో లీటరు పాల సేకరణ ధర రూ.29కి చేరింది. పెంచిన ధరలు సెప్టెంబరు 1వ తేదీ నుంచి అమల్లోకి వస్తున్నాయి. పశుపోషణపై ఆధారపడి జీవిస్తున్న రైతులకు ఇదొక తీపి కబురు.

వాన కనిష్ఠం... సాగు కష్టం

- ఖరీఫ్‌ను దెబ్బకొట్టిన ఎల్‌నినో
- 59 శాతం విస్తీర్ణంలోనే పంటలు

ఈనాడు, అమరావతి

జిల్లాలో ఖరీఫ్‌లో సాగవ్వాల్సిన పంటల విస్తీర్ణం.. 1,09,228 హెక్టార్లు

ఇప్పటివరకు సాగైంది.. 64,392 హెక్టార్లు

అంటే 59 శాతం...

ఎల్‌నినో వ్యవసాయ రంగాన్ని కుదిపేస్తోంది. ఖరీఫ్‌ను తీవ్రంగా దెబ్బకొట్టింది. ప్రధానంగా వరి, పత్తి, మినుము, మిర్చి, పసుపు పంటల సాగు అంతంతమాత్రంగానే ఉంది. మిగిలిన పంటల్లో కొన్ని పరిమిత విస్తీర్ణంలో కూడా సాగులో లేని పరిస్థితి. వర్షాభావ పరిస్థితులు.. కాలువలకు సాగునీటిని విడుదల చేయకపోవడంతో ముందుకు సాగలేని దుస్థితి.

లోటు వర్ష పాతం..

ఖరీఫ్ ప్రారంభం నుంచి లోటు వర్షపాతం కొనసాగుతోంది. కీలకమైన జులైలో 59% లోటు నమోదు కావడంతో సాగుకు పెద్ద దెబ్బ తగిలింది.

నెల	సాధారణం (సగటు మిల్లీలీటర్లలో)	కురిసింది (సగటు మిల్లీలీటర్లలో)	లోటు శాతం
జూన్	97.1	90.1	-7
జులై	164.9	67.3	-59
ఆగస్టు 24నాటికి	127.5	70.1	-38

నాగార్జున సాగర్ కాలువలకు సాగునీటి విడుదల లేకపోవడంతో అక్కడక్కడ ఉన్న బోరుబావుల్లో సైతం నీటి లభ్యత తగ్గింది. కూరగాయలు, పండ్ల తోటల రైతులు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. భూగర్భజలాలు అడుగంటిపోతున్నాయి.

వరి.. ★43,858 ★61,222 — పశ్చిమ డెల్టాలో అడపాదడపా కురిసిన వర్షాలకు.. కాలువలకు వస్తున్న అరకొర నీటితోనే వరిని వెద పద్ధతిలో సాగు చేశారు. పంటను కాపాడుకోవడానికి కాలువ అడుగు భాగంలో వెళ్తున్న నీటిని ఆయిల్ ఇంజిన్లతో తోడి తడుపుతున్నారు.

పత్తి ★16,700 ★22,935 — సీజన్ ప్రారంభంలోనే సాగు చేసిన పంట కొంత మెరుగ్గా ఉన్నా.. ఆ తరువాత వేసింది ఎదుగుదల లేదు. వాడిపోయిన పత్తి ఇటీవల కురిసిన వర్షాలకు తేరుకున్నా.. పూర్తిగా వర్షాల మీదనే ఆధారపడడంతో దిగుబడులపై ప్రభావం పడనుంది.

పసుపు ★960 ★1,368 — ధర బాగున్నా నీటి కొరత కారణంగా రైతులు సాగు చేయలేకపోతున్నారు.

మినుము ★579 ★2,761

★ సాధారణ విస్తీర్ణం ★ సాగైంది.. (హెక్టార్లలో)

వరదకు అడ్డుకట్ట.. అమరావతికి అనుసంధానం

- ఈ-1 రహదారితో పర్యాటకాభివృద్ధి
- రూ.443 కోట్లతో బృహత్తర ప్రణాళిక

ఈనాడు - అమరావతి

రాజధాని అమరావతి నగరానికి అనుసంధానాన్ని పెంచే కీలకమైన కృష్ణా కుడిగట్టు కరకట్ట విస్తరణ పనులు ప్రారంభమయ్యాయి. భవిష్యత్తులో భారీ వరదలను తట్టుకునేలా అధునాతనంగా విస్తరిస్తున్నారు. గతంలో ఉన్న సింగిల్ రోడ్డు స్థానంలో నాలుగు వరుసల రహదారి నిర్మిస్తున్నారు. ఈ-1 రోడ్డుగా అభివృద్ధి చేస్తున్న ఈ మార్గం.. కృష్ణా తీరం వెంట అమరావతి అభివృద్ధికి కీలకం కానుంది. రాజధాని అమరావతికి విజయవాడను అనుసంధానించేలా ఇటీవల సీడ్ యాక్సెస్ రోడ్డును ప్రభుత్వం ప్రారంభించిన సంగతి తెలిసిందే.

> నదికి వరదలు వచ్చిన సమయంలో తీర గ్రామాలను రక్షించేలా 1954లో కరకట్ట నిర్మించారు. అప్పట్లో జలవనరుల శాఖ అధికారుల తనిఖీ నిమిత్తం 22 కిలోమీటర్ల పొడవుతో.. 5.5 మీటర్ల వెడల్పుతో ఒకే వరుస రోడ్డు వేశారు. కట్ట సగటు ఎత్తు 4.50 మీటర్లు.

మాస్టర్ ప్లాన్‌లో విస్తరణ

అమరావతిని రాజధానిగా ప్రకటించిన సమయంలో విజయవాడ నుంచి వెళ్లేందుకు కరకట్ట మార్గాన్నే వినియోగించారు. అప్పట్లో హడావుడిగా సింగిల్ రోడ్డును తాళ్లాయపాలెం వరకు తారురోడ్డుగా వేసి వాహనాల రాకపోకలకు ఇబ్బంది లేకుండా చేశారు. సీడ్‌యాక్సెస్ రహదారిని వెంకటపాలెం వరకు నిర్మించే వరకు సీఎం చంద్రబాబు సహా వీఐపీలందరూ ఇదే మార్గంలో సచివాలయానికి వెళ్లి వచ్చేవారు.

అమరావతి మాస్టర్ ప్లాన్‌లో ఈ-1 రోడ్డుగా కరకట్ట రహదారి విస్తరణను ప్రతిపాదించారు. ఇటీవలే అభివృద్ధి పనులు మొదలయ్యాయి.

ఉద్దండరాయునిపాలెంలో ఈ-1 రహదారి విస్తరణ పనులు

ప్రకాశం బ్యారేజీ నుంచి వైకుంఠపురం వరకు ఈ రహదారి ఉంది. ప్రస్తుతం మంతెన సత్యనారాయణరాజు ఆశ్రమం నుంచి ఉద్దండరాయునిపాలెం వరకు 6.90 కిలోమీటర్ల మేర పనులు వేగంగా జరుగుతున్నాయి. ఇందుకు ప్రభుత్వం రూ.443.26 కోట్లకు పరిపాలన అనుమతులిచ్చింది. మూడు ప్యాకేజీలకుగాను రూ.313.37 కోట్లతో ప్రముఖ నిర్మాణ సంస్థలు ఎంవీఆర్ ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్, ఎన్‌సీసీ ఒప్పందాలు కుదుర్చుకున్నాయి.

13.90 లక్షల క్యూసెక్కుల వరదను తట్టుకునేలా..

- కుడి కరకట్టను 11.50 లక్షల క్యూసెక్కుల ప్రవాహాన్ని తట్టుకునేలా అప్పట్లో నిర్మించారు. 2024లో నదికి వరద వచ్చినప్పుడు 11.43 లక్షల క్యూసెక్కుల గరిష్ఠ ప్రవాహం నమోదైంది. భవిష్యత్తులో 13.90 లక్షల క్యూసెక్కుల వరద వచ్చే అవకాశం ఉందన్న నిపుణుల అంచనా మేరకు ఆ ప్రవాహాన్ని తట్టుకునేలా డిజైన్ చేశారు.
- కరకట్టను 24 మీటర్ల వెడల్పు.. 6 మీటర్ల సగటు ఎత్తుకు పెంచుతున్నారు.
- నదివైపు నీటి కోతను ఆపడానికి 'కటాఫ్ వాల్'.. అమరావతివైపు రక్షణ కోసం 'టో వాల్' గట్లపై రాళ్లను అమర్చేలా వరద నిరోధక పద్ధతులు వాడుతున్నారు.
- కరకట్ట బలోపేతం ద్వారా రాజధానికి భవిష్యత్తులో వరద భయం ఉండదు.

ఐకానిక్ యాక్సెస్ రోడ్డుగా..

ఈ-1 రహదారి అమరావతికి ఐకానిక్ యాక్సెస్ రోడ్డుగా మారబోతోంది. అధునాతన వీధి లైటింగ్, అందమైన పచ్చదనంతో కూడిన మీడియన్ అండ్ స్లోప్ ల్యాండ్ స్కేపింగ్, పాదచారుల కోసం ప్రత్యేక కాలిబాటలు, స్ట్రీట్ ఫర్నిచర్‌తో ఈ మార్గం ప్రయాణికులకు సరికొత్త అనుభూతిని ఇవ్వనుంది. పలు పర్యాటక ప్రాజెక్టులు రానున్నాయి. ఉదయం, సాయంత్రం వేళల్లో ప్రజలు సేదతీరేలా.. సందర్శకులకు అవసరమైన పర్యాటక ఆకర్షణలు ఏర్పాటు చేయనున్నారు.

మరమ్మతులు దండగ... కూల్చివేతకే మొగ్గు

- పాత తాగునీటి పథకాల తొలగింపునకు రంగం సిద్ధం
- భూకంపాలను తట్టుకునేలా కొత్త డిజైన్లు

ఈనాడు, అమరావతి

గుంటూరు ప్రజలకు భవిష్యత్తులో ఇబ్బందులేకుండా తాగునీటి వ్యవస్థ ఉండేలా నగరపాలక సంస్థ చర్యలు చేపట్టింది. మొత్తం వ్యవస్థను అభివృద్ధి చేసేందుకు రంగంలోకి దిగింది. పలు ప్రాంతాల్లో కొత్త ఎలివేటెడ్ లెవెల్ సర్వీస్ రిజర్వాయర్ల (ఈఎల్‌ఎస్‌ఆర్) నిర్మాణాన్ని వేగవంతం చేయడంతోపాటు శిథిలమైన పాత రిజర్వాయర్లను కూల్చేసి వాటి స్థానంలో కొత్తవి చేపట్టేందుకు ప్రయత్నిస్తున్నారు.

కొత్త ఈఎల్‌ఎస్‌ఆర్‌ల పురోగతి ఇలా..

ఏటీ అగ్రహారంలో నిర్మాణంలో ఉన్న ఈఎల్‌ఎస్‌ఆర్ ట్యాంకు

■ బీఆర్ స్టేడియం వద్ద 1,590 కిలోలీటర్ల సామర్థ్యంతో రూ.4.60 కోట్ల అంచనాతో కొత్త ఈఎల్‌ఎస్ఆర్ నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఉన్న పైపులైన్‌తో అన్ని అనుసంధానాలు పూర్తికాగా.. ట్రయల్‌రన్ విజయవంతమైనట్టు అధికారులు చెబుతున్నారు. త్వరలోనే పాత ఈఎల్‌ఎస్ఆర్‌ను కూల్చేయనున్నారు.

■ ఉద్యోగ నగర్ వద్ద రూ.4.50 కోట్లతో 1,590 కిలోలీటర్ల సామర్థ్యంతో నిర్మాణం పురోగతిలో ఉంది.

■ ఏటీ అగ్రహారం వద్ద 1,600 కేఎల్ సామర్థ్యంతో రూ.4.50 కోట్లతో కొత్త ఈఎల్‌ఎస్ఆర్ నిర్మాణం 30 శాతం పూర్తయింది.

ఐదింటికి మరమ్మతులు కష్టం

నెహ్రూనగర్, అగ్రహారం, గుజ్జనగుండ్ల, నల్లచెరువు, శారదాకాలనీల్లోని ఓవర్‌హెడ్ ట్యాంకులు శిథిలమయ్యాయి. వీఆర్ సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాల సమర్పించిన స్ట్రక్చరల్ స్టెబిలిటీ అసెస్‌మెంట్ నివేదిక ప్రకారం పాతవాటికి మరమ్మతులు చేయడం చాలా ఖర్చుతో కూడుకున్న పని. అంత భరించినా.. వాటి జీవితకాలం కేవలం రెండు నుంచి మూడేళ్లకు మాత్రమే పొడిగించవచ్చని స్పష్టం చేసింది. అందుకే పాతవి కూల్చేసి.. కొత్తవి నిర్మించాలని జీఎంసీ నిర్ణయించింది. దీనికి జనరల్ ఫండ్స్ నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపింది.

ప్రభుత్వ అనుమతులు రాగానే...

ప్రభుత్వ అనుమతి, నిధులు మంజూరైన వెంటనే పాతవి కూల్చేస్తామని జీఎంసీవర్గాలు తెలిపాయి. అనుభవజ్ఞులైన సివిల్ ఇంజినీర్లు, భద్రత నిపుణుల పర్యవేక్షణలో ఈ ప్రక్రియ చేపట్టనున్నారు. అనంతరం వాటి స్థానాల్లో భూకంపాలను తట్టుకునేలా కొత్తవి నిర్మించేందుకు డిజైన్లు రూపొందిస్తున్నారు.

జాబితాలో మార్పులు చేర్పులకు చివరి గడువు నేడు

ఫారం-6, 7, 8 దరఖాస్తులకు అవకాశం

జిల్లా పరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే : ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియ తుది దశకు చేరుకుంది. సర్-2026లో భాగంగా ఓటర్ల జాబితాలో నూతనంగా పేరు నమోదు చేసుకోవడం, పేర్లు తొలగించడం, వివరాల్లో మార్పులు, సవరణలకు ఈ నెల 30 (ఆదివారం)తో గడువు ముగియనుంది. ఎన్నికల కమిషన్ ఆదేశాలతో ఆదివారం జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సి.ఎం. సాయికాంత్ వర్మ తెలిపారు. బీఎల్‌వోలు అందుబాటులో ఉంటారని.. ఫారం 6, 7, 8 దరఖాస్తులు అందజేయవచ్చన్నారు.

ఫారం-6 : కొత్తగా ఓటరుగా నమోదు చేసుకోవడానికి లేదా అర్హత కలిగిన వ్యక్తి పేరు ఓటర్ల జాబితాలో చేర్చడానికి ఈ దరఖాస్తు సమర్పించవచ్చు.

ఫారం-7 : ఓటర్ల జాబితాలోని అనర్హుల పేర్లు తొలగించాలని అభ్యంతరం, తొలగింపు కోసం దరఖాస్తు అందజేయవచ్చు.

ఫారం-8 : ఓటరు వివరాల్లో అవసరమైన సవరణలు, ఓటు బదిలీకి ఈ దరఖాస్తు అందించాలి.

★ దరఖాస్తులను సంబంధిత ఈఆర్‌వో ఈఆర్‌వో, ఏఈఆర్‌వో కార్యాలయాల్లో, బీఎల్‌వోల వద్ద అందించాలి. ★ ఆన్‌లైన్‌లో CEO, Andhra Pradesh అధికారిక వెబ్‌సైట్ (https:///ceoandhra.nic.in) లేదా Election Commission of India (ECI) అధికారిక వెబ్‌సైట్ (https:///eci.gov.in) లో దరఖాస్తులు చేసుకోవచ్చు.

నీట్ కేంద్రాల వద్ద బందోబస్తు కట్టుదిట్టం

జిల్లా పరిషత్తు, గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: జిల్లాలో నీట్ పీజీ- 2026 పారదర్శకంగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి ఖాజావలి సూచించారు. అన్ని శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శనివారం సమీక్షించారు. 6 కేంద్రాల్లో కంప్యూటర్ ఆధారిత విధానంలో పరీక్ష నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఆదివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలు ఉంటాయి. ఉదయం 7 గంటలకు అభ్యర్థులను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతిస్తారన్నారు. విద్యుత్తు నిరంతరం ఉండేలా చర్యలు తీసుకోవాలని విద్యుత్‌శాఖ అధికారులను ఆదేశించారు. అభ్యర్థుల కోసం ఆర్టీసీ బస్సులు నడపాలని సూచించారు. కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ వకుల్ జిందాల్ వెల్లడించారు. ఉదయం 8:30 గంటల తర్వాత పరీక్షా కేంద్రాల్లోకి ఎవరినీ అనుమతించరని స్పష్టం చేశారు. సెల్‌ఫోన్, స్మార్ట్ వాచ్‌లు, బ్లూటూత్, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు నిషేధమన్నారు.

సమాజమే ప్రయోగశాల.. సామాన్యుడి కష్టాలే సిలబస్

- రోబోటిక్స్‌తో సరికొత్త ప్రయోగాలు
- సామాజిక సవాళ్లకు పరిష్కారాల అన్వేషణ

ఈనాడు, అమరావతి

రోబోటిక్స్ రంగం కొత్త పుంతలు తొక్కుతోంది. సిలబస్ పూర్తి చేసి.. ప్రాజెక్టులు సబ్మిట్ చేసి మార్కులు తెచ్చుకునే పాత విధానానికి విద్యార్థులు, అధ్యాపకులు స్వస్తి పలికారు. సమస్యలకు సాంకేతిక పరిష్కారాలు చూపే దిశగా అడుగులేస్తున్నారు. గుంటూరు, అమరావతి పరిధిలోని ప్రైవేటు విశ్వవిద్యాలయాల్లో నూతన ఆవిష్కరణలకు ప్రాణం పోస్తున్నారు.

★ వ్యవసాయంలో కూలీల కొరతను అధిగమించేందుకు 'స్మార్ట్ అగ్రి రోబో'లను డిజైన్ చేస్తున్నారు. దిగుబడుల అంచనాకు ఏఐ అనుసంధానిత డ్రోన్లు వాడుతున్నారు.

★ భవన నిర్మాణ, కర్మాగారాల్లో కూలీల శారీరక శ్రమను తగ్గించేందుకు ఎక్సో స్కెలిటన్ సూట్లను, ప్రమాదకర వాతావరణంలో పని చేసే రోబోటిక్ చేతులను అభివృద్ధి చేస్తున్నారు.

సామాజిక సమస్యల పరిష్కారంలో..

- మ్యాన్‌హోల్స్ క్లీనింగ్ వ్యవస్థను మార్చేలా మురుగును శుభ్రం చేసే రోబోలకు రూపకల్పన చేస్తున్నారు.
- విపత్తుల్లో భవనాల శిథిలాల కింద చిక్కుకున్నవారిని గుర్తించేందుకు, మహిళల భద్రతకు అత్యవసర సమయాల్లో స్పందించే సెన్సార్ ఆధారిత రోబోటిక్ వ్యవస్థలపై ప్రయోగాలు ముమ్మరమయ్యాయి.

ల్యాబ్‌లు, ఇంక్యుబేషన్ సెంటర్ల అండ.. నూతన ఆవిష్కరణలకు ప్రైవేట్ విశ్వవిద్యాలయాలు ఆధునిక సెన్సార్లు, ఏఐ, ఐవోటీ, 3డీ ప్రింటింగ్ టెక్నాలజీలతో రోబోటిక్స్ ప్రయోగశాలలను అందుబాటులోకి తెస్తున్నాయి. ఇంక్యుబేషన్ సెంటర్ల ద్వారా ఆర్థిక, సాంకేతిక సహకారాన్ని అందిస్తున్నాయి.

విద్యార్థులు సిద్ధం చేసిన వివిధ రకాల రోబోలు

పేటెంట్ సాధనే లక్ష్యంగా... మేధో సంపత్తి హక్కులపై దృష్టి సారించిన విద్యార్థులు మోడల్స్‌ను పరిశీలించి వదిలేయకుండా తుది రూపు తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇంకొంతమంది స్టార్టప్‌లకు ఊపిరి పోస్తున్నారు.

కొన్ని ఆవిష్కరణలివీ...

వీఐటీ-ఏపీ ఇంటెలిజెంట్ సూపర్ యుటిలిటీ (విసు): ఇది 3డీ ప్రింటింగ్ సాంకేతికతతో తయారు చేసిన రోబో. వాయిస్, ఫేస్ రికగ్నిషన్ ఫీచర్లు ఉన్నాయి. 25కుపైగా మోటార్ల సాయంతో మనిషి కదలికలను అచ్చం అలాగే అనుకరిస్తుంది.

సెంటినెల్ ఎక్స్: నాలుగు కాళ్లతో నడిచే రోబో. మానవ ప్రమేయం లేకుండా సరిహద్దుల్లో నిఘాకు రూపొందించారు. ఏఐ, ఫేషియల్ రికగ్నిషన్, శత్రువుల ఆయుధాలను పసిగట్టే అత్యాధునిక సెన్సార్లు ఉన్నాయి.

లోకీ: భౌతిక ఆస్తులను సురక్షితంగా ఉంచడానికి ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, క్లౌడ్ ఆర్కిటెక్చర్‌తో రూపొందించిన ఆధునిక స్మార్ట్ లాక్ వ్యవస్థ.

ఏఐ రోబోట్ హెడ్: చుట్టుపక్కల పరిస్థితులను పర్యవేక్షించేందుకు వీలుగా ఇంటిగ్రేటెడ్ కెమెరా సెన్సార్‌లతో ఉంది.

వ్యవసాయ డ్రోన్: పంటల ఆరోగ్యాన్ని పర్యవేక్షించి.. రైతులను అప్రమత్తం చేసే అధునాతన వ్యవసాయ డ్రోన్ టెక్నాలజీ ఇది.

రోబోటిక్ ఇరిగేషన్ సిస్టమ్: పంటలకు అవసరమైన నీటి సరఫరాను ఆటోమేటిక్‌గా అంచనా వేసి పంపిణీ చేసే ఐవోటీ ఆధారిత ఆవిష్కరణ.

గుంటూరు ఛానల్ పరిహార బిల్లులు సిద్ధం

పట్టాభిపురం, న్యూస్‌టుడే : గుంటూరు ఛానల్ ఎక్స్‌టెన్షన్‌కు భూములు ఇచ్చిన రైతులకు భూసేకరణ పరిహారం అందించే ప్రక్రియలో మరో ముందడుగు పడిందని శనివారం కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ఓ ప్రకటనలో వెల్లడించారు. గారపాడు, ప్రత్తిపాడు, మల్లాయపాలెం, కొండేపాడు, రావిపాడు గ్రామాలకు చెందిన 51 మంది రైతులకు నాలుగో విడత కింద రూ.17.09 కోట్ల విలువైన 5 సీఎఫ్ఎంఎస్ బిల్లులు సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. మిగిలిన రూ.14 కోట్ల పరిహారాన్ని త్వరలో విడుదల చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

గుంటూరు-వికారాబాద్ మధ్య ప్రత్యేక రైలు

ఈనాడు, అమరావతి: ప్రయాణికుల రద్దీని తగ్గించేందుకు గుంటూరు-వికారాబాద్ మధ్య ప్రత్యేక రైలు (07227)ను దక్షిణ కోస్తా రైల్వే ప్రారంభిస్తోంది. ఆదివారం రాత్రి 9.45 గంటలకు గుంటూరులో బయల్దేరి సోమవారం ఉదయం 5 గంటలకు వికారాబాద్ చేరుతుంది. తిరుగు ప్రయాణంలో ఈ రైలు (07228) సోమవారం రాత్రి 10 గంటలకు వికారాబాద్‌లో బయల్దేరి మంగళవారం ఉదయం 6.10 గంటలకు గుంటూరు చేరుతుంది. 24 ఐసీఎఫ్ కోచ్‌లుంటాయి. 2 ఎస్ఎల్ఆర్, 10 జనరల్ సెకండ్ క్లాస్, 6 స్లీపర్, 5 ఏసీ త్రీటైర్, 1 ఏసీ టూటైర్ కోచ్‌లు అందుబాటులో ఉంటాయి. సత్తెనపల్లి, పిడుగురాళ్ల, నడికుడి జంక్షన్, విష్ణుపురం, మిర్యాలగూడ, నల్గొండ, చర్లపల్లి, సికింద్రాబాద్, బేగంపేట, లింగంపల్లి స్టేషన్లలో ఆగుతుందని గుంటూరు డివిజన్ ప్రజా పౌరసంబంధాల అధికారి జి.వి.ఎస్.భరత్‌కుమార్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఈ-13 రోడ్డు నిర్మాణానికి భూసేకరణలో కీలక ముందడుగు

3.34 ఎకరాల ఎయిమ్స్ భూమి కేటాయింపునకు కేంద్రం అనుమతి

ఈనాడు, అమరావతి: ప్రజారాజధాని అమరావతి నుంచి జాతీయరహదారి-16కి అనుసంధానమయ్యే ఈ-13 రోడ్డుకు అవసరమైన 3.34 ఎకరాల మంగళగిరి ఎయిమ్స్ భూమిని కేటాయించేందుకు కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వశాఖ సూత్రప్రాయ ఆమోదం తెలిపిందని కేంద్ర కమ్యూనికేషన్స్ గ్రామీణాభివృద్ధిశాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ-13 రోడ్డును జాతీయరహదారికి అనుసంధానం చేసే కారిడార్ నిర్మాణానికి అడ్డంకులు తొలగిపోయాయన్నారు. ఈ భూమికి ప్రత్యామ్నాయంగా 10 ఎకరాల భూమిని జిల్లా యంత్రాంగం ద్వారా ఎయిమ్స్‌కు త్వరగా అప్పగించే ప్రక్రియను ముందుకు తీసుకెళ్లాలని కేంద్ర ఆరోగ్యశాఖ సూచించిందని పెమ్మసాని తెలిపారు. ఎయిమ్స్ మంగళగిరికి రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన సుమారు 183 ఎకరాల భూమిలో ఇంకా పెండింగ్‌లో ఉన్న 6.04 ఎకరాల భూమి డీమార్కేషన్, అప్పగింత ప్రక్రియను కూడా సంబంధిత అధికారులతో సమన్వయం చేసి పూర్తి చేస్తామన్నారు.

పిడుగురాళ్లలో ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్‌కు హాల్ట్

కరాస, పట్నంబజారు, న్యూస్‌టుడే : లింగంపల్లి-విజయవాడ ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ పిడుగురాళ్ల రైల్వేస్టేషన్‌లో సెప్టెంబరు 4 నుంచి ఆరు నెలల పాటు ప్రయోగాత్మకంగా నిలపనున్నారు. లింగంపల్లి-విజయవాడ (12796) రైలు పిడుగురాళ్లకు ఉదయం 8.06 గంటలకు చేరుకుని 8.07 గంటలకు బయలుదేరుతుంది. విజయవాడ-లింగంపల్లి (12795) రాత్రి 7.08 గంటలకు పిడుగురాళ్లకు చేరుకుని 7.09 గంటలకు బయలుదేరుతుందని రైల్వే అధికారులు తెలిపారు.

భవనములు అద్దెకు కావలెను

రాష్ట్రంలో పేరెన్నికగన్న విద్యాసంస్థ తమ కాలేజీలను నడుపుటకు అనుకూలంగా ఉన్న కట్టిన భవనములు **గుంటూరు** నందు క్రింద పేర్కొనబడిన పరిమాణంలో అద్దెకు కావలెను. బస్టాండ్ - బస్టాప్ పరిసర ప్రాంతాల్లోని భవనములకు ప్రాధాన్యత ఇవ్వబడును.

- భవన వైశాల్యము 20000 నుండి 30000 చ॥అ॥లు వుండాలి.
- కనీసము 25 గదులు కలిగి ఉండవలెను.
- ఒక్కొక్కగది విస్తీర్ణము కనీసము 400 చ॥అ॥ కలిగి ఉండవలెను.

భవనములు సిద్ధంగా వున్నా, లేదా కట్టించి ఇచ్చుటకు ఆసక్తి వున్న యజమానులు ఈక్రింది ఫోన్ నెంబర్లలో సంప్రదించండి.

Cell: 7032227162, 7386336662, 8341024666



బియ్యం బస్తాలకు క్యూఆర్ కోడ్

తాడేపల్లి, న్యూస్‌టుడే: ప్రజాపంపిణీ వ్యవస్థలో పారదర్శకంగా కార్డుదారులకు బియ్యం పంపిణీ చేసేందుకు ప్రభుత్వం క్యూఆర్‌కోడ్‌ను అమల్లోకి తీసుకొచ్చింది. ప్రభుత్వం సరఫరా చేసే బియ్యం బస్తాలకు క్యూఆర్‌కోడ్ ట్యాగ్ ఏర్పాటు చేశారు. మంగళగిరిలోని పౌరసరఫరాల గోదాము నుంచి అన్ని చౌకడిపోలకు పంపే బియ్యం బస్తాలకు క్యూఆర్‌కోడ్ ట్యాగ్‌లు ఉన్నాయి. ఈ విధానాన్ని పౌరసరఫరాల శాఖ కమిషనర్ కన్నబాబు శనివారం మంగళగిరిలోని ఓ చౌకడిపోలో పరిశీలించారు. బియ్యం అక్రమ రవాణాను అరికట్టేందుకు ఈవిధానాన్ని ప్రభుత్వం తీసుకొచ్చింది. గోదాముల నుంచి ఎన్ని బస్తాలైతే చౌకడిపోనకు చేరాయో..వాటికి ఉన్న క్యూఆర్ కోడ్‌లను సంబంధిత డీలర్ స్కాన్ చేయాల్సి ఉంది. బస్తా ఊడ తీసి కార్డుదారులకు బియ్యం పంపిణీ చేసే ముందు మరోసారి స్కాన్ చేయాలి. రాష్ట్రంలో 17 జిల్లాల్లో ఈవిధానాన్ని అమలు చేయాలని సంకల్పించారు.

మాతృభాష పరిరక్షణలో భాగస్వాములు కావాలి

- అధికార భాషా సంఘం అధ్యక్షుడు పూల త్రివిక్రమ్
- 30 మంది కవులు, రచయితలకు పురస్కారాల ప్రదానం

తాడేపల్లి, న్యూస్‌టుడే: మాతృభాష పరిరక్షణకు ప్రజలు కూడా భాగస్వాములు కావాలని అధికార భాషా సంఘం అధ్యక్షుడు పూల త్రివిక్రమ్ అన్నారు. గుంటూరు జిల్లా తాడేపల్లిలోని ఓ హోటల్‌లో తెలుగు, సంస్కృత అకాడమీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన గిడుగు రామమూర్తి జయంతి కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సామాన్యుల భాష అధికార భాషగా ఉండాలని రామమూర్తి పరితపించారని తెలిపారు. తెలుగుభాషలోని అన్ని ప్రాంతాల మాండలికాల్లో సాహిత్యం రావాలని ఆకాంక్షించారన్నారు. తెలుగు, సంస్కృత అకాడమీ అధ్యక్షుడు ఆర్డీ విల్సన్(శరత్‌చంద్ర) మాట్లాడుతూ ప్రపంచంలోని 80 శాతం దేశాల్లో మాతృభాషలోనే విద్యాబోధన జరుగుతుందని చెప్పారు. రాజ్యాంగ రక్షణ ఉన్న భాషల్లో తెలుగు ఒకటని, ప్రస్తుతం అది అంతరించిపోయే దశకు చేరుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం 30 మంది కవులు, రచయితలకు పురస్కారాలు అందజేశారు. కార్యక్రమంలో నాటక అకాడమీ ఛైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, 20 సూత్రాల అమలు కమిటీ ఛైర్మన్ లంకా దినకర్, భాజపా నాయకుడు పాతూరి నాగభూషణం, పొట్లూరి హరికృష్ణ, అకాడమీ సంచాలకుడు రంజిత్‌బాషా, అకాడమీ డిప్యూటీ డైరెక్టర్ కోటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

శైలజామిత్రకు పురస్కారం అందజేస్తున్న అతిథులు



(c) eenadu

కష్టపడేవారికి తెదేపాలో సముచిత స్థానం



వర్ల రామయ్య, మంత్రి చంద్రశేఖర్, ఎమ్మెల్యే రామాంజనేయులను గజమాలతో సత్కరిస్తున్న తెదేపా నాయకులు

పట్టాభిపురం, న్యూస్‌టుడే: తెలుగుదేశం పార్టీకి అంకిత భావంతో సేవలు అందించిన వారికి తప్పక గుర్తింపు లభిస్తుందని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ పేర్కొన్నారు. గుంటూరులోని శ్రీవెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో ఎమ్మెల్సీ వర్ల రామయ్యకు శనివారం సన్మాన సభ నిర్వహించారు. ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు పిల్లి మాణిక్యరావు అధ్యక్షత వహించారు. మంత్రి మాట్లాడుతూ.. సబ్ ఇన్‌స్పెక్టర్‌గా ప్రారంభమైన వర్ల ప్రస్థానం.. పొలిట్‌బ్యూరో సభ్యుడిగా, ప్రతిపక్షంలో ప్రజా గొంతుకగా పోరాడారని చెప్పారు. సహనం, ఓర్పు, నిరీక్షణ, నిబద్ధత, విధేయతకు పట్టాభిషేకమే ఈ సన్మాన కార్యక్రమం అని పేర్కొన్నారు. మోత్కుపల్లి నర్సింహులును తెలంగాణలో రాష్ట్ర నాయకుడిగా, ప్రతిభా భారతిని మహిళా స్పీకర్‌గా, జీఎంసీ బాలయోగిని పార్లమెంట్ స్పీకర్‌గా తీర్చిదిద్దింది తెలుగుదేశం పార్టీ అని వివరించారు. ఎంపీ భాష్యం రామకృష్ణ మాట్లాడుతూ.. వర్ల రామయ్య శాసన మండలి ఛైర్మన్ కావాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్సీ వర్ల రామయ్య మాట్లాడుతూ.. తనకు ఈ అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. రిటైర్‌మెంట్ అనే ఆలోచన లేకుండా ఎప్పటికప్పుడు గొప్ప పని అప్పగిస్తున్నారని పేర్కొన్నారు. మాజీ మంత్రి, వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు, ఎమ్మెల్యేలు ధూళిపాళ్ల నరేంద్రకుమార్, బూర్ల రామాంజనేయులు, మహమ్మద్ నసీర్, గళ్లా మాధవి, కొలికపూడి శ్రీనివాసరావులు మాట్లాడుతూ.. వర్ల సేవలను కొనియాడారు. ఆయనకు జ్ఞాపిక అందజేసి, ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ, ఏపీఐడీసీ ఛైర్మన్ డేగల ప్రభాకర్, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

వీవీఐటీయూకి తెలుగు భాషా పురస్కారం

మంత్రి కందుల దుర్గేష్ నుంచి పురస్కారం అందుకుంటున్న వీవీఐటీయూ ఛాన్సలర్ వాసిరెడ్డి విద్యాసాగర్

పెదకాకాని, న్యూస్‌టుడే: నంబూరులోని వాసిరెడ్డి వెంకటాద్రి ఇంటర్నేషనల్ టెక్నోలాజికల్ యూనివర్సిటీ (వీవీఐటీయూ)కి తెలుగు భాషా పురస్కారం లభించినట్లు ఛాన్సలర్ వాసిరెడ్డి విద్యాసాగర్ తెలిపారు. వీవీఐటీయూలోని పుస్తక ప్రచురణ విభాగం తెలుగు భాష, సాహిత్యం, సంస్కృతికి అందించిన విశిష్ట సేవలకు గుర్తింపుగా రాష్ట్ర సాంస్కృతిక శాఖ ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు చెప్పారు. విజయవాడలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కళావేదికలో శనివారం గిడుగు రామమూర్తి పంతులు జయంతిని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి కందుల దుర్గేష్ చేతుల మీదుగా ఈ పురస్కారం అందుకున్నట్లు చెప్పారు. 2019లో ప్రారంభించిన వీవీఐటీయూ ప్రచురణ విభాగం ఇప్పటి వరకు 36 పుస్తకాలను ప్రచురించినట్లు తెలిపారు. అందులో తెలుగు సాహిత్యం, చరిత్ర, ఇతిహాసం, కవిత్వానికి చెందిన పలు పుస్తకాలు ఉన్నట్లు ఆయన తెలిపారు.

ఎయిమ్స్‌లో ఫిట్‌నెస్ కేంద్రం ప్రారంభం

శిలాఫలకాన్ని ఆవిష్కరించిన సీఈవో అహంతేమ్ శాంతాసింగ్ తదితరులు

తాడేపల్లి, మంగళగిరి, న్యూస్‌టుడే: శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని ఎయిమ్స్ సీఈవో అహంతేమ్ శాంతాసింగ్ అన్నారు. జాతీయ క్రీడాదినోత్సవం పురస్కరించుకుని మంగళగిరి ఎయిమ్స్‌లో సిబ్బంది, విద్యార్థుల కోసం ఫిట్‌నెస్, వెల్‌నెస్ కేంద్రాన్ని ఆయన శనివారం ప్రారంభించారు. పురుషులు, మహిళలకు ప్రత్యేక వ్యాయామశాలలు ఏర్పాటు చేశారు. భవిష్యత్తులో మరిన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు. జాతీయ క్రీడా దినోత్సవంలో భాగంగా పురుషుల డబుల్స్, మహిళల సింగిల్ బ్యాడ్మింటన్ పోటీలను ఆయన ప్రారంభించారు. డిప్యూటీ డైరెక్టర్ (పరిపాలన) కల్నల్ శశికాంత్ తుమ్మా, క్రీడా టీమ్ ఛైర్మన్ డాక్టర్ రాజీవ్ అరవిందక్షన్, పలు విభాగాధిపతులు, క్రీడా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రిని కలిసిన ఒప్పంద అధ్యాపకులు

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ ఒప్పంద అధ్యాపకులు శుక్రవారం ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ విషయాన్ని ఒప్పంద అధ్యాపకులు శనివారం తెలియజేశారు. యూజీసీ వేతనాలు, ఇతర న్యాయమైన ప్రయోజనాలు కల్పించే దిశగా కృషి చేస్తామని సీఎం హామీ ఇచ్చారని ఒప్పంద అధ్యాపకులు తెలిపారు. 15 ఏళ్ల నుంచి ఉద్యోగాలు చేస్తున్నా తక్కువ జీతం వస్తోందని సీఎం దృష్టికి తీసుకెళ్లామన్నారు. తమ డిమాండ్లపై సీఎం సానుకూలంగా స్పందించారని ఒప్పంద అధ్యాపకులు వెల్లడించారు. తమ డిమాండ్ల సాధన కోసం ఒప్పంద అధ్యాపకులు చేస్తున్న రిలే నిరాహార దీక్షలు శనివారంతో 35వ రోజుకు చేరుకున్నాయి.

బ్రాయిలర్ ధరలు

(కిలో ౹కి రూ.లలో)

బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 120, రిటైల్ ధర - 147, చికెన్ విత్‌స్కిన్ - 228, చికెన్ స్కిన్‌లెస్ - 257.

కృష్ణా జిల్లాలో వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -120 రిటైల్ ధర 147 చికెన్ విత్ స్కిన్ - 228 చికెన్ స్కిన్‌లెస్ - 257.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 130, 139, 150 చికెన్ విత్ స్కిన్ - 250 చికెన్ స్కిన్‌లెస్ - 260.

EENADU Classifieds

AUTO

VEHICLES WANTED

తెనాలి పట్టణమునందు ప్రముఖ సెల్ఫ్‌డ్రైవర్స్ కంపెనీకి Swift Dzire Sedan వాహనము Yearly కాంట్రాక్ట్ కింద కావలయును. ✆ 81217 81779, 98661 21779

JCB లీజుకు కావలెను
వినుకొండ To త్రిపురాంతకం వెళ్లే రోడ్డులో వర్క్ చేయుటకు JCB 3DX, HITACHI మెషిన్స్ నెలవారీ అద్దెకు కావలెను. ఓనర్స్ మాత్రమే సంప్ర. (నో బ్రోకర్స్)
✆ 92475 21556

BUSINESS SERVICES

BUSINESS OFFER

లోకేష్ ఇండస్ట్రీస్ విజయవాడ



RWS జల్ జీవన్ మిషన్ కాంట్రాక్ట్ వర్క్స్‌నకు, ట్యాంక్ కనెక్షన్స్‌లకు CI & DI Pipe Fittings & Valves Ready Stock. సరసమైన ధరలలో ఇవ్వగలము. ✆ 9866444557 9493579226

పార్ట్‌టైమ్ బిజినెస్. స్వల్ప పెట్టుబడితో రోజుకు 3 గంటలు పనిచేసి 3000/- వరకు ఆదాయం పొందండి. ఫ్రీ ట్రైనింగ్. Ph.: 8886086693.

ఫ్రీ లాంచింగ్ ప్రొడక్ట్ బేసిడ్ ఇన్వెస్ట్‌మెంట్, బైనారి బిజినెస్ కాన్సెప్ట్ స్త్రీ/పు. నిరుద్యోగులు, MLM, మార్కెటింగ్ లీడర్స్ లక్షల్లో వీక్లీటీమ్ సంపాదన. ✆ 7013203996.

BUILDING CONSTRUCTION

TDR
AP & TELANGANA BONDS BUY & SALE
KAMESH
92 92 15 15 15

FINANCIAL SERVICES

లేక్‌ల్యాండ్ కంపెనీ - అన్నిలోన్లు ప్రాపర్టీ, LAP, బిజినెస్, వ్యవసాయ, టేకోవర్ పర్సనల్, గ్రూప్ లోన్లు @ 7% వడ్డీ. ఏజెంట్లు కావలెను. మంచి కమీషన్. 8961920779

CHITS

ఆదిరామ్ చిట్‌ఫండ్స్ ప్రై॥లి॥ గుంటూరు బ్రాంచి ఆఫీసును దీ 01-09-2026 తేదీ నుండి డోర్.నెం: 6-21-63/బి, 2వ అంతస్తు, 15/2 అరండల్‌పేట, గుంటూరు-2, గుంటూరు జిల్లా, ఆం.ప్ర. అడ్రస్‌కు మార్చడమైనది. ఇట్లు: Foremen, Ph: 79979 92202 & 79979 92210.

HEALTH & CARE

HOMEOPATHY

ఆక్యుపంక్చర్ / ప్రెషర్, కప్పింగ్ థెరపి ఫిజియో ద్వారా మెడ, నడుం, మోకాళ్ళ నొప్పులకు చికిత్స, డిప్లమో కోర్సులకు శిక్షణ కలదు. అమృత హోమియోక్లీనిక్, డా॥పుల్లె మధు, Gnt 9912892096.

WEIGHT LOSE CENTERS

శ్రీ చెకప్ & ఫ్రీ కన్సల్టేషన్ సమతుల్యమైన ఆహారం ద్వారా అధిక బరువుని తగ్గించుకొని, అనారోగ్య సమస్యలను అదుపులో ఉంచుకోవాలనుకుంటున్నారా? గుంటూరు ✆ 9848444934.

HOME NEEDS

PEST CONTROL

చెదపురుగుల నివారణ 10 సంవత్సరాల గ్యారంటీ ISO సంస్థ యూనివర్సల్ పెస్ట్ కంట్రోల్ ITC దగ్గర, గుంటూరు. ✆ 90305 09880, 77021 27789.

తరుణ్ పెస్ట్ ★ 25సం॥ల అనుభవం, 5సం॥ల గ్యారంటీ ★ వాసనలేని, మరకలుపడని బేయర్ కెమికల్స్ ★ చెదలు, బొద్దింకల నివారణ 9494002285, 9951607504.

INDUSTRY

MACHINERY FOR SALE

SALE
- Fully Operating Electric Cable & Wire Manufacturing Plant
- Complete set of Machinery & Equipment
- Excellent Working Condition
- Ready for Immediate Production

Palakol, Contact
94901 10560
94406 14638

PROFESSIONAL SERVICES

ASTROLOGY

శ్రీ అగస్త్య మహర్షి శివ నాడి జ్యోతిష్యాలయం. మీ బొటనవేలు ముద్రతో మీ భవిష్యత్తు ప్రస్తుతం నుండి జీవితం చివరి వరకు చెప్పబడును. డొంక రోడ్ 5వ లైన్ గుంటూరు. 8801207662.

REAL ESTATE

GENERAL

బాపట్ల SBI నుండి అంబేద్కర్ మార్గ్ వెళ్ళే దారిలో 4 3/4 సె॥ల్లో ఉత్తరం ఫేసింగ్ గల పాత ఇల్లు అమ్మకమునకు కలదు. సంప్ర. 9885095025.

లాం, గోరంట్ల, కల్పతరువు, అంజలి, జనచైతన్య, GPR, అల్కాపురి, చలపతి, రాజీవ్‌టౌన్ షిప్, వెంచర్‌లలో ప్లాట్స్ అమ్మ/కొన. 9030848169, 9346461615.

FLAT FOR SALE

TADEPALLI

విజయవాడ తాడేపల్లి/మంగళగిరిలో 2/3/4 BHK Flats for Sale. with రీజనబుల్ ప్రైస్. నో మీడియేటర్స్. ఫ్లీజ్ కాల్. ✆ 98480 82879.

AMARAVATHI ROAD

East / West - 2 BHK - 1210 sft @ nakshath Enclave @ Himani Nagar, Amaravathi Road, Guntur - No Brokers ✆ 8885369999.

BRODIPET

గుంటూరు, 6/18 బ్రాడీపేట. న్యూలీ కన్‌స్ట్రక్షన్ భవ్య ఓరియన్ అపార్ట్‌మెంట్ నార్త్‌ఫేస్ 100% వాస్తు ప్రతి ఫ్లోర్ 2000Sft పుల్లీ ఫర్నిచర్డ్ 1st ఫ్లోర్ అమ్మబడును. Ph: 93962 72999, 92487 13999.

PATTABHIPURAM

గుంటూరు శ్యామలానగర్ 12th రోడ్ క్రిసాల్స్ కౌంట్రీ అపార్ట్‌మెంట్‌లో 100% వాస్తు,W/F,పుల్లీ ఫర్నిష్డ్ 1116sftతో 2BHK అమ్మకం. Sft 3500/- 9396272999, 9248713999.

గుంటూరు, శ్యామలానగర్ 10వ లైనులో లక్ష్మీదీపికా నిలయంలో 2BHK-1150 Sft తూర్పు ఫేసింగ్ ఫ్లాట్ విత్ కార్ పార్కింగ్ అమ్మకం. ✆ 9885139968.

TADEPALLI

తాడేపల్లి అమరావతి ఐకాన్ నందు గేటెడ్ కమ్యూనిటీ ఫ్లాట్స్ 3BHK 1586 & 1550 SFT E/F & W/F అమ్మకమునకు కలవు. ✆ 73375 37666.

GENERAL

గుంటూరు, పట్టాభిపురం NCC Park Square Project గేటెడ్ కమ్యూనిటి అపార్ట్‌మెంట్‌లో 4607 చ.అ.ల 5BHK ప్రీమియం పుల్లీ ఫర్నిష్డ్ ఫ్లాట్ అమ్మబడును. 8121142332.

పొన్నూరులోని H.T. కాన్వెంట్ ఎదురు నూతనంగా నిర్మించిన 25స॥ అనుభవం గల గరుడాద్రి టవర్స్ నందు 2BHK ఫ్లాట్స్ (రెడీ టు ఆక్యుపెన్సి) అమ్మబడును. సెల్ : 98490 49842, 98662 41954.

గుంటూరు, కళ్యాణీరోడ్డు చివర, డాన్ బాస్కో వెనుక కట్‌రోడ్డులో కార్తీక్ రెసిడెన్సీలో 3BHK - 1755Sft, వె/షే, 2కార్ పార్కింగ్ ఫ్లాట్ అమ్మకం. 9885139968.

HOUSE FOR SALE

KORITEPADU

గుంటూరు, కొరిటెపాడులో 190 చ॥గ॥ పడమర ఫేస్ 3 పోర్షన్స్ 30 వేలు అద్దెవచ్చు ఇల్లు అమ్మకము. బిల్డింగ్స్ మధ్య కలదు. 94405 42667, 99899 21113.

GENERAL

Independnt House For Sale. ఎర్రబాలెం శ్రీనగర్ కాలనీలో 130 గజాల WF House GF Marble Flooring, 1st Floor, 2 Rooms, సీడ్‌యాక్సిస్ రోడ్‌కి అతి చేరువలో 85L. 9652767555.

LAND FOR SALE

GENERAL

Tamilnadu Arunachala (Tiruvannamalai) 5.87 Acres Sale. Suitable for Ashrams, Institution, Farm Houses. ✆ 9840651404.

West Bypass దగ్గర పొలం అమ్మకం: గన్నవరం దగ్గర West Bypass ఆనుకుని 4 ఎకరముల పొలం అమ్మకం. ✆ 88865 95959

బాపట్ల కంకటపాలెం మెయిన్ రోడ్డులో 87 సెంట్లు మరియు 35 సెంట్ల భూమి అమ్మకానికి ఉంది. ✆ 9553322091

బుడంపాడు బైపాస్ (గుంటూరు) నేషనల్ హైవేకి నాని పెట్రోల్ బంకు వెనుక VVIT వారి వివా కాన్వెంటు దగ్గరలో మంచి వెంచర్‌కు అనుకొని 1/2 ఎకరం అమ్మబడును. Only Whatsapp. 93190 38519

PLOT FOR SALE

AMARAVATHI ROAD

చలపతి కాలేజ్ ఎదురు రాజీవ్ టౌన్‌షిప్‌లో 200 చదరపు గజాల ప్లాటు ఉత్తరం రోడ్డు & బ్రాడీపేటలో 2BHKఫ్లాట్ అమ్మకానికి కలవు. ✆ 9700852626.

MANGALAGIRI

Guntur- Vijayawada Road Near mangalagiri, Beside Kaza Toll Plaza, 750 Sq.Yds N/F Plot for Sale. No Brokers. ✆ 9885467479.

INNER RING ROAD

గుంటూరు, IRR, బైటానిక్ బాష్యం స్కూల్, ఓల్డ్ ఏజ్ హోందగ్గర, టీచర్స్ లే-ఔట్ పార్క్ వెనుక, 30Ft. రోడ్‌ను ఆనుకొని(40x72) 318చ.గ.ల వెస్ట్ ఫేసింగ్ ప్లాట్ అమ్మకం. 9398251099.

ఇన్నర్‌రింగ్ రోడ్ ఫేస్-1 సమత మమత క్యాంపస్ దగ్గర వెంటనే ఇల్లు కట్టుకొనుటకు పడమర దక్షిణంకార్నర్ 130చ॥గ॥ స్థలం అమ్మబడును. 9246764887.

PONNURU

Ponnur Vidya nagar 10 cents (484 sq.yrds) plot for sale. Perfect to build Apartment complex. Ph: 8106195430

TENALI

తెనాలి చెంచుపేట డొంకరోడ్డులో కృష్ణవేణి స్కూల్ ఎదురు 700 గజాల ఖాళీ స్థలం మొత్తంగాని / విడివిడిగా గాని అమ్మబడును. సంప్ర॥ 9398582072.

GENERAL

తెనాలి-నాజరుపేట-పులిపాక వారి వీధిలో దక్షిణం ఫేసింగ్‌తో చ.గ.83-1లు స్థలము అమ్మబడును. సెల్ నెం: 83091 85345.

GNT-HYD హైవే ప్రక్కన, ORR, మేడికొండూరు దగ్గరలో CRDA& RERA అప్రూవ్డ్ వెంచర్‌లో తక్కువ ధరలో ఓపెన్ ప్లాట్లు కలవు. స్పాట్ రి.జి. 9701486924.

స్తంభాలగరువు రెడ్డి బాలికల హాస్టల్ ఎదురు 124 గజాలు పడమర ఫేస్ స్థలం అమ్మబడును. డైరెక్ట్ పార్టీ. సం: 9642545465.

గుంటూరు పండరీపురం 1వలైన్ రామమందిరం ఎదురుగా 270 చ॥గ॥ స్థలం అమ్మబడును. ✆ 83673 36999 & 79898 61555 నో మీడియేటర్స్.

గుంటూరు నవభారత్ కాలనీ 1వ లైను తూర్పు ముఖం రెండు వైపులా రోడ్లు గల 190 గజాలు ఖాళీగా ఉన్న సైట్ అమ్మకమునకు కలదు. ✆ 98485 69411.

గజం రూ.1599 అద్దంకి - దర్శి రోడ్డులో ఇళ్ళకి దగ్గరలో 111 గజాల నుండి ప్లాట్స్ కలవు. చిన్న పెట్టుబడి మీ పిల్లల భవిష్యత్తుకు పునాది. ✆ 9949659579.

లక్ష్మీపురం మెయిన్‌రోడ్డుకు 14వ రోడ్డు లైనుకు 3వ బిట్ సుమారు 570 చ॥గ॥ (తూర్పు, పడమర ఫేస్) సైట్ అమ్మకమునకు కలదు. కాల్స్ ఓన్లీ బయ్యర్స్, గుంటూరు 98855 55888.

చిలకలూరిపేట-ఒంగోలు హైవే ఫేసింగ్‌లో బొప్పూడి & పేరేచర్ల ORR దగ్గర CRDA అప్రూవ్డ్ ప్లాట్లు స్పాట్ రిజిస్ట్రేషన్‌తో, బ్యాంక్ లోన్ సౌకర్యం. 8185861578.

గుంటూరు మార్కెట్ నుండి 7 కిలోమీటర్ల దూరంలో పొత్తూరులో నేషనల్ హైవే దగ్గరలో 363 గజాలు, 7 1/2 సెంట్లు ఖాళీస్థలం అమ్మబడును ✆ 95504 98827

పల్నాడు జిల్లా దాచేపల్లి గ్రామంలో 198.4yds 36/49.6 తూర్పు ఫేసింగ్ ప్లాట్ అమ్మకానికి కలదు. కావలసినవారు సంప్ర॥ (నో బ్రోకర్స్), Cont: 7799273654.

గుంటూరు, గుజ్జనగుండ్ల సమీపంలో పెదపలకలూరు నందు CRDA అప్రూవ్ రెసిడెన్షియల్ ప్లాట్స్, CC రోడ్లు, డ్రైనేజీ, కాంపౌండ్ వాల్, ఎలక్ట్రిసిటి మొ.లకు సదుపాయాలతో. బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు. ✆ 7569991020.

1.25 ఎకరా మెట్టపొలం JKC కాలేజి నుండి 6KM దూరం గోర్లవారిపాలెంకు ఉత్తరాన ప్లాట్లు లేఅవుట్లకు అతి దగ్గరలో సంప్ర. ✆ 8341941902.

గుంటూరు - చెన్నై హైవేలో చిన్నకొండ్రుపాడు సమీపంలో అతితక్కువ ధరలో ఓపెన్ ప్లాట్స్. వాయిదాల పద్ధతిలో కలదు. స్టాఫ్ కావలెను. 9985115312.

SVN కాలనీకి పడమర వైపు ఉద్యోగ నగర్‌లో ప్లాట్ నెం:216, 40అ" రోడ్, ఈస్ట్ ఫేస్, 266చ॥గ॥ స్థలం అమ్మకం/ డెవలప్మెంట్‌కు ఇవ్వబడున.9493242896.

గుంటూరు జిల్లా యడ్లపాడు మండలం మైదవోలు గ్రామపంచాయతీలో సర్వే నెం. 416/A(P), 417/P & 419 లో 1076 గజాలు తూర్పు పడమర రోడ్లు గల ప్లాట్లు అమ్మకమునకు, డెవలప్మెంట్‌కు కలదు. 94411 28872.

మీరు కమర్షియల్ ప్రాపర్టీల కోసం చూస్తున్నారా... అతితక్కువ ధరలో అపార్టుమెంట్లు ఓపెన్ ప్లాట్స్.. ఇండిపెండెంట్ హౌసెస్, పొలాలు కలవు. ✆ 9959920729.

అమరావతి రోడ్డుకు, ఇన్నర్ రింగ్‌రోడ్డుకు దగ్గరలో 700, 300 గజాల ఓపెన్ ప్లాట్ గులాబీ తోటతో సేల్. క్లియర్ టైటిల్.. స్పాట్ రిజిస్ట్రేషన్. ✆ 9010334569.

LEASE

GENERAL

పేరేచర్ల ఫ్లైఓవర్ ప్రక్కన 1 ఎకరంలోఉన్న కమర్షియల్ స్థలం కాంపౌండ్ వాల్ ఉన్నది లీజుకు కలదు. ✆ 9704704794, 9381398276.

TO LET

To-let Shop Main Road, East-facing, Near Chinna Anjaneya Swamy Temple, next to Water Plant shop, Kothapet, Guntur. Contact: 9100455222

Well furnished double bedroom sharing available for bachelors very near VIP road kvp coloney. ✆ 8985344660

యాగంటి రాయల్ రెసిడెన్సి CRDA ఆఫీసు ప్రక్కన 6/12 బ్రాడీపేట గుంటూరు Flat No: 403, 2 బెడ్‌రూమ్ తూర్పు ఫేసింగ్ కమర్షియల్‌గా లేదా రెసిడెన్సియల్‌గా అద్దెకు ఇవ్వబడును. Ph: 9866360370.

2 Bhk ఇల్లు అద్దెకు గుజ్జనగుండ్ల, Opp మసీద్ కాంప్లెక్స్, మెయిన్ రోడ్, ఇండిపెండెంట్ హౌస్, 1st ఫ్లోర్, 24 గం॥నీరు కార్ పార్కింగ్ 9677285770.

బృందావన్ గార్డెన్స్ 6వలైన్ 2వ అడ్డరోడ్డు 1st ఫ్లోర్‌లో 2B/R ఇల్లు అద్దెకు కలదు. ✆ 9676766445.

చంద్రమౌళి నగర్, 6/1A క్రాస్ రోడ్, విశ్వంభర అపార్టుమెంట్, 1st ఫ్లోర్, ఫ్లాట్ నెం: G-3, 2BHK తూర్పు ఫేస్ ఫ్లాట్ అద్దెకు కలదు. ✆ 9493242896.

COMMERCIAL

గుంటూరు, పట్టాభిపురం, ప్రైమ్ హాస్పిటల్ దగ్గర, 3 ఫ్లోర్స్ బిల్డింగ్ (ఒక్కొక్క ఫ్లోర్ 1030 చ॥అ॥) ఆఫీస్/క్లినిక్స్/ల్యాబ్స్/అద్దెకు కలదు. 6309412485.

గుంటూరు, పెదకాకాని, నేషనల్ హైవే అనుకుని 1600 Sft గోడౌన్. క్లాత్, టైల్స్, ప్లైవుడ్ తదితర మెటీరియల్ స్టాక్ పాయింట్స్‌కు అద్దెకు. 9866111332.

గుంటూరు, లక్ష్మీపురం మెయిన్‌రోడ్, ప్రైమ్ లోకేషన్ 4అంతస్తుల కమర్షియల్ బిల్డింగ్, (ఒక్కొక్క ఫ్లోర్ 3,750 చ॥అ॥) మొత్తం 15,000 చ॥అ॥ బ్యాంకులు, NBFCలు, క్లినిక్‌లు, ఆఫీసులు, సెలూన్‌లు, జిమ్‌లు మరియు షోరూమ్‌లకు అనువైనది. లిఫ్ట్, సెల్లార్ పార్కింగ్ సౌకర్యంతో మొత్తం గాని, ఫ్లోర్‌వైస్ గాని అద్దెకు/లీజుకు కలదు. 9985302222.

2080 sft కమర్షియల్ కాంప్లెక్స్ 2వ ఫ్లోర్, N/E కార్నర్ మెయిన్‌రోడ్డు ఫేస్, JNR కాంప్లెక్స్, డాన్‌బాస్కో ఎదురు, చంద్రమౌళీనగర్, GNT -7. 9885064959.

TO-LET
COMMERCIAL GODOWN
10,000+3000=13,000 sft
Total 40 KWH Power Capacity
40 Feet Roads both side
LOCATION :- Nearest Vignan Colleges, Pedapalakalur, Guntur, Indian Oil Petrol bunk
Cell : 9705260089 9848036039

విజయవాడ నుండి గుంటూరు హైవే రోడ్డులో మంగళగిరి టిడిపి స్టేట్ ఆఫీస్ Opp.4000sft కమర్షియల్ ఆఫీసులకు/అద్దెకు నో.బ్రోకర్స్. Ph: 9346642898.

అద్దెకు గోడౌన్ అందుబాటులో ఉంది. విస్తీర్ణం: 3000చ॥అ॥ ప్లాటు నెం:3, వివేకానంద కో-ఆపరేటివ్ సొసైటి, వాసవీనగర్, మెయిన్‌రోడ్, గుంటూరు. ✆ 99491 86668

అన్ని వసతులతో కూడిన తరగతి గదులు సాయంత్రం & ఉదయం అకడమిక్ ట్యూషన్స్ & కోచింగ్‌లకు అద్దెకు ఇవ్వబడును. అన్నపూర్ణ నగర్, గోరంట్ల. 9392894999.

WANTED

మంగళగిరి నుండి 5కిలోమీటర్ల పరిధి లో 4000sqft గోడౌన్ కావలెను (స్టీల్ డోర్స్ మరియు విండోస్ కొరకు) ✆9100994692.

JOBS

10th / Inter / ITI for Helpers / Coordinators (Outstation) from GNT assp. interested contact: ✆ 8897955558 , 9246613599.

Wanted area sales manager. Q:Inter/Degree. min exp 2Yrs in building material industry. S:30K-40K Ema Timbers, GNT. 9989920203

Wanted Generator Marketing Sales Executives and Service Engineers and Freshers can also apply. Work Place: Guntur City. Local Candidates Preferable. Srivatsasa Energy Pvt Limited Contact: 73309 18143. Mail ID: srivatsasaes@gmail.com

Foreign Edn: Wanted Exp Receptionist (F) & VISA Counsellor. Skills: MS Office & Fluency English, Shimi Consultancy, Opp:Sitaramaiah School, Lakshmipuram, GNT 8096277999.

Wanted Asst. Manager Accounts, Qua: CA/ CMA Inter min skills: Tally Prime/ ERP 9 exp: 5years, Joining immediately, Location: Guntur. Cont: 9133399257.

Wanted Male/ Female architects/ Interior designers/ 3D Designers with experience in residential & Commercial interior projects to work in an interiors company in Guntur. Attractive Salary & Incentive - 7230000999.

Wanted Experienced persons in residential & Commercial interior projects to work in an interiors company across AP & TG. Attractive Salary & Incentive - 7230000999.

Wanted Sales boy in office: Any Degree - Salary 10,000 - 12,000, Female Staff: Any Degree + Tally knowledge - Salary 12,000 - 15,000. Contact: Vasu Surgicals, Women's College Road, Opp: Airtel Show Room, GNT. 9949969512.

Wanted Teachers 2nd to 5th English (Lady Teachers) PET (Male) Katuri Public School, Lalpuram, Guntur. Ph: 9490114496.

Wanted Graduate with Computer & Social Media Experience to work in Bharatiya Vidya Bhavans School at Guntur. Email: bhavansguntur@gmail.com Cell : 9124519444.

Wanted qualified & exp. Teachers in Maths, Hindi, English & Biology for a reputed School in Kali Gardens Ashram Nambur. Salary is not a constraint for deserving candidates. Interested candidates mail resumes to prrao56@gmail.com or what's app 9059910853.

Wanted Teachersa Tiny Tots School seeks qualified Maths Teachers (B.Ed./ B.Tech) for Classes III-VI. English fluency is mandatory. Attractive salary. Ph: 9491475531.

Wanted site supervisors to work in Amaravati Capital area and Guntur City for construction company. Ph: 99639 23284, 91601 10560.

Wanted Marketing Executives & Electrician, Office: near RTO Office, GNT, Exp: 0 to 2 yrs. ✆ 9177721609.

Wanted BTech, MCA, MSc (CS) and training and placement program on Oracle database. Duration: 30daus, Ph: 7671978055

ప్రముఖ హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీలో పని చేయుటకు మార్కెటింగ్ సిబ్బంది కావలెను. జీతం 30000/- అర్హత: డిగ్రీ, ✆ 9490866938.

గుంటూరు పట్టణములో ఏ.టి. అగ్రహారము నందు గృహములో ఉండుటకు వాచ్‌మెన్ మరియు గృహములో పని చేయుటకు భార్యభర్త కుటుంబముతో కావలెను. రూము ఇవ్వబడును. వయస్సు 45 సం॥లలోపు ఉండవలెను. ✆ 9398991579.

బెంజ్ మరియు ఫార్చునర్ కారు నడుపుటకు అనుభవము కలిగిన డ్రైవరు గుంటూరు పట్టణములోని ఏ.టి. అగ్రహారము నందు గృహమునకు కావలెను. ✆ 9666027239.

ఫోటోషాప్, కొరల్‌డ్రా, ఆర్ట్‌డైరెక్టర్స్, త్రీడి వీడియో ఎడిటర్, డిజిటల్ మీడియా మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, ఆఫీస్ మేనేజర్స్, ఫ్లెక్స్ ప్రింటర్స్, ఫిట్టర్స్ కావలెను. 9966696993

విజయవాడలోని ప్రముఖ విద్యా సంస్థలో పని చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సంప్ర: 9182513039

డెంటల్ క్లినిక్‌లో పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. (Word / Excel / Data Entry) జీ: 13000, 10.30-8pm. ✆ 6302243437

గుంటూరు శ్యామలనగర్‌లోని డాక్టర్ గారి ఇంట్లో పనిచేయుటకు మరియు హాస్పిటల్ నందు వాచ్‌మెన్ ఆయాగా పని చేయుటకు భార్యభర్తలు కావలెను. ఉచిత వసతి. ✆ 9133430333, 8019559657, 9949125425.

గుంటూరు, బృందావన్‌గార్డెన్స్, విద్యార్థినుల వసతి గృహంలో పని చేయుటకు వార్డెన్లు (F) అ॥ డిగ్రీ వంట మనుషులు కావలెను. కూరగాయల కటింగ్, కుకింగ్‌లో అనుభవం వారు సంప్ర: 7989653455.

గుంటూరు నగరంలో పని చేయుటకు సైట్ ఇంజనీర్స్ కావలెను. Qul: B.Tech Civil ✆ 9951052345.

గుంటూరు ITC దగ్గర వర్కు చేయుటకు సెక్యూరిటీ సూపర్‌వైజర్స్, ఎలక్ట్రీషియన్, గార్డ్స్ కావలెను. జీతం: 21-16k. 12గం॥ల డ్యూటీ. అ॥10th. 9100097782.

గుంటూరు, అరండల్‌పేటలోని ప్రముఖ రియల్‌ఎస్టేట్ సంస్థలో పనిచేయుటకు డిగ్రీ అర్హత కలిగి మంచి అనుభవం ఉన్న లేడీ రిసెప్షనిస్ట్ వెంటనే కావలెను. అర్హత అనుభవాన్ని బట్టి జీతం ఇవ్వబడును. ✆ 8341294946

బాపట్ల (గుంటూరు) జిల్లా రేపల్లె దగ్గరున్న భారత్ పెట్రోల్ బంక్‌లో మేనేజర్ కమ్ ఆల్‌ఇన్‌వన్‌గా పనిచేయుటకు ఆసక్తి, అనుభవం గలవారు కావలెను. వసతి + మంచి జీతం. ✆ 9246164672.

వంకాయలపాడులోని ప్రముఖ కంపెనీలో పనిచేయుటకు రెడిమిక్స్ ప్లాంట్ ఆపరేటర్ కావలెను. 2y-3y అనుభవం గలవారు సంప్ర॥ 8019319415.

విశ్రాంతి ఉద్యోగులకు శుభవార్త ప్రముఖ బ్యాంక్ అనుబంధ సంస్థతో కలిసి పనిచేయుటకు గుంటూరులో వెంటనే కావలెను. ఫోన్ 9490706437.

సీసీటీవీ & నెట్‌వర్కింగ్ వర్క్‌కి ఎక్స్‌పీరియన్స్‌డ్ మరియు ఫ్రెషర్స్ కావలెను (లొకేషన్: హైదరాబాద్, చెన్నై) ✆ 9731722666 / 9731567105

నరసరావుపేటలో పువ్వాడ హాస్పిటల్‌కు ఆప్తమాలజిస్ట్ డాక్టర్ గారు కావలెను. Contact: ✆ 9848214277.

గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజి నందు Junior/ Senior Accountantగా పనిచేయుటకు పురుషులు కావలెను. విద్యార్హతలు : B.Com / M.Com, M.S. Office వయస్సు 30-45 సంవత్సరములపైన ఉండవలెను. వివరములకు సంప్రదించగలరు ఫోన్ 8978480429.

ప్రముఖ విద్యాసంస్థలో పని చేయుటకు Office Boys కావలెను. వయస్సు 20 నుండి 35 మధ్యలో ఉండవలెను. జీతము 13000/- మరిన్ని వివరములకు సంప్రదించగలరు ఫోన్ 8978480435.

శ్రీ కాశీ వైశ్యసత్ర సంఘం గుంటూరు ఆఫీస్ నందు కంప్యూటర్ అనుభవం DTP వర్క్ చేయుటకు ఆఫీస్ ఇంచార్జ్‌కావలెను. 9866228989, 9441115559.

SR Image Estate, గుంటూరులో పనిచేయుటకు రియల్ ఎస్టేట్ రంగంలో అనుభవం గల సీనియర్ అకౌంటెంట్ మరియు సూపర్‌వైజర్లు కావలెను. 9885510799, 8465845211.

గుంటూరులోని ప్రముఖ అపార్ట్‌మెంట్స్ విల్లాస్ కన్‌స్ట్రక్షన్ కంపెనీ నందు పని చేయుటకు అనుభవం కలిగిన సైట్ ఇంజనీర్స్, సూపర్‌వైజర్స్ కావలెను. 9666618459.

గుంటూరు శాఖాహార రెస్టారెంట్‌లో పనిచేయుటకు టి మాస్టర్, ఆపరేషన్స్ మేనేజర్, కిచెన్ సూపర్‌వైజర్, ఫ్లోర్ మేనేజర్, హెచ్.ఆర్. మేనేజర్, కెప్టెన్స్, స్టాల్ బాయ్స్, వెయిటర్స్ కావలెను. 6305054647.

ప్రముఖ యూజ్డ్ టూవీలర్ ఫైనాన్స్ సంస్థ నందు పొన్నూరు, రేపల్లె, తెనాలి, నరసారావుపేటలలో పార్ట్‌టైమ్ ఫీల్డ్‌వర్క్ చేయుటకు సొంత టూవీలర్ గల యువకులు కావలెను. నో టార్గెట్ నెలకు 20 నుండి 30 వేల వరకు సంపాదన. 99891 12422.

సైట్ సూపర్‌వైజర్స్ కావలెను. రాజధాని అమరావతిలోని ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ కొరకు టూవీలర్ కలిగిన వారు సంప్ర॥ ✆ 9000423546.

ప్రముఖ స్టార్ హోటల్ "గీతా రీజెన్సీ" నందు పనిచేయుటకు రుబ్బింగ్, కెప్టెన్స్, వెయిటర్స్, కిచెన్ అసిస్టెంట్స్, రూమ్ సర్వీస్ వెయిటర్స్, ఆర్డర్ టేకర్స్, హౌస్ కీపింగ్ బాయ్స్, కాఫీ స్టాల్, స్టోర్ కీపర్స్, రెస్టారెంట్ ఇంచార్జి మరియు కన్‌స్ట్రక్షన్ సూపర్ వైజర్స్ వెంటనే కావలెను. అనుభవమును బట్టి ఆకర్షణీయమైన జీతం. సంప్ర. 4/1, అరండల్‌పేట గుంటూరు. 9949077525.

హిందూ కాలేజ్, గుంటూరు, డిగ్రీ స్థాయిలో Mathematics సబ్జెక్ట్ బోధించుటకు అధ్యాపకులు కావలెను. Resume 9705380196, వాట్సప్ పంపగలరు.

శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ఏజెన్సీస్, గుంటూరు వారికి డ్రైవింగ్ లైసెన్స్ కలిగి, అనుభవం ఉన్న (TATA AC & APPI ఆటో) డ్రైవర్స్ కావలెను. అనుభవమును బట్టి జీతం 15 to 20 వేలు. గుంటూరు లోకల్ వారికి ప్రాధాన్యత. 9989384423.

అత్యద్భుతంగా అభివృద్ధి పరుస్తున్న మా ఫామ్ ల్యాండ్ ప్రాజెక్టును మార్కెటింగ్ చేయుటకు అభ్యర్థులు కావలెను. మంచి కమీషన్ + ఇన్సెంటివ్స్ + గిఫ్ట్స్ + ఫారిన్ ట్రిప్స్ కలవు. ఒక్కసారి విజిట్ చేసి చూడండి. 0863-4616071.

ప్రముఖ హాస్పిటల్ గుంటూరులో అనుభవం కల మార్కెటింగ్ మేనేజర్స్, టెలికాలర్స్, రిసెప్షనిస్ట్, ఫార్మసిస్ట్, హెల్పర్స్, క్యాంటీన్ టీమ్ కావలెను. 9581767888.

కావలెను. ఆఫీస్ బాయ్/గుమస్తా జీ: 15K - 20K., అకౌంటెంట్ జీ: 20K - 28K. లోకల్ వారికి ప్రాధాన్యత. KK డిస్ట్రిబ్యూటర్, GNT ✆ 9393922448.

7-10th క్లాస్ (స్టేట్ సిలబస్) మ్యాథ్స్ టీచర్ కావలెను & స్కూల్ ఆఫీస్‌లో కంప్యూటర్ ఆపరేటర్ (F) కావలెను. దరహాస్ స్కూల్ గోరంట్ల ✆ 9392894999.

గుంటూరులోని ప్రముఖ హాస్పిటల్ నందు 1) రిసెప్షనిస్ట్ (M/F) 2) నర్సింగ్ స్టాఫ్ (M/F) 3) డ్యూటీ డాక్టర్స్ 4) ఆయాలు కావలెను. ✆ 9848164623.

ప్రముఖ MNC కంపెనీలో పార్టు/ఫుల్ టైమ్ చేయుటకు ఆడ,మగవారు కావలెను. Qul: 10th, ఇంటర్, డిగ్రీ & హౌస్‌వైప్స్ సంప్ర॥ 9592989597.

గుంటూరు విద్యానగర్‌లో సా॥ 4-8 pm వరకు పిల్లల సంరక్షణకు బాధ్యతాయుతమైన మహిళా సంరక్షకురాలు కావలెను. జీ॥ 6 వేలు, బైక్ మస్ట్. 8332015555.

ఓల్డ్ గుంటూరు టీ క్యాంటీన్ మరియు సిగరెట్ షాపులో క్యాషియర్ కావలెను. టైమింగ్స్ : 5AM to 2PM సంప్ర: 97033 41808

ఆర్వి డిజిటల్స్ - తిరుపతి నందు పనిచేయుటకు గ్రాఫిక్ డిజైనర్స్ (ఫోటోషాప్, కోరల్ డ్రా తెలిసినవారు), మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ✆ 86880 56789.

గుంటూరులో ప్రముఖ సంస్థ రుణ లోన్స్ నందు టెలికాలర్స్ (లేడీస్) కావలెను. అర్హత: ఏదైనా డిగ్రీ, అనుభవంకి అనుగుణంగా జీతం+ ఇన్సెంటివ్స్ ఇవ్వబడును. సెల్: 94916 67046, 88866 00064

Exp. ఆయాలు / వార్డ్ బాయ్స్ నర్సులు కావలెను. జీతం: 21000/- నుండి 30,000/- వరకు ఇవ్వబడును. Hydలో. Ph: 8096770770/ 9985601234.

SSC ఇంటర్నెట్, తెనాలి టౌన్‌లో పనిచేయుటకు "టెక్నీషియన్స్" కావలెను. ఆకర్షణీయమైన జీతం. ✆ 87127 78265.

చందన షాపింగ్ మాల్‌కు స్టాఫ్ కావలెను
నరసరావుపేటలో నూతనంగా ప్రారంభం కానున్న చందన షాపింగ్ మాల్‌కు క్రింది స్టాఫ్ కావలెను.
- ఫ్లోర్ మేనేజర్ ● సేల్స్ ఎగ్జిక్యూటివ్స్
- రిసీవర్స్ ● క్యాషియర్స్
- I.T. ఎగ్జిక్యూటివ్స్ ● సెక్యూరిటీ
- హౌస్ కీపింగ్ ● HR ఎగ్జిక్యూటివ్స్
- ఎలక్ట్రీషియన్స్ ● వాలెట్ డ్రైవర్స్.

అనుభవాన్ని బట్టి జీతం + ఇన్‌సెంటివ్ + బోనస్; P.F, E.S.I. etc.,
ఆసక్తి కలవారు బయోడేటాతో నేరుగా ఇంటర్వ్యూకు హాజరు కాగలరు.
తే: 2-9-2026, ఉ. 10 గం. నుంచి
వేదిక : విజయకుమార్ లక్ష్మీదేవి కళ్యాణ మండపం సత్తెనపల్లి రోడ్, నరసరావుపేట
వివరాలకు : 9100298885 9133388209

WANTED
SITE INCHARGE
(MALE)
Qul: ITI/ Diploma
Salary: 25K
Tripurantakam
✆92475 21556

FACULTY/ TEACHERS

Wanted Teachers : English & Study Hours, Santhan High School 8th Line, A.T. Agraharam, Guntur. ✆ 9652533316, 9440511175.

DRIVERS

ప్రముఖ ఆటోమొబైల్ సంస్థలో గూడ్స్ వాహనం నడుపుటకు డ్రైవర్లు కావలెను. సంప్ర ✆ 80080 94129.

ACCOUNTING

Wanted Accountant Q: Graduate /CA or CMA Inter with experience of Accounts in Tally & having MS Excel, word knowledge to work at Coldstorage & Chillies business at Guntur. ✆ 9394152990.

గుంటూరు బార్ అసోసియేషన్‌లో పనిచేయుటకు అకౌంటెంట్ రిటైర్డ్ ఎంప్లాయ్ (జెంట్స్) కావలెను. జీతం 15K 9-5pm ✆ 9848740118, 9885834560.

MEDICAL

గుంటూరు రిటైల్ మెడికల్ షాపులో పనిచేయుటకు రిటైల్ & హోల్‌సేల్‌లో అనుభవమున్న జెంట్స్ స్టాఫ్ కావలెను. 40 సం॥లోపు లోకల్‌వారు మాత్రమే. ✆ 9849888860.

SECURITY GUARDS

Wanted ex army Persons to work as Security Guards at Nambur - 8331029045.

కంతేరు & కాకానిలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. 12Hrs. Duty. వ: 45 సం॥లోపు. సంప్ర: శ్రీనివాస్: 8830536175, రవి: 8099941234.

బాపట్ల జిల్లా ముప్పవరం గ్రామం దగ్గర ఒక ప్రముఖ కంపెనీకి సెక్యూరిటీ S.O Ex Service (Army) man కావలెను. 12 Hr కి 24500, సెక్యూరిటీ గార్డ్స్ కి 19500/-, లేడీ సెక్యూరిటీ గార్డ్స్ 16500/- జీతం ఇవ్వబడును. ESI, PF కలవు. ph: 9700970799, 9392027499

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం..
ఈనాడు లో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి:
8008510541

Book your 5 lines Classified Colour Rs.770/-
3Ads Package Rs.1945/-
5 lines Classified B/W Rs.650/-
3Ads Package Rs.1625/-
ప్రకటనపై 5% జి.ఎస్.టి. అదనం

తెనాలి

•తెనాలి •పొన్నూరు

క్రీడా దినోత్సవం.. విభిన్నం


అక్షర ఆకృతిలో ఒదిగిన చిన్నారులు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: మారీసుపేటలోని నల్లమోతు చెంచురామానాయుడు పురపాలక ఉన్నత పాఠశాలలో శనివారం జాతీయ క్రీడా దినోత్సవాన్ని విభిన్నంగా నిర్వహించారు. వివిధ క్రీడా పోటీలు నిర్వహించారు. విద్యార్థులు (స్పోర్ట్స్) అనే ఆంగ్ల అక్షరాల ఆకృతిలో ఒదిగిన తీరు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రధానోపాధ్యాయురాలు పరిమా కరీముల్లా, వ్యాయామ ఉపాధ్యాయులు కె.స్వామి, ఉపాధ్యాయులు పర్యవేక్షించారు.

తెనాలి మార్కెట్ యార్డులో..

నిమ్మకాయల ధరలు రూ. (క్వింటా)

అత్యధికం: 11,800
అత్యల్పం: 7,000
సగటు: 10,000

– న్యూస్‌టుడే, తెనాలి టౌన్

సమస్యల పరిష్కారం దిశగా చర్యలు

తెనాలి (కొత్తపేట): పట్టణ మున్సిపల్ కార్యాలయం వద్ద నిర్వహించిన జీరో (గ్రీవెన్స్) కార్యక్రమంలో అర్జీదారుల నుంచి అందిన సమస్యల అర్జీలను పరిష్కరించే దిశగా చర్యలు మొదలయ్యాయి. క్షేత్రస్థాయిలో పర్యటించి పలు సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు మున్సిపల్ కమిషనర్ జె.రామ అప్పలనాయుడు పేర్కొన్నారు. శనివారం ఆయన పట్టణంలో పర్యటించారు. మెప్మా సిబ్బంది విజయకుమారి పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

తెనాలి : 80085 73125 పొన్నూరు : 80085 73144

? పట్టణ నాజరుపేట యడ్లపల్లివారి వీధిలో తాగునీటి పైపులైన్ పగిలి నీరు వృథాగా పోతుంది. రోడ్డుపై రాకపోకలు నిర్వహించేందుకు ఇబ్బందిగా ఉంది. **-శివశంకర ప్రసాద్, తెనాలి** ? బాలాజీరావుపేట రామమందిరం రోడ్డులో వీధి దీపాలు వెలగడం లేదు. **- రాము, బాలాజీరావుపేట** ✔ మరమ్మతులు చేయిస్తాం. సమస్యలను పరిష్కరిస్తాం. **-పై ప్రశ్నలకు మున్సిపల్ కమిషనర్ రామఅప్పలనాయుడు సమాధానాలు ఇచ్చారు. స్పందన:** సుల్తానాబాద్ ఆలపాటి నగర్‌లో కుక్కల బెడదపై ఫిర్యాదుతో స్పందించిన మున్సిపల్ ఆరోగ్య విభాగ సిబ్బంది వాటిని సంరక్షణ కేంద్రానికి తరలించారు.– న్యూస్‌టుడే, తెనాలి టౌన్

తెనాలి శిల్పులకు మంత్రి లోకేశ్ అభినందన

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: ఒంగోలు పురపాలక సంఘం ఏర్పడి 150 సంవత్సరాలు అయిన సందర్భంగా ఈ నెల 28వ తేదీ అక్కడ నిర్వహించిన వేడుకలో, ఆ ప్రాంతానికి సేవలు అందించిన పది మంది ప్రముఖుల కాంస్య విగ్రహాలను మంత్రి నారా లోకేశ్ ఆవిష్కరించారు. తెనాలి శిల్పులు కాటూరి వెంకటేశ్వరరావు, రవిచంద్ర వాటిని రూపొందించారు. ఈ క్రమంలో నారా లోకేశ్ నుంచి అభినందనలు అందుకున్నారు.

పల్లె పోరుకు సన్నద్ధం

న్యూస్‌టుడే, పొన్నూరు

గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు సర్వం సిద్ధం చేస్తున్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పొన్నూరు నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ఓటర్ల జాబితాను ఉంచారు. ఓటర్ల సంఖ్యకు అనుగుణంగా ఆయా గ్రామాల్లోని వార్డులకు సమానంగా ఓటర్లను సర్దుబాటు చేసే ప్రక్రియను అధికారులు నిర్వహించారు.

ఎన్నికల కమిషన్, ఉన్నతాధికారులు జారీ చేసిన ఆదేశాల మేరకు బీసీ, ఎస్సీ, ఎస్టీ ఓటర్ల గుర్తింపునకు సంబంధించి పంచాయతీ అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించారు. ఈ విషయాన్ని మండల అధికారులు వెల్లడించారు. పంచాయతీ అధికారులు క్షేత్ర స్థాయిలో నిర్వహించిన సర్వేపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే సెప్టెంబరు 3, 4, 5, 6 తేదీల్లో నిర్వహించే గ్రామ సభల్లో అధికారులకు తెలియజేసేందుకు వెసులుబాటు కల్పించారు. అభ్యంతరాల స్వీకరణ అనంతరం ఏమైనా మార్పులు, చేర్పులు ఉంటే సవరించి సెప్టెంబరు 7వ తేదీన తుది జాబితాను ప్రకటిస్తామని మండల అధికారులు స్పష్టం చేశారు.

బీసీ, ఎస్సీ, ఎస్టీ ఓటర్ల సర్వే పూర్తి

ఆ ఆరు గ్రామాల్లోనూ..:

గత వైకాపా పాలనలో పొన్నూరు పురపాలక సంఘంలోకి వడ్డిముక్కల, అలూరు, కట్టెంపూడి, పెద ఇటికంపాడు, చింతలపూడి, కసుకర్రు గ్రామాలను విలీనం చేసే ప్రక్రియను నాటి నాయకులు తెర మీదకు తెచ్చారు. ఆ గ్రామస్థులు దీనిని వ్యతిరేకించారు. ఈ మేరకు వారంతా హైకోర్టును ఆశ్రయించారు. దీంతో ఆయా గ్రామాలకు ఎన్నికలు జరగలేదు. ఆ గ్రామ పంచాయతీలకు పాలకవర్గాలు లేకపోవడంతో కేంద్ర ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం నిధులు మంజూరు చేయలేదు. అయితే, ఇప్పుడు ఆ గ్రామాలకూ ఎన్నికలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉండాలని ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు రావడంతో స్థానిక అధికారులు ఓటర్ల జాబితాను సిద్ధం చేసినట్లు ఎంపీడీవో చంద్రశేఖర్ వెల్లడించారు.

మండలం	పురుషులు	మహిళలు	ఇతరులు
పొన్నూరు	25,812	27,605	1
చేబ్రోలు	28,964	30,836	3
పెదకాకాని	31,391	34,452	2
మొత్తం	86,167	92,893	6

సర్వేలో పంచాయతీ అభివృద్ధి అధికారి

కొత్తపేట: నివాళులర్పిస్తున్న కళాశాల పూర్వ విద్యార్థులు

పొన్నూరు: కార్యక్రమంలో ఉపాధ్యాయులు

పట్టణంలో..

బాలికోన్నత పాఠశాలలో..

తెలుగు మనందరి వెలుగు

తెనాలి (కొత్తపేట), న్యూస్‌టుడే: ఆలపాటి కళావతి రవీంద్ర పీఠం ఆధ్వర్యంలో గిడుగు రామమూర్తి జయంతిని వేడుకగా నిర్వహించారు. ఈ మేరకు తెలుగు భాషా దినోత్సవాన్ని పట్టణ శాఖా గ్రంథాలయంలో శనివారం ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా తెలుగు భాషా ప్రాముఖ్యతపై కవి సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఇందులో భీమేశ్వరప్రసాద్, ఎం.వి.రఘునాథరావు, పి.టి.అవధాని, వి.శ్రీరామమూర్తి, ఎల్.లక్ష్మణరావు, కె.విజయ్‌కుమార్, బి.అప్పిరెడ్డి, డి.కృష్ణారావు, ఎస్.ప్రభాకరరావు, చింపయ్య, శివశంకర్, మోహన్‌తోపాటు మరికొంతమంది కవులు పాల్గొన్నారు. విశ్రాంత గ్రంథాలయ అధికారి మొవ్వా సుబ్బారావు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మల్లేశ్వరరావు, ఆళ్ల నాగేశ్వరరావు, వెంపటి సత్యనారాయణ హాజరయ్యారు. గ్రంథాలయ అధికారి పూర్ణచంద్రరావు, అసిస్టెంట్ లావణ్య కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

తెలుగు భాషా ఔన్నత్యాన్ని కాపాడుకోవాలి

తెనాలి (కొత్తపేట), న్యూస్‌టుడే: తెలుగు భాషా ఔన్నత్యాన్ని కాపాడుకోవాలని తమిరిశ అనంతాచార్యులు పిలుపునిచ్చారు. కోట లక్ష్మయ్య నాయుడు సంస్కృత కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో పట్టణ గంగానమ్మపేట దీవి సదనంలో శనివారం నిర్వహించిన తెలుగు భాషా దినోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మురళీకృష్ణ, లక్ష్మణరావు, సత్యనారాయణ, శ్రీనివాసమూర్తి, కృష్ణకుమారి, రామలింగేశ్వరరావు, తదితరులు గిడుగు రామమూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

తెనాలి (కొత్తపేట) న్యూస్‌టుడే: అభ్యుదయ కళాసమితి ఆధ్వర్యంలో పట్టణ ఇస్కఫ్ కార్యాలయంలో తెలుగు భాషా దినోత్సవం నిర్వహించారు. గిడుగు రామమూర్తి పంతులు సేవలను కొనియాడారు.

చేబ్రోలు, న్యూస్‌టుడే: నారాకోడూరు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల మైదానంలో బాస్కెట్ బాల్ కోర్టు ఏర్పాటుకు, క్రీడా పరికరాల కొనుగోలుకు ఆర్థిక సాయం అందించిన ప్రధానోపాధ్యాయుడు ఏడుకొండలును విద్యాకమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు.

పొన్నూరు: జాతీయ క్రీడా దినోత్సవం, తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా శనివారం పొన్నూరు పట్టణ పరిధిలోని నేతాజీనగర్‌లోని పురపాలక సంఘ ఉన్నత పాఠశాలకు చెందిన వ్యాయామ ఉపాధ్యాయుడు ప్రసాద్, తెలుగు ఉపాధ్యాయులు అన్నపూర్ణ, సుభాషిణిని హెచ్‌ఎం లాజర్‌బాబు, సహచర ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు.

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: పురపాలక బాలికోన్నత పాఠశాలలో తెలుగు భాషోద్యమ సమితి, స్వరలయ వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు సాయి లక్కరాజు ఆధ్వర్యంలో తెలుగు ఉపాధ్యాయిని బేబీ రత్నకుమారికి పురస్కారం అందించారు.

అమృత వర్షిణి.. మన తెలుగు

– డాక్టర్ ఇనగంటి లావణ్య, తెనాలి

అమ్మ ఒడిలో పలికిన
తొలి పలుకు
అమృతం కన్నా
తియ్యని మన పిలుపు
తేనెలూరు భావాల
కమ్మని కలయిక
యుగయుగాలు నిలిచే కీర్తి ప్రతీక!
గిడుగు రామమూర్తి తెచ్చిన విప్లవం
జన సామాన్యపు భాషా వైభవం!
పాటల పల్లవిలో పరవశించే తియ్యదనం
పద్యాల పాదాల్లో పరిఢవిల్లే గుణగణం!

- న్యూస్‌టుడే, తెనాలి టౌన్

ప్రజల చెంతకే ఆయుర్వేద వైద్య సేవలు

తెనాలి (కొత్తపేట): ప్రజల చెంతకే ఆయుర్వేద వైద్య సేవలను తీసుకువెళ్తున్నట్లు సంగంజాగర్లమూడి, తూములూరు ఆయుర్వేద ఆసుపత్రుల వైద్యులు హిమబిందు, అర్చన పేర్కొన్నారు. శనివారం గాంధీనగర్‌లోని పట్టణ పేద నిరాశ్రయుల ఆశ్రమంలో నిర్వహించిన ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరంలో పాల్గొని మాట్లాడారు. ఆశ్రమంలోని వృద్ధులందరికీ ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

పొన్నూరు, న్యూస్‌టుడే: జిల్లాలోని కొర్రపాడు జడ్పీ హైస్కూల్‌లో జరిగిన జిల్లా స్థాయి సీనియర్ బేస్‌బాల్ పోటీల్లో ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయి పోటీలకు తమ విద్యార్థులు ఎంపికైనట్లు బ్రాహ్మణకోడూరు హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు ఆళ్ల శ్రీనివాసరావు శనివారం వెల్లడించారు. తమ విద్యార్థులు జ్యోతి, లక్ష్మి, ధరణి సెప్టెంబరు 12 నుంచి 14వ తేదీ వరకు జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీలకు హాజరు కానున్నారని తెలిపారు. బాలికలను తన్నీరు శివరామయ్య, ఇతర ఉపాధ్యాయులు అభినందించారు.

విద్యార్థులు నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలి

యువకుడితో మాట్లాడుతున్న డాక్టర్ లావు రత్తయ్య

పొన్నూరు, న్యూస్‌టుడే: సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా విద్యార్థులు తమ నైపుణ్యాలను నిరంతరం మెరుగుపరుచుకోవాలని విజ్ఞాన్ విద్యాసంస్థల అధ్యక్షుడు డాక్టర్ లావు రత్తయ్య పేర్కొన్నారు. శనివారం చేబ్రోలు మండల పరిధిలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ఏజెంట్ ఏఐ డే-2కే26 కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్య, పరిశోధన, పరిశ్రమ వంటి రంగాల్లో ఏఐ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఏఐను కేవలం సాంకేతిక సాధనంగా ఉపయోగించకుండా సృజనాత్మకంగా ఆలోచించి సమస్యలకు పరిష్కారాలు కనుగొనడం, పరిశోధనలు చేపట్టడం, వినూత్న ఆలోచనలు అభివృద్ధి చేయడం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సూచించారు. మారుతోన్న సాంకేతిక పరిస్థితులకు అనుగుణంగా విద్యార్థులు తమలోని నైపుణ్యాలు, ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించుకోవాలని వెల్లడించారు. వివిధ పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు రూ.లక్ష విలువైన బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ సలహాదారుడు మాల కొండయ్య, ఉపకులపతి కృష్ణ కిషోర్, రిజిస్ట్రార్ పీఎంవీ రావు తదితరులు పాల్గొన్నారు.

అధ్యాపకులు నూతన సాంకేతికతపై పట్టు సాధించాలి

ప్రసంగిస్తున్న ఆచార్య మధుమూర్తి

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: అధ్యాపకులు నూతన సాంకేతికతపై పట్టు సాధించాలని అప్పుడే విద్యార్థులకు అర్థమయ్యేలా పాఠాలు చెప్పగలుగుతారని రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ఆచార్య మధుమూర్తి తెలిపారు. జనరేటివ్ ఏఐ, అభివృద్ధి చెందుతున్న విద్యా సాంకేతికత అనే అంశంపై నిర్వహించిన ఐదు రోజుల ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ కార్యక్రమాన్ని ఆచార్య మధుమూర్తి ప్రారంభించి ప్రసంగించారు. డిజిటల్ యుగంలో కంప్యూటర్లు, డిజిటల్ గ్యాడ్జెట్‌లపై ఏఐ ప్రభావం ఉందన్నారు. ఏఐని కేవలం టూల్స్ బాక్స్‌గానే ఉపయోగించాలని సూచించారు. ఇన్‌ఛార్జి వీసీ ఆచార్య గంగాధర్ మాట్లాడుతూ వేగంగా మారుతున్న విద్యా, సాంకేతిక వాతావరణానికి అనుగుణంగా అధ్యాపకులు తమను తాము రీ డిజైన్ చేసుకోవాలన్నారు. విద్యలో ఏఐ ఆధారిత సాంకేతికత పెరుగుతున్న నేపథ్యంలో అధ్యాపకులు అన్ని విధాలుగా సిద్ధంగా ఉండాలని చెప్పారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య శివరామ్‌ప్రసాద్, ఆచార్య శ్రీనివాస్, ఉన్నత విద్యా మండలి వైస్ ఛైర్మన్‌లు ఆచార్య రత్నషీలామణి, ఆచార్య విజయ్‌భాస్కర్, కార్యదర్శి తిరుపతిరావు, ఆచార్య రోశయ్య తదితరులు పాల్గొన్నారు.

డబుల్ హార్స్ మినపగుళ్లు సంస్థ రూ.లక్ష వితరణ

చెక్కును అందజేస్తున్న ఆఫీసర్ చంద్రమౌళి, శ్యామ్

తెనాలి (కొత్తపేట), న్యూస్‌టుడే: లెప్రా సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య సేవలందుకుంటున్న కుష్టు వ్యాధిగ్రస్థుల పిల్లలు పది మంది చదువుకునేందుకు తెనాలి డబుల్ హార్స్ మినపగుళ్ల సంస్థ వారు రూ.లక్ష ఆర్థిక సాయం అందించారని సొసైటీ రాష్ట్ర సమన్వయకర్త రాధిక తెలిపారు. శనివారం పట్టణ మలేరియా సబ్ యూనిట్ కార్యాలయంలో ఆమె ఈ వివరాలు వెల్లడించారు. దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. సబ్ యూనిట్ కార్యాలయ ఆఫీసర్ బాలచంద్రమౌళి, డీపీఎంవో శ్యామ్ విద్యార్థులకు దాతలు ఇచ్చిన చెక్కులు అందజేశారు.

అవీ ఇవీ

ఆచార్య స్వామి సేవలు ఎనలేనివి

ఏఎన్‌యూ: ఏఎన్‌యూలోని పర్యావరణ విభాగం ఆచార్యులు ఏవీఎస్ స్వామి సేవలు ఎనలేనివి అని ఇన్‌ఛార్జి వీసీ ఆచార్య గంగాధర్ చెప్పారు. శనివారం ఆచార్య స్వామి ఉద్యోగ విరమణ సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రపంచ వ్యాప్తంగా పర్యావరణ సమస్యలకు స్వామి పరిష్కార మార్గాలు చూపించారని చెప్పారు. స్వామితో ఉన్న అనుబంధాన్ని రిజిస్ట్రార్ ఆచార్య సింహాచలం నెమరువేసుకున్నారు. కార్యక్రమంలో ఈసీ సభ్యులు ఆచార్య త్రిమూర్తిరావు, ఆచార్య బ్రహ్మజీ పాల్గొన్నారు.

జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా వెంకటరెడ్డి

పెదకాకాని, న్యూస్‌టుడే: కాంగ్రెస్ పార్టీ గుంటూరు జిల్లా ఉపాధ్యక్షుడిగా వెనిగండ్ల గ్రామానికి చెందిన జొన్నల వెంకటరెడ్డి నియమితులయ్యారు. 26 మందితో జిల్లా కమిటీని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ప్రకటించడంతో ఆయనకు ఈ పదవి దక్కింది. ఈ మేరకు నియామక పత్రాన్ని అందుకున్నారు.

నేత్రదానంపై అవగాహన

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: జాతీయ నేత్ర దాన పక్షోత్సవాల్లో భాగంగా తెనాలి నెహ్రూనికేతన్ విద్యార్థులు శనివారం నేత్రదానంపై అవగాహన ప్రదర్శన నిర్వహించారు. మేనేజింగ్ డైరెక్టర్ మురళీకాంత్, డాక్టర్ అగర్వాల్స్ ఐ బ్యాంకు జనరల్ మేనేజర్ రాజీవ్‌మానవ్ తదితరులు పాల్గొన్నారు.

చేతి వృత్తిదారులను ఆదుకోండి

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: చేతి వృత్తిదారులను ప్రభుత్వం ఆదుకోవాలని ఆ సంఘ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు తెనాలిలో సమావేశం నిర్వహించారు. ఆర్డీవో శ్రీరమణికి వినతి పత్రం అందజేశారు.

లంక భూముల రైతులకు ఎరువుల పంపిణీ

కొల్లిపర, న్యూస్‌టుడే: లంక భూములకు ఎరువులు పంపిణీ చేస్తామని వ్యవసాయ అధికారి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఎరువుల పంపిణీలో సమస్యలు ఉన్నాయంటూ మంత్రి నాదెండ్ల మనోహర్‌కు వల్లభాపురం గ్రామస్థులు ఫిర్యాదు చేయటంతో తహసీల్దార్ సిద్ధార్థ నేతృత్వంలో శనివారం అవగాహన చేపట్టారు.

ఉచిత వైద్య శిబిరం నేడు

తెనాలి టౌన్: సాయి మంగా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో మెడ్ స్టార్ హాస్పిటల్స్ సౌజన్యంతో ఈ నెల 30వ తేదీ ఆదివారం తెనాలిలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు కంకిపాటి రమేష్‌కుమార్ శనివారం తెలిపారు. కొత్తపేటలోని రావి సాంబయ్య పురపాలక ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 వరకు శిబిరం కొనసాగుతుందన్నారు.

ఇంటిపై దాడి.. ముగ్గురికి గాయాలు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: వ్యక్తిగత గొడవల నేపథ్యంలో శుక్రవారం రాత్రి ముగ్గురు వ్యక్తులు, పట్టణ గురవయ్య కాలనీలోని ఇంటిపై దాడి చేసి నివాసితులైన దంపతులు, వారి బంధువుని గాయపరిచారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు శనివారం వన్‌టౌన్ పోలీసులు తెలిపారు.

రైలు ఢీ కొని ఒకరి మృతి

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: చిలువూరు వద్ద పట్టాలు దాటుతుండగా రైలు ఢీ కొని గుర్తు తెలియని సుమారు 50 సంవత్సరాల వ్యక్తి మృతి చెందినట్లు రైల్వే పోలీసులు శనివారం తెలిపారు. చుండూరు-మోదుకూరు రైల్వే స్టేషన్ వద్ద పొదల్లో మరో గుర్తు తెలియని మృతదేహం బయటపడిందని తెలిపారు. దర్యాప్తు చేస్తున్నామన్నారు.

పంట కాలువలో వ్యక్తి మృతదేహం

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: గుంటూరు సీతానగరం నివాసి జోగేశ్వరరావు (58) ఈ నెల 28వ తేదీ శుక్రవారం తెనాలి వైకుంఠపురం ఆలయానికి వెళ్తున్నట్లు కుటుంబ సభ్యులకు చెప్పి ఇంటి నుంచి బయలుదేరారు. సాయంత్రం ఎన్నిసార్లు ఫోన్ చేసినా పనిచేయకపోవడంతో కుటుంబసభ్యులు శనివారం తెనాలి చేరుకుని ఆలయ పరిసరాల్లో గాలించారు. అంగలకుదురు వద్ద పంట కాలువలో వ్యక్తి మృతదేహం లభ్యమైందని సమాచారం అందడంతో అక్కడికి చేరుకుని పరిశీలించి అది జోగేశ్వరరావుదేనని వెల్లడించారు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఘనంగా మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి

తెనాలి టౌన్: మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి సందర్భంగా జేఎంజే మహిళా కళాశాలలో క్రీడా దినోత్సవం నిర్వహించారు. డాక్టర్ శేషగిరిరావు ముఖ్య అతిథిగా హాజరు అయ్యారు. ప్రిన్సిపల్ సిస్టర్ శాంత, సాంబశివుడు, అరుణ, సుజాత, అధ్యాపకులు పాల్గొన్నారు. క్రీడా విజేతలకు బహుమతులు అందించారు.

వేడుకగా విఖనస జయంతి

తెనాలి (కొత్తపేట), న్యూస్‌టుడే: విఖనస జయంతి వేడుకలను శనివారం పట్టణ బాలాజీరావుపేటలోని నారాయణ అష్టాక్షరి దివ్య క్షేత్రం ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా విశ్రాంత ప్రిన్సిపల్ జిల్లా జడ్జి జి.వి. కృష్ణయ్య, తెనాలి డీఎస్పీ బి.జనార్దనరావు పాల్గొని సందేశం ఇచ్చారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఆర్.వి.కిరణ్‌కుమార్ వారిని ఘనంగా సత్కరించారు.

బహిరంగ ప్రకటన

నా క్లయింటు గుంటూరు జిల్లా, తెనాలి టౌన్, 5వ డొంకరోడ్డు, చెంచుపేట, తెనాలి డోర్ నెం:11-4-96రు కాపురస్తులైన శామ్యూల్ సోడదాసి గారి కుమారుడు సోడదాసి ఏరన్ కుమార్ అను వారలు సంజాయిషీ పొంది యావన్మందికీ తెలియచేయుట ఏమనగా...!

ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తులలో నా క్లయింటుకు సంబంధించి ఒప్పందం చేసిన దాసరి దానియేలు గారి భార్య దాసరి డైమండ్ సెలెస్టియల్ అనువారల ద్వారా ద.నెం:549/2014 గుంటూరు జిల్లా, తెనాలి మండలం, తెనాలి టౌన్, ఐతానగర్.

ఆస్తి షెడ్యూలు

గుంటూరు డి, తెనాలి సబ్ డి, తెనాలి మున్సిపల్ ఏరియాలో చేరిన తెనాలి గ్రామ డి.నెం.333/1రు య.0-45ట్లున్నూ, డి.నెం.332/2రు య.0-30ట్లులో య. 0-05 ట్లున్నూ వెరశి య.0-50ట్లున్నూ, డి.నెం.350/3రు య.0-10ట్లున్నూ, పూరాయున్నూ డి.నెం.334/3రు య. 1-51ట్లులో య.0-71ట్లున్నూ, వెరశి అ.0-81ట్లున్నూ వెరశి పై నెంబర్ల తాలూకు య.1-31ట్లు మింజుమలె తెనాలి టౌన్ 28వ లొకాలిటీ చేరి నాకు సర్వహక్కులు కలిగిన ఆస్తిలో మీకు ఇచ్చిన ప్లాను దాఖలా ప్లాటు నెం:28రు తాలూకు మీకు విక్రయించుటకు ఖరారు పడిన ఆస్తికి హద్దులు: **తూర్పు:** ప్లాటు నెం:27రు తాలూకు నా నిల్వ ఆస్తి హద్దు, **దక్షిణం:** జాష్టి సాంబశివరావు గారి ఆస్తి హద్దు, **పడమర:** ప్లాటు నెం:29రు తాలూకు కిషోర్ కౌశిల్ గారి ఆస్తి హద్దు, **ఉత్తరం:** నాచే వదలబడిన అ.20-00లు వెడల్పు గల రోడ్డు హద్దు.

ఈ నాలుగు హద్దుల మధ్య చ.గ.192-89లు లేదా చ.మీ. 161-28ర్లు విస్తీర్ణం గల ఖాళీ నివేశన ప్లాటు స్థలం మాత్రం కలదు. 03-08-2026వ తేదీన పై తెలిపిన శామ్యూల్ సోడదాసి గారి కుమారుడు సోడదాసి ఏరన్ కుమార్ అనువారలు ఒప్పందం చేసుకుని యున్నాము. పై తెలిపిన షెడ్యూలు దాఖలా ఆస్తికి ఏమైనా క్రయ విక్రయాలు గతంలో పొంది హక్కుదారులై ఉంటే తెలియపర్చగలరు. లేనియెడల బహిరంగ ప్రకటన వెలువడిన నాటి నుండి 15 రోజులలో ఆక్షేపణలు అభ్యంతరములు ఉన్న యెడల వివరణ ఇవ్వగలరు. తదుపరి ఈ షెడ్యూలు దాఖలా ఆస్తికి సంబంధించి ఏమైనా సివిల్, క్రిమినల్ దావాలు వేయబడి ఉన్న, భవిష్యత్తులో దావాలు వేయుటకు సిద్ధపడి ఉన్న మాకు ఎటువంటి సంబంధం లేదు అని పత్రికా ముఖంగా బహిరంగ ప్రకటన వేయటం జరిగినది.

తేదీ: 29-08-2026

దారా కిషోర్‌బాబు, న్యాయవాది
నందిపాటివారి వీధి, సబ్ పోస్టాఫీసు ఎదురు,
నాజర్‌పేట, తెనాలి. సెల్: 8374985441, 9966577858

ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు

గత 37 సంవత్సరాలు అంకిత భావంతో ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించి, అందరి మన్ననలు పొంది ఉద్యోగ విరమణ చేయనున్న

శ్రీ సామిదాల చంద్రశేఖర శ్రీనివాస్ గారికి మా హృదయపూర్వక ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు.

M.Sc. (Zoology), M.A. (English), M.Ed.,ZPHS, వెల్లలూరు

భార్య : జయశ్రీ

నాన్నకు ప్రేమతో ... కుమారులు-కోడళ్ళు సామిదాల జగదీశ్వర్ - స్వాతి గాయత్రి

కుమారులు-కోడళ్ళు సామిదాల మనోహర్ - సునంద

మనుమరాలు కోమలికా శ్రీ & బంధుమిత్రులు

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

RACPC మంగళగిరి బ్రాంచ్, 1వ అంతస్తు, సిఎ-5, సిఎఫ్‌సి ఏరియా, హోండా షోరూమ్ వెనుక, ఆటోనగర్, మంగళగిరి, గుంటూరు జిల్లా-522503.

స్థిరాస్తి ఇ-వేలం అమ్మకం బహిరంగ ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) / 9(1) నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం నోటీసు.

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) ఈ దిగువ తెలిపిన స్థిరాస్తులు తనఖా/చార్జ్, సెక్యూర్డ్ క్రెడిటార్ వారికి ఉంచబడినవి. సదరు ఆస్తులు అధీకృత అధికారి, **భారతీయ స్టేట్ బ్యాంక్** వారిచే లాంఛనాత్మకంగా/భౌతికంగా/నిర్మాణాత్మకంగా స్వాధీనత చేసుకోబడి దిగువ నిర్దేశించబడిన నియమ నిబంధనలకు లోబడి **"ఎక్కడ ఉన్నది. అక్కడ అలానే" "ఏది ఉంటే అది అలానే"** ప్రాతిపదికన దిగువ తెలిపిన వివరముల ప్రకారం ఇ-వేలం వెబ్ పోర్టల్ **https://www.baanknet.com** ద్వారా విక్రయించబడతాయి.

ఋణగ్రహీతలు యొక్క చట్టపరమైన వారసులు : 1) శ్రీ మునావత్ సేతు రామ్ నాయక్ (కుమారుడు), తండ్రి: ఎమ్. జగన్నాదం (లేటు), డి నెం.1-80, లంబాడి పాలెం, తుములూరు గ్రామం, కొల్లిపర మండలం, గుంటూరు జిల్లా-522304. 2) శ్రీ మునావత్ రూపా బాయి (భార్య), భర్త: ఎమ్. జగన్నాదం (లేటు), డి నెం.1-80, లంబాడి పాలెం, తుములూరు గ్రామం, కొల్లిపర మండలం, గుంటూరు జిల్లా-522304.

బకాయి మొత్తం : తేది.24.08.2026 నాటికి రూ.18,85,612/- (అక్షరాల పద్దెనిమిది లక్షల ఎనభై ఐదు వేల ఆరు వందల పన్నెండు రూపాయలు మాత్రమే) + ప్లస్ పైన పేర్కొన్న మొత్తం పై కాంట్రాక్టువల్ రేటు ప్రకారం వడ్డీ మరియు ఇతర ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు మొ॥వితో కలిపి చెల్లించవలెను.

స్థిరాస్తి వివరములు

గుంటూరు జిల్లా, తుములూరు గ్రామం, కొల్లిపర మండలం, కొల్లిపర సబ్-రిజిస్ట్రార్ పరిధి, 14వ బ్లాక్, డోర్ నెం.14-117C, T.S. నెం.824/25 నందు విస్తీర్ణం 225 చ॥గ॥లుకు సమానమైన 188.12 చ॥మీ॥లులోని ఇంటి స్థలం. ఈ ఆస్తి శ్రీ మునావత్ జగన్నాథం (లేటు), తండ్రి: కాపుర గారికి చెందిన సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.341/2006, తేది.17.04.2006 ప్రకారం హద్దులు: **తూర్పు:** ఎ. వేమారెడ్డి ఇతరుల స్థలం - 25 లింకులు, **దక్షిణం:** జె. కోటిరెడ్డి గారి స్థలం – 118 లింకులు, **పడమర:** పంచాయతీ బజార్ – 43 లింకులు, **ఉత్తరం:** బి. సీతమ్మ, సింహాద్రి వెంకయ్య గార్ల స్థలం – 118 లింకులు.

విస్తీర్ణం 225 చ॥గ॥లుకు సమానమైన 188.12 చ॥మీ॥లులోని ఇంటి స్థలం అన్ని ఈజిమెంటరీ హక్కులుతో కలదు.

రిజర్వు ధర : రూ. 14,90,000/- ధరావత్తు : రూ. 1,49,000/-
బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

ఇ-వేలం తేది సమయం: 17.09.2026 ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు (5 నిమిషాల చొప్పున అపరిమిత పొడిగింపుతో)

ఆస్తి తనిఖీ తేది : 16.09.2026 వరకు ఉ॥ 10.00 గం॥ నుండి సా॥ 4.00 గం॥ల వరకు ముందస్తు అపాయింట్‌మెంట్‌తో

EMD మరియు KYC పత్రాలు మరియు రుజువులను సమర్పించాల్సిన తేది & సమయం: తేది : 17.09.2026 న లేదా అంతకు ముందు ఉదయం 11.00 గం॥ల లోపు

ఇ.ఎం.డి (ధరావత్తు) సొమ్మును నెఫ్ట్ / ఆర్ టి జియస్ ద్వారా ఇవిఎమ్ అకౌంట్ ఈ-ఆక్షన్ అకౌంట్ పేరున, ఖాతా నెం.42341799750, IFSC Code: SBIN0064127 నకు జమచేయవలెను.

అమ్మకం బ్యాంకు వారి నియమ నిబంధనలకు లోబడి జరుపబడును. తమ బిడ్లు దాఖలు చేయుటకు మరియు ఇ-వేలములో పాల్గొనుటకు ముందుగా **M/s PSB Alliance, https://www.baanknet.com** వారి వెబ్ పోర్టల్ **www.sbi.co.in/web/sbi-in-the-news/auction-notices** మరియు హెల్ప్ లైన్ నెం.8291220220, హెల్ప్ లైన్ ఇ-మెయిల్ ఐడి: **support.baanknet@psballiance.com** మరియు ఇ-వేలము నియమ, నిబంధనలు పూర్తి వివరములు పరిశీలించవలసినదిగా బిడ్డర్లను కోరడమైనది.

ఆసక్తి గల బిడ్డర్లు ఆస్తికి సంబంధించిన వివరాలకు చీఫ్ మేనేజర్, మొబైల్: 89217 68455, ఇ-మెయిల్ ఐడి: **sbi.64127@sbi.co.in** (లేదా) M/s శ్రీ విజయ మార్కెటింగ్ రికవరీ ఏజన్సీ, బ్రాంచ్ ఆఫీస్, గుంటూరు, సెల్ నెం.93475 44565 మరియు హెడ్ ఆఫీస్, గుంటూరు, సెల్ నెం : 9603061724, ఇ-మెయిల్ ఐడి: **srikanthdharmaraju@gmail.com** వారిని సోమవారం నుండి శనివారం వరకు పనిదినములలో సంప్రదించవచ్చును.

తేది : 25.08.2026, ప్రదేశం : మంగళగిరి సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

RACPC మంగళగిరి బ్రాంచ్, 1వ అంతస్తు, సిఎ-5, సిఎఫ్‌సి ఏరియా, హోండా షోరూమ్ వెనుక, ఆటోనగర్, మంగళగిరి, గుంటూరు జిల్లా-522503.

స్థిరాస్తి ఇ-వేలం అమ్మకం బహిరంగ ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం నోటీసు.

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) ఈ దిగువ తెలిపిన స్థిరాస్తులు తనఖా/చార్జ్, సెక్యూర్డ్ క్రెడిటార్ వారికి ఉంచబడినవి. సదరు ఆస్తులు అధీకృత అధికారి, **భారతీయ స్టేట్ బ్యాంక్** వారిచే లాంఛనాత్మకంగా/భౌతికంగా/నిర్మాణాత్మకంగా స్వాధీనత చేసుకోబడి దిగువ నిర్దేశించబడిన నియమ నిబంధనలకు లోబడి **"ఎక్కడ ఉన్నది. అక్కడ అలానే" "ఏది ఉంటే అది అలానే"** ప్రాతిపదికన దిగువ తెలిపిన వివరముల ప్రకారం ఇ-వేలం వెబ్ పోర్టల్ **https://www.baanknet.com** ద్వారా విక్రయించబడతాయి.

ఋణగ్రహీత : శ్రీ లక్కంసాని సతీష్ కుమార్, తండ్రి : ఎల్. అంజనేయులు, డి. నెం. 8-96బి, కోట వీధి, కొనకొండ్ల గ్రామం, కొనకొండ్ల మండలం, అనంతపురం జిల్లా-515842.
మరొక చిరునామా : ఫ్లాట్ నెం.404, 3వ అంతస్తు, భీమవరపు గ్రాండ్, రెయిన్ ట్రీ పార్క్ రోడ్డు ఎదురుగా, నంబూరు గ్రామం, పెదకాకాని మండలం, గుంటూరు జిల్లా-522508.
ఆస్తి యొక్క యజమాని పేరు : శ్రీ లక్కంసాని సతీష్ కుమార్, తండ్రి : ఎల్. అంజనేయులు
బకాయి మొత్తం : 1) తేది.24.08.2026 నాటికి HTL రూ.27,79,863/- (అక్షరాల ఇరవై ఏడు లక్షల డెబ్బై తొమ్మిది వేల ఎనిమిది వందల అరవై మూడు రూపాయలు మాత్రమే). 2) తేది.24.08.2026 నాటికి సురక్ష రూ.1,13,115/- (అక్షరాల ఒక లక్ష పదమూడు వేల నూట పదిహేను రూపాయలు మాత్రమే) + ప్లస్ పైన పేర్కొన్న మొత్తం పై కాంట్రాక్టువల్ రేటు ప్రకారం వడ్డీ మరియు ఇతర ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు మొ॥వితో కలిపి చెల్లించవలెను.

స్థిరాస్తి వివరములు

ఎ-షెడ్యూల్ : గుంటూరు జిల్లా, పెదకాకాని సబ్-జిల్లా, నంబూరు గ్రామ పంచాయితీ పరిధి, నంబూరు గ్రామం, డి నెం.232/B నందు ఎకరా 1-00 సెంట్లలోని ప్లాట్ నెం.1 యొక్క విస్తీర్ణం 1447-76 చ॥గ॥లులోని "భీమవరపు గ్రాండ్" పేరున కలదు. హద్దులు : తూర్పు : మాలపాటి మార్రెడ్డి గారికి చెందిన స్థలం ప్లాట్ నెం.2, దక్షిణం : సర్కార్ డొంక, పడమర : జొన్నల సుబ్బారెడ్డి గారికి చెందిన భూమి, ఉత్తరం : సర్కార్ డొంక (నంబూరు రోడ్డు)
బి-షెడ్యూల్ : మొత్తం విస్తీర్ణం 1447-76 చ॥గ॥లు స్థలంలోని అవిభాజ్యమైన, నిర్దిష్టపరచని మరియు విభజించలేని వాటాతో ఉన్న స్థలం విస్తీర్ణం 55-92 చ॥గ॥లు లేదా 46-75 చ॥మీ॥లులోని "భీమవరపు గ్రాండ్" యొక్క 3వ అంతస్తులోని ఫ్లింత్ ఏరియా 1125 చ॥అ॥లుతో (కామన్ ఏరియా మరియు కార్ పార్కింగ్‌తో కలిపి) ఫ్లాట్ నెం.404 డాక్యుమెంట్ నెం.3546/2022, తేది.13.07.2022 ప్రకారం శ్రీ లక్కంసాని సతీష్ కుమార్, తండ్రి : ఎల్. అంజనేయులు గారికి చెందిన ఆస్తి. హద్దులు : తూర్పు : కామన్ కారిడార్, దక్షిణం : ఓపెన్ టు స్కై, పడమర : ఓపెన్ టు స్కై, ఉత్తరం : ఓపెన్ టు స్కై మరియు లిఫ్ట్.

ఈ హద్దుల యందు "భీమవరపు గ్రాండ్" 3వ అంతస్తులోని ఫ్లాట్ నెం.404 కామన్ మరియు ఉమ్మడి హక్కులు, ఈజిమెంట్స్ యొక్క హక్కులు, సదుపాయాలు మొ॥వితో కలదు.

రిజర్వు ధర : రూ. 28,15,200/- ధరావత్తు : రూ. 2,81,520/-
బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

ఇ-వేలం తేది సమయం: 08.10.2026 ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు (5 నిమిషాల చొప్పున అపరిమిత పొడిగింపుతో)

ఆస్తి తనిఖీ తేది : 07.10.2026 వరకు ఉ॥ 10.00 గం॥ నుండి సా॥ 4.00 గం॥ల వరకు ముందస్తు అపాయింట్‌మెంట్‌తో

EMD మరియు KYC పత్రాలు మరియు రుజువులను సమర్పించాల్సిన తేది & సమయం: తేది : 08.10.2026 న లేదా అంతకు ముందు ఉదయం 11.00 గం॥ల లోపు

ఇ.ఎం.డి (ధరావత్తు) సొమ్మును నెఫ్ట్ / ఆర్ టి జియస్ ద్వారా ఇవిఎమ్ అకౌంట్ ఈ-ఆక్షన్ అకౌంట్ పేరున, ఖాతా నెం.42341799750, IFSC Code: SBIN0064127 నకు జమచేయవలెను.

అమ్మకం బ్యాంకు వారి నియమ నిబంధనలకు లోబడి జరుపబడును. తమ బిడ్లు దాఖలు చేయుటకు మరియు ఇ-వేలములో పాల్గొనుటకు ముందుగా **M/s PSB Alliance, https://www.baanknet.com** వారి వెబ్ పోర్టల్ **www.sbi.co.in/web/sbi-in-the-news/auction-notices** మరియు హెల్ప్ లైన్ నెం.8291220220, హెల్ప్ లైన్ ఇ-మెయిల్ ఐడి: **support.baanknet@psballiance.com** మరియు ఇ-వేలము నియమ, నిబంధనలు పూర్తి వివరములు పరిశీలించవలసినదిగా బిడ్డర్లను కోరడమైనది.

ఆసక్తి గల బిడ్డర్లు ఆస్తికి సంబంధించిన వివరాలకు చీఫ్ మేనేజర్, మొబైల్: 89217 68455, ఇ-మెయిల్ ఐడి: **sbi.64127@sbi.co.in** (లేదా) M/s శ్రీ విజయ మార్కెటింగ్ రికవరీ ఏజన్సీ, బ్రాంచ్ ఆఫీస్, గుంటూరు, సెల్ నెం.93475 44565 మరియు హెడ్ ఆఫీస్, గుంటూరు, సెల్ నెం : 9603061724, ఇ-మెయిల్ ఐడి: **srikanthdharmaraju@gmail.com** వారిని సోమవారం నుండి శనివారం వరకు పనిదినములలో సంప్రదించవచ్చును.

తేది : 25.08.2026, ప్రదేశం : మంగళగిరి సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

(c) eenadu

మంగళగిరి

• మంగళగిరి • తాడికొండ • ప్రత్తిపాడు

భక్తిశ్రద్ధలతో పూజలు

ఏటుకూరు (ప్రత్తిపాడు), న్యూస్‌టుడే: ఏటుకూరు బైపాస్‌లోని 79 అడుగుల అభయాంజనేయస్వామి ఆలయంలో సుందరకాండ హోమం శనివారం వైభవంగా జరిగింది. భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు.

ప్రత్యేక అలంకరణలో ఆంజనేయస్వామి

మూడు మట్టి లారీలు స్వాధీనం

తుళ్లూరు: పెదపరిమి గ్రామం వద్ద అనుమతి లేకుండా నల్ల మట్టిని తరలిస్తున్న మూడు లారీలను శనివారం తుళ్లూరు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. లారీ యజమానులు, డ్రైవర్లను తుళ్లూరు స్టేషన్‌కు తీసుకొచ్చి విచారించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై లోకేశ్ తెలిపారు.

న్యాయ విద్యార్థులకు అవగాహన

విద్యార్థులతో హిమబిందు, ఆరుళ్మోళివర్మన్ తదితరులు

తుళ్లూరు: అణగారిన, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు న్యాయం అందించడంలో న్యాయ సేవలు, సహాయం(లీగల్ ఎయిడ్) కీలక పాత్ర పోషిస్తాయని స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సభ్య కార్యదర్శి బి.ఎస్.వి.హిమబిందు తెలిపారు. శనివారం అమరావతిలోని ఏపీ వీఐటీ యూనివర్సిటీలో జరిగిన ఏపీ స్కూల్ ఆఫ్ లా ఫ్రెషర్స్ ఓరియంటేషన్ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. న్యాయ వ్యవస్థలోని ఆచరణాత్మక, సామాజిక అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. వివాద పరిష్కారాలకు సమర్థమైన ప్రత్యామ్నాయ వ్యవస్థగా లోక్ అదాలత్‌ల ప్రాముఖ్యతను వివరించారు. ఏపీ వీఐటీ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డా.పి ఆరుళ్మోళివర్మన్ మాట్లాడారు. వర్సిటీలో కొత్తగా చేరిన న్యాయ విద్యార్థులకు ఈ సందర్భంగా ఉత్సాహంగా స్వాగతం పలికారు.

ఆరోగ్య సంరక్షణలో ఫార్మసిస్టుల పాత్ర కీలకం

తాడికొండ, న్యూస్‌టుడే: ఆరోగ్య సంరక్షణలో ఫార్మసిస్టుల పాత్ర ఎంతో కీలకమైనదని చలపతి విద్యా సంస్థల కార్యదర్శి వై.సుజిత్‌కుమార్ పేర్కొన్నారు. లాం చలపతి ఫార్మసీ కళాశాలలో ఫార్మా సైన్స్ ఎగ్జిబిషన్ శనివారం ముగిసింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న సుజిత్‌కుమార్ మాట్లాడుతూ ఎగ్జిబిషన్‌లో ప్రదర్శించిన ప్రాజెక్టులు విద్యార్థుల పరిశీలనశక్తి, సృజనాత్మకతను ప్రతిబింబిస్తున్నాయన్నారు. ప్రిన్సిపల్ నాదెండ్ల రామారావు మాట్లాడారు. 18 ప్రయోగశాలల్లో 160 నమూనాలతో 326 మంది విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందించారు.

మండల అధికారులతో సమీక్ష

పెదనందిపాడు, న్యూస్‌టుడే: అధికారులు వారి పనితీరును మరింత మెరుగుపరుచుకోవాలని మండల ప్రత్యేకాధికారి జ్ఞానప్రసూన తెలిపారు. స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో శనివారం జరిగిన వివిధశాఖల అధికారుల సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు. కొత్త భవనంలోకి మార్చిన పీహెచ్‌సీలో రోగులకు సక్రమంగా సేవలు అందించాలని వైద్య ఆరోగ్య సిబ్బందికి సూచించారు. అనంతరం అన్నపర్రులోని బీసీ బాలుర వసతిగృహాన్ని, వరగానిలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించారు.

స్థానిక ఎన్నికల్లో కూటమికి అండగా నిలవాలి

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలంతా కూటమి పార్టీలకు అండగా నిలవాలని తెదేపా మండల అధ్యక్షుడు గింజుపల్లి శివరామ ప్రసాద్ కోరారు. కొండేపాడులో రెండేళ్ల నమ్మకం, కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలపై కరపత్రాలతో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మాజీ సర్పంచి షేక్.జిలానీ, నాయకులు పాల్గొన్నారు.

అన్న క్యాంటీన్ పరిశీలన

దుగ్గిరాల: జడ్పీ సీఈవో వి.జ్యోతిబసు శనివారం దుగ్గిరాలలోని అన్న క్యాంటీన్‌ను పరిశీలించారు. భోజనం చేస్తున్న వారిని ఎలా ఉందంటూ వాకబు చేశారు. బాగానే ఉంటోందని ప్రజలు ఆయనకు చెప్పారు. తర్వాత ఆయన రికార్డులు పరిశీలించారు. ఆహారపదార్థాల్నీ తనిఖీ చేశారు.

ట్రెక్కింగ్‌తో మానసిక వికాసం

వట్టిచెరుకూరు: ట్రెక్కింగ్‌తో మానసిక వికాసం పెంపొందించుకోవచ్చని వైహెచ్ఏఐ గుంటూరు ఛైర్మన్ కొండయ్య సూచించారు. పుల్లడిగుంట మలినేని లక్ష్మయ్య మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో తొలి సంవత్సరం విద్యార్థులకు ఏర్పాటు చేసిన ఇండక్షన్ కార్యక్రమంలో శనివారం మాట్లాడారు. వ్యక్తిత్వ వికాస నిపుణురాలు నాగినేని శ్రీలత, కళాశాల ఛైర్మన్ మలినేని పెరుమాళ్లు, ఆచార్యులు జంపని కిశోర్‌బాబు, కృష్ణచైతన్య తదితరులు పాల్గొన్నారు.

వసతులు కొరవడి.. వైద్య సేవలు తడబడి..

మేడికొండూరు, తుళ్లూరు, ఫిరంగిపురం, తాడికొండ, న్యూస్‌టుడే

తాడికొండ నియోజకవర్గం పరిధిలో వైద్య వ్యవస్థలో అనేక సమస్యలు తిష్ఠ వేసి ఉన్నాయి. సొంత భవనాలు లేకపోవడం, ఉన్నవి పాడైపోవడం, సౌకర్యాలు లేకపోవడం, మౌలిక వసతులు కొరవడటం వంటి సమస్యలు ఏళ్లుగా పట్టిపీడిస్తున్నాయి. దీంతో రోగులు, సిబ్బంది ఇబ్బందులు పడాల్సి వస్తోంది.

పెచ్చులూడుతూ..మేడికొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనం శిథిలావస్థకు చేరింది. అక్కడక్కడ గోడలు బీటలు వారాయి. పలు చోట్ల కాంక్రీట్ పెచ్చులూడుతోంది. ఇనుప చువ్వలు బయటకు కనిపిస్తున్నాయి. వర్షం పడిన సమయంలో పైకప్పు నుంచి నీరు కిందకు దిగుతోంది. దీంతో మందులు, విలువైన పరికరాలు తడిచి పాడైపోతున్నాయి. అక్కడక్కడ గోడలపై పిచ్చిచెట్లు ఏపుగా పెరుగుతుండటంతో పగుళ్లు ఇస్తున్నాయి. భారీ వర్షం కురిసినప్పుడు ఆవరణలో నీరు నిలుస్తోంది. వార్డు ఇరుకుగా ఉంది. సిబ్బంది కూర్చోవడానికి సరిపడా స్థలం లేదు. రోగులకు ప్రత్యేకంగా మరుగుదొడ్లు లేవు.

నిడుముక్కలలో ప్రారంభానికి నోచని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

ఆయుర్వేద వైద్యులు లేక...మందపాడు పీహెచ్‌సీ ఆవరణలో ఒక గదిలో ఆయుర్వేద వైద్యశాల ఉంది. ఈ వైద్యశాలలో నాలుగేళ్లుగా వైద్యులు లేరు. ఎవరైనా వస్తే సిబ్బంది మందులిచ్చి పంపిస్తుంటారు. అప్పుడప్పుడు సిబ్బంది కూడా అందుబాటులో లేకపోవడంతో వెనుదిరిగి వెళ్లాల్సి వస్తోందని రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదే ఆసుపత్రి ఆరుబయట ఖాళీ ప్రదేశం ఎత్తు తక్కువగా ఉండటంతో వర్షం కురిసినప్పుడు నీరు నిలుస్తోంది. దీంతో పిచ్చిగడ్డి పెరుగుతోంది. దోమలు వ్యాప్తి చెందుతున్నాయి.

సొంత భవనమేదీ.. మందడం పీహెచ్‌సీకి సంబంధించి గత పదేళ్లుగా సొంత భవనం లేకపోవడంతో సిబ్బంది తుళ్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోనే కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. దీంతో మందడం చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు ఏదైనా అనారోగ్య సమస్య తలెత్తితే దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోంది. ఫలితంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన చెందుతున్నారు.

మేడికొండూరు పీహెచ్‌సీలో పెచ్చులూడుతున్న పైకప్పు

నిర్మాణం ప్రారంభించక.. తాడికొండ మండలం నిడుముక్కల గ్రామంలో పీహెచ్‌సీ భవన నిర్మాణం పూర్తై ఏడాది దాటినా ఇప్పటివరకు ప్రారంభం కాలేదు. బిల్లులు రాకపోవడంతో కాంట్రాక్టర్ ఆ భవనానికి తాళాలు వేసి తన దగ్గరే పెట్టుకున్నారు. ఇక్కడ ఆరోగ్యం కేంద్రం అందుబాటులోకి వస్తే తాడికొండ, నిడముక్కల, మోతడక, లచ్చన్న గుడిపూడి గ్రామాల్లోని సుమారు 50 వేల మందికి వైద్య సేవలు అందనున్నాయి. ఇది ప్రారంభం కాకపోవడంతో పొన్నెకల్లు ప్రాథమిక ఆరోగ్యం కేంద్రమే ప్రజలకు దిక్కయ్యింది. నిడుముక్కల ఆరోగ్య కేంద్రానికి కేటాయించిన సిబ్బంది కూడా ప్రస్తుతం పొన్నెకల్లులోనే విధులు నిర్వహిస్తున్నారు. నిడుముక్కల భవనం వినియోగంలో లేకపోవడంతో ఆ ప్రాంగణంలో విపరీతంగా పిచ్చి మొక్కలు పెరిగిపోయాయి.

రాత్రి వేళ పనిచేయవు.. నిబంధనల ప్రకారం ఆసుపత్రులు 24 గంటలు పని చేయాల్సి ఉన్నా.. పట్టించుకునే వారే లేకపోవడంతో ఎక్కడా అమలు కావడం లేదు. చీకటిపడితే తలుపులకు తాళం వేసి సిబ్బంది ఇంటికి వెళ్లిపోతున్నారు. రాత్రి వేళ ఏదైనా అవసరం వస్తే బాధిత రోగులు ఇబ్బందులు పడాల్సి వస్తోంది. చేసేదేమీ లేక గుంటూరు వెళ్లాల్సి వస్తోందని ఆవేదన చెందుతున్నారు. ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని ఆయా సమస్యలు పరిష్కరించేలా తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

హరికృష్ణ సేవలు చిరస్మరణీయం

నందమూరి హరికృష్ణ చిత్రపటానికి పూలమాల వేస్తున్న తెదేపా నాయకులు

మంగళగిరి టౌన్: ఎన్టీఆర్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో నందమూరి హరికృష్ణ కీలక పాత్ర పోషించారని పద్మశాలీ కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్ధయ్య, తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యుడు గుత్తికొండ ధనుంజయరావు పేర్కొన్నారు. హరికృష్ణ వర్ధంతిని పురస్కరించుకుని మంగళగిరి నియోజకవర్గ తెదేపా కార్యాలయం డాక్టర్ ఎంఎస్ఎస్ భవన్‌లో శనివారం ఆయన చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీకి హరికృష్ణ అందించిన సేవలు చిరస్మరణీయమన్నారు. నాయకులు ముమ్మిడి సత్యనారాయణ, పడవల మహేష్, పల్లబోతుల శ్రీనివాసరావు, వల్లభనేని వెంకట్రావు పాల్గొన్నారు.

చరిత్రలో మరువని అధ్యాయం ఎన్టీఆర్

ఎన్టీఆర్ విగ్రహం ఆవిష్కరించిన పెమ్మసాని చంద్రశేఖర్, రామాంజనేయులు, నాయకులు

కాకుమాను: దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో సంక్షేమ పథకాల రూపంలో ప్రజలకు రూ.70 వేల కోట్లు అందిస్తున్నారని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. రాష్ట్ర ఆదాయం కేవలం రూ.2 లక్షల కోట్లు కాగా, రూ.లక్ష కోట్లు ప్రభుత్వ ఉద్యోగులకు జీతాల రూపంలో ఇస్తున్నారన్నారు. కాకుమాను మండలం బోడిపాలెంలో రూ.15 లక్షలతో శ్రీ కృష్ణాసెంటర్ తెలుగుయువత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహాన్ని శనివారం రాత్రి ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులతో కలిసి పెమ్మసాని ప్రారంభించారు. చరిత్ర మరువలేని అధ్యాయం ఎన్టీఆర్ అని చెప్పారు. ఎన్టీఆర్ విగ్రహాన్ని చూస్తుంటే దిల్లీని ఢీకొట్టిన ధైర్యం గుర్తుకొస్తుందని, బలహీన వర్గాల కోసం ఆయన చేసిన కృషి మరువలేనిదన్నారు. అమెరికాలో డాక్టర్లు, పెద్ద కంపెనీల సీఈఓలు మన తెలుగు వారే ఉన్నారన్నారు. రాష్ట్రంలోకి రైల్వే ప్రాజెక్టులు తీసుకొస్తున్నామని, జాతీయ రహదారులు, ఎయిర్‌పోర్టులు తెస్తున్నామన్నారు. రెండేళ్లలో మన రాష్ట్రానికి వచ్చిన నిధులు దేశంలో ఎవరికీ రాలేదన్నారు. ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు మాట్లాడుతూ వైకాపా వారు అధికారంలోకి వస్తామని కలలు కంటున్నారని, వారు వస్తే అన్ని సంక్షేమ పథకాలు రివర్స్ అవుతాయన్నారు. నాయకులు పాల్గొన్నారు.

GENERAL NOTICE

మహారాజశ్రీ గుంటూరు ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో

S.O.P. No. 64 / 2026

బిట్వీన్:

1)కొసూరి వీరలంకమ్మ,భర్త.లేటు సాంబ మూర్తి, నివాసం:డోర్.నెం.3-29-1,అనంతవరప్పాడు గ్రామం,వట్టిచెరుకూరు(మం), గుంటూరు జిల్లా. 2)కొసూరి శివ కోటేశ్వరరావు, తండ్రి.లేటు సాంబ మూర్తి,నివాసం:డోర్.నెం.13-2-340,వార్డు నెం.13,మాచర్ల,గుంటూరుజిల్లా,3)కొసూరి నాగేశ్వరరావు, తండ్రి.లేటు సాంబ మూర్తి, నివాసం:6వ వార్డు, అనంతవరప్పాడు గ్రామం, వట్టిచెరుకూరు మండలం, గుంటూరు జిల్లా. ....పిటీషనర్లు

మరియు

ది బ్రాంచ్ మేనేజర్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ప్రత్తిపాడుబ్రాంచ్(కోడ్-7084),ప్రత్తిపాడు(గ్రామం &మండలం), గుంటూరు జిల్లా. ...రెస్పాండెంటు

పై నెంబరు యస్.ఓ.పి.లోని పిటీషనర్లు,కొసూరి బాల కృష్ణ మూర్తి గారు జీవించి ఉన్న కాలంలో రెస్పాండెంటు బ్యాంక్ నందు 7 టర్మ్ డిపాజిట్లు పొంది మరణించినందున సదరు టర్మ్ డిపాజిట్లు మొత్తము పిటీషనర్లు పొందుటకు వారసత్వ సర్టిఫికేట్ కొరకు పై నెంబరు పిటీషను దాఖలు చేయగా సదరు పిటీషనులో ఎవరికైనా ఏవిధమైన అభ్యంతరములు వగైరాలు ఉంటే తెలుపుకొనవలసినదిగా కొరుచూ శ్రీ కోర్టు వారు జనరల్ నోటీసు నిమిత్తం ది.21-09-2026నకు వాయిదా వేసినారు.కావున ఆక్షేపణలు ఉన్న వారు వాయిదా రోజు ఉ.గం.10-30ని.లకు పై కోర్టు వారి యెదుట హాజరై మీకు గల అభ్యంతరములు తెలుపుకొనవలెనని తెలియజేయటమైనది. (శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)

వాయిదా తేది:21-09-2026

ఆరణి శ్రీనివాస రావు,పిటీషనర్లు తరపు అడ్వకేట్, 4/2 అరండల్ పేట, గుంటూరు, సెల్: 92915 44093

తెలుగుభాష ఔన్నత్యాన్ని భావితరాలకు చేరుద్దాం

ఆర్‌వీఆర్ జేసీ కళాశాల క్రీడా దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు

మంగళగిరి టౌన్: నృత్యం చేస్తున్న అరవింద మోడల్ స్కూల్ విద్యార్థినులు

గిడుగు రామమూర్తి చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న సుమన్, త్రివిక్రమరావు

న్యూస్‌టుడే బృందం: పరభాషలు నేర్చుకున్నప్పటికీ తెలుగుభాష ఔన్నత్యాన్ని, మాధుర్యాన్ని భావితరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందని సినీనటులు సుమన్ అన్నారు. వడ్డేశ్వరం వద్ద ఉన్న మండలి వెంకటకృష్ణారావు అధికార భాషాసంఘం రాష్ట్ర కార్యాలయంలో తెలుగభాషకు వన్నె తెచ్చిన మహనీయులు గిడుగు రామమూర్తి పంతులు జయంతి పురస్కరించుకుని తెలుగుభాషా దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. గిడుగు రామమూర్తి అలుపెరగని కృషితో తెలుగుభాష సామాన్యులకు సైతం అర్థమయ్యే రీతిలో చేరువైందని కొనియాడారు. సినిమాల్లో, దైనందిన జీవితంలో స్వచ్ఛమైన తెలుగు మాట్లాడటం ద్వారా మన భాషను బతికించుకోవచ్చన్నారు. అధికార భాషా సంఘం అధ్యక్షులు త్రివిక్రమరావు మాట్లాడుతూ పాలన భాషగా, బోధన భాషగా తెలుగును నూరుశాతం అమలు చేసేందుకు ప్రభుత్వం, అధికార భాషాసంఘం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని తెలిపారు. తొలుత గిడుగు రామమూర్తి పంతులు చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. మంగళగిరి, ప్రత్తిపాడు, తాడికొండ నియోజకవర్గాల్లో పలు విద్యాసంస్థలు, కార్యాలయాల్లో తెలుగు భాషా దినోత్సవాన్ని నిర్వహించారు. క్రీడా దినోత్సవాన్ని నిర్వహించారు.

పెదనందిపాడు: తెలుగు తల్లి, ధ్యాన్‌చంద్ చిత్రపటాలకు నివాళి

కొర్నెపాడు జడ్పీ స్కూల్‌లో చిత్రపటాల ఆవిష్కరణ

సెయింట్ మేరీస్ ఉమెన్స్ ఇంజినీరింగ్ కళాశాలలో మాట్లాడుతున్న ప్రొఫెసర్ జోసెఫ్

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

RACPC మంగళగిరి బ్రాంచ్, 1వ అంతస్తు, సిఎ-5, సిఎఫ్‌సి ఏరియా, హోండా షోరూమ్ వెనుక, ఆటోనగర్, మంగళగిరి, గుంటూరు జిల్లా-522503.

స్థిరాస్తి ఇ-వేలం అమ్మకం బహిరంగ ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం నోటీసు.

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) ఈ దిగువ తెలిపిన స్థిరాస్తులు తనఖా/చార్జ్, సెక్యూర్డ్ క్రెడిటార్ వారికి ఉంచబడినవి. సదరు ఆస్తులు అధీకృత అధికారి, భారతీయ స్టేట్ బ్యాంక్ వారిచే లాంఛనాత్మకంగా/భౌతికంగా/నిర్మాణాత్మకంగా స్వాధీనత చేసుకోబడి దిగువ నిర్దేశించబడిన నియమ నిబంధనలకు లోబడి "ఎక్కడ ఉన్నది. అక్కడ అలానే" "ఏది ఉంటే అది అలానే" ప్రాతిపదికన దిగువ తెలిపిన వివరముల ప్రకారం ఇ-వేలం వెబ్ పోర్టల్ https://www.baanknet.com ద్వారా విక్రయించబడతాయి.

ఋణగ్రహీత : 1) శ్రీ అవల అశ్విన్ కుమార్, తండ్రి: ఎ. సుబ్బారావు, సమీప డోర్ నెం.4-425, ఫ్లాట్ నెం.46, రైల్వే ట్రాక్ దగ్గర, నవులూరు గ్రామం, మంగళగిరి మండలం, గుంటూరు జిల్లా, ఆం.ప్ర-522503. మరొక చిరునామా: డోర్ నెం. 32-15/2-56/1, 1వ లైన్, బ్రహ్మారెడ్డినగర్, విశాలాంధ్ర కార్యాలయం ఎదురుగా, చుట్టుగుంట, విజయవాడ అర్బన్, కృష్ణా జిల్లా-520004. మరొక చిరునామా: డోర్ నెం. 32-13-53/80, దాసరి రమణనగర్, మొఘల్రాజపురం, విజయవాడ, కృష్ణా జిల్లా-520004. 2) M/s. క్రూయిజ్ షిప్స్ క్యాటరింగ్ & సర్వీసెస్ ఇంటర్నేషనల్స్, ప్రొప్రయిటర్: శ్రీ అవల అశ్విన్‌కుమార్, తండ్రి: ఎ. సుబ్బారావు, కోహినూర్ సిటీ టవర్స్-2, ఫ్లోర్ నెం. 5, LBS మార్గ్ ఆఫ్, కిరల్ రోడ్, ముంబై-400070.

ఆస్తి యొక్క యజమాని పేరు : శ్రీ అవల అశ్విన్ కుమార్, తండ్రి: ఎ. సుబ్బారావు

బకాయి మొత్తం : 1) తేది.24.08.2026 నాటికి HTL రూ.30,91,080/- (అక్షరాల ముప్పై లక్షల తొంబై ఒక వేల ఎనభై రూపాయలు మాత్రమే). తేది.24.08.2026 నాటికి 2) రియాలిటీ రూ.9,39,716/- (అక్షరాల తొమ్మిది లక్షల ముప్పై తొమ్మిది వేల ఏడు వందల పదహారు రూపాయలు మాత్రమే). 3) తేది.24.08.2026 నాటికి 3) సురక్ష రూ.56,864/- (అక్షరాల యాభై ఆరు వేల ఎనిమిది వందల అరవై నాలుగు రూపాయలు మాత్రమే) + ప్లస్ పైన పేర్కొన్న మొత్తం పై కాంట్రాక్టువల్ రేటు ప్రకారం వడ్డీ మరియు ఇతర ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు మొ॥వితో కలిపి చెల్లించవలెను.

స్థిరాస్తి వివరములు

గుంటూరు జిల్లా, మంగళగిరి సబ్ జిల్లా, మంగళగిరి మండలం, నవులూరు గ్రామం & గ్రామ పంచాయతీ ఏరియా పరిధి, నవులూరు గ్రామ సర్వే నెం. డి.నెం. 795/1, సమీప డోర్ నెం.4-425, ఫ్లాట్ నెం. 46 దక్షిణ వైపున పడమర స్థలం వైపు భాగం 73.60 చ॥గ॥లు లేదా 61.53 చ॥మీ॥ల విస్తీర్ణంలో ఖాళీ ఇంటి స్థలంలో నిర్మించిన ఆర్‌సిసి బిల్డింగ్ రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 12765/2019, తేది 22.08.2019 ప్రకారం ఈ ఆస్తి శ్రీ అవల అశ్విన్ కుమార్, తండ్రి: ఎ. సుబ్బారావుగారికి చెందినది. హద్దులు: తూర్పు: ఓలేటి శ్రీ లక్ష్మిగారికి చెందిన స్థలం - 22.60 అ॥లు, దక్షిణం: 22 అ॥లు వెడల్పు బజార్ - 29.4 ½ అ॥లు, పడమర: ఫ్లాట్ నెం. 40కి చెందిన స్థలం - 22.0 అ॥లు, ఉత్తరం: పుట్టా మధుసూదనరావు గారికి చెందిన స్థలం - 29.4 ½ అ॥లు.

రిజర్వు ధర : రూ. 21,22,200/- ధరావత్తు : రూ. 2,12,220/-

బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

ఇ-వేలం తేది సమయం: 08.10.2026 ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు (5 నిమిషాల చొప్పున అపరిమిత పొడిగింపుతో)

ఆస్తి తనిఖీ తేది : 07.10.2026 వరకు ఉ॥ 10.00 గం॥ నుండి సా॥ 4.00 గం॥ల వరకు ముందస్తు అపాయింట్‌మెంట్‌తో

EMD మరియు KYC పత్రాలు మరియు రుజువులను సమర్పించాల్సిన తేది & సమయం: తేది : 08.10.2026 న లేదా అంతకు ముందు ఉదయం 11.00 గం॥ల లోపు

ఇ.ఎం.డి (ధరావత్తు) సొమ్మును నెఫ్ట్ / ఆర్ టి జియస్ ద్వారా ఇఎమ్ అకౌంట్ ఈ-ఆక్షన్ అకౌంట్ పేరున, ఖాతా నెం.42341799750, IFSC Code: SBIN0064127 నకు జమచేయవలెను.

అమ్మకం బ్యాంకు వారి నియమ నిబంధనలకు లోబడి జరుపబడును. తమ బిడ్లు దాఖలు చేయుటకు మరియు ఇ-వేలములో పాల్గొనుటకు ముందుగా M/s PSB Alliance, https://www.baanknet.com వారి వెబ్ పోర్టల్ www.sbi.co.in/web/sbi-in-the-news/auction-notices మరియు హెల్ప్ లైన్ నెం.8291220220, హెల్ప్ లైన్ ఇ-మెయిల్ ఐడి: support.baanknet@psballiance.com మరియు ఇ-వేలము నియమ, నిబంధనలు పూర్తి వివరములు పరిశీలించవలసినదిగా బిడ్డర్లను కోరడమైనది.

ఆసక్తి గల బిడ్డర్లు ఆస్తికి సంబంధించిన వివరాలకు చీఫ్ మేనేజర్, మొబైల్: 89217 68455, ఇ-మెయిల్ ఐడి: sbi.64127@sbi.co.in (లేదా) M/s శ్రీ విజయ మార్కెటింగ్ రికవరీ ఏజన్సీ, బ్రాంచ్ ఆఫీస్, గుంటూరు, సెల్ నెం.93475 44565 మరియు హెడ్ ఆఫీస్, గుంటూరు, సెల్ నెం : 9603061724, ఇ-మెయిల్ ఐడి: srikanthdharmaraju@gmail.com వారిని సోమవారం నుండి శనివారం వరకు పనిదినములలో సంప్రదించవచ్చును.

తేది : 25.08.2026, ప్రదేశం : మంగళగిరి సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

బహిరంగ ప్రకటన

నా క్లయింటు గుంటూరు జిల్లా, మంగళగిరి మండలం, పాత మంగళగిరి, డిపోరోడ్డు దగ్గర, నెం.11-75రు కాపురస్తుడు (లేటు) ఘన్‌సైదా గారి కుమారుడు షేక్ బాజీ గారి సంజాయిషీ పొంది యావన్మందికి ఈ బహిరంగ ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా...!

నా క్లయింటు దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని షేక్ బదురుద్దీన్ గారి కుమారుడు షేక్ ఖలీల్ గారి నుండి కొనుగోలు చేయుటకు మూజువాణి విక్రయ ఒప్పందము చేసుకొనియున్నారు. సదరు షేక్ ఖలీల్ గారికి షెడ్యూలు దాఖలా ఆస్తి విక్రయ ద.నెం.4590/2021 తేది.01-07-2021 యస్.ఆర్.ఒ. మంగళగిరి ద్వారా రిజిస్టర్ పొందియున్నారు. సదరు ఆస్తికి లింకు దస్తావేజులు విక్రయ ద.నెంలు. 1) 8441/2014 తేది.26-09-2014, యస్.ఆర్.ఒ. పెదకాకాని, 2) 999/1998 తేదీ.12-05-1998, యస్.ఆర్.ఒ. పెదకాకాని, 3) 468/1962 తేది.28-03-1962 యస్.ఆర్.ఒ. మంగళగిరి అయివున్నవి.

మొదటగా షెడ్యూల్ ఆస్తి బుల్లా బుచ్చియ్య గారు విక్రయ ద.నెం. 468/1962 ద్వారా కొనుగోలు చేసియున్నారు. తదుపరి సదరు బుచ్చియ్య మరియు వారి భార్య గార్లు ఇంటస్టేట్‌గా మరణించియున్నారు, సదరు బుచ్చియ్య గారి తల్లిగారు బుచ్చియ్య గారి కన్నా ముందే ఇంటస్టేట్‌గా మరణించియున్నారు. పైవారి అందరి మరణ మరియు కుటుంబసభ్యుల ధృవీకరణ పత్రములు సంబంధిత అధికారుల నుండి తీసుకొనియుండలేదు. సదరు బుచ్చియ్య గారికి పెదసాంబయ్య, చినసాంబయ్య అను ఇద్దరు మగ సంతానము మాత్రమే కలరు. తదుపరి సదరు చినసాంబయ్య మరియు వారి భార్య గార్లు ఇంటస్టేట్‌గా మరణించియున్నారు. వారి మరణ మరియు కుటుంబసభ్యుల ధృవీకరణ పత్రములు సంబంధిత అధికారుల నుండి తీసుకొనియుండలేదు. సదరు బుచ్చియ్య గారి కుటుంబసభ్యులు 1) పెదసాంబయ్య(కుమారుడు), 2) వసంతరావు(మనుమడు), 3) సూతక్కి సామ్రాజ్యం(మనుమరాలు), మాత్రమే అయివున్నారు. తదుపరి వారు సదరు ఆస్తిని తిరుమల మురళి గారికి విక్రయ ద.నెం.999/1998 ద్వారా విక్రయించియున్నారు. మరియు వారు లింకు దస్తావేజు అయిన విక్రయ ద.నెం.468/1962ని మురళి గారికి ఇచ్చియుండలేదు కావున సదరు దస్తావేజు తదుపరి కొనుగోలుదారులకు ఇచ్చియుండలేదు. తదుపరి మురళి గారు సదరు ఆస్తిని ముస్నంగి దావీదు గారికి విక్రయ ద.నెం.8441/2014 ద్వారా విక్రయించియున్నారు. తదుపరి దావీదు గారు సదరు ఆస్తిని షేక్ ఖలీల్ గారికి విక్రయ ద.నెం.4590/2021 ద్వారా విక్రయించియున్నారు. ఆవిధముగా షెడ్యూల్ ఆస్తి షేక్ ఖలీల్ గారి సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములలో వున్నదని, పై తెలిపిన వారు తప్ప ఆస్తికి వేరే వారసులు లేరు అని, సదరు లింకు విక్రయ ద.నెం.468/1962ను ఏవిధంగాను దుర్వినియోగం చేయలేదు అని, సదరు ఆస్తి నిర్వివాద ఆస్తి అని, సదరు విషయములు వాస్తవములని నా క్లయింటును నమ్మించియున్నారు.

సదరు విషయములు నమ్మి నా క్లయింటు షెడ్యూల్ ఆస్తిని కొనుగోలు చేసి ఏదయినా నేషనలైజ్‌డ్ బ్యాంక్, ప్రైవేట్ బ్యాంక్, ఇతర ఋణసంస్థల నుండి గాని, వ్యక్తుల నుండి గాని ఋణమును పొందగోరు చున్నారు. సదరు ఆస్తి విక్రయం, తనఖా, అన్యాక్రాంతములు పైన ఎవరికైనా ఎటువంటి అభ్యంతరములు వున్ననూ ఈ బహిరంగ ప్రకటన తేదీ నుంచి వారం రోజులలోగా నాకు లిఖితపూర్వకంగా తెలియజేయవలెను. తదుపరి క్లయిములు నా క్లయింటును గానీ, సదరు ఋణదాతలైన నేషనలైజ్‌డ్ బ్యాంక్, కార్పొరేట్/ప్రైవేట్ బ్యాంక్, ఇతర ఋణసంస్థలనుగానీ, వ్యక్తులనుగానీ బైండు చేయజాలవు.

షెడ్యూలు

గుంటూరు జిల్లా, పెదకాకాని సబ్. డి. యిలాకా, మంగళగిరి మండలం, కాజ గ్రామ పంచాయితీ ఏరియాలో చేరిన కాజ గ్రామం తాలూకు డి.నెం.306, కాజ గ్రామం 9వ బ్లాకు, డోర్ నెం.9-51రుకు సమీపమునగల ప్లాట్ నెం.13కు, చ.గ. 200ల ఖాళీ నివేశన స్థలమునకు హద్దులు:- తూర్పు: ప్లాటు నెం.2రు స్థలము హద్దు అ.40.0లు, దక్షిణం: ప్లాటు నెం.12రు స్థలము హద్దు అ.45.0లు, పడమర: అ.33లు వెడల్పు గల జాయింట్ రోడ్డు హద్దు అ.40.0లు, ఉత్తరం: ప్లాటు నెం.14రు స్థలము హద్దు అ.45.0లు.

మంగళగిరి వాకా రామగోపాల్ గౌడ్, న్యాయవాది,

ది.30-08-2026 డోర్ నెం. 1-443, కొత్తపేట, మంగళగిరి, సెల్: 9848116475

రైలు ఢీకొని వ్యక్తి మృతి

చిలువూరు(దుగ్గిరాల), న్యూస్‌టుడే: చిలువూరు వద్ద రైలు ఢీకొని గుర్తు తెలియని పురుషుడు మృతి చెందినట్లు జీఆర్పీ తెనాలి ఎస్సై ఎల్ సరస్వతి శనివారం తెలిపారు. 50 నుంచి 60 ఏళ్ల మధ్య వయసు ఉంటుందని చెప్పారు. ఆచూకీ తెలిసిన వారు తమకు తెలియజేయాలన్నారు.

గంజాయి స్వాధీనం

తాడేపల్లి, న్యూస్‌టుడే: తాడేపల్లిలో గంజాయి తరలిస్తున్న యువకుడిని సీసీ పక్కీలో పోలీసులు పట్టుకున్నారు. విజయవాడకు చెందిన ఓ యువకుడు గంజాయి విక్రయించేందుకు వస్తుండగా ముందుగా వచ్చిన సమాచారంతో పోలీసులు అతన్ని గుర్తించారు. పోలీసు రాకను గమనించిన అతను వారి నుంచి తప్పించుకునేందుకు పారిపోవడం ప్రారంభించారు. పోలీసులు వెంటపడ్డారు. దాదాపుగా అర్ధగంటపాటు వెంటాడిన అనంతరం అతడిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. వంద గ్రాములకు పైగా గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది. కుంచనపల్లికి చెందిన ఓవ్యక్తి నుంచి గంజాయి కొనుగోలు చేసినట్లు పోలీసు విచారణలో గుర్తించారు. గంజాయి వినియోగిస్తున్న మరో నలుగురిని గుర్తించిన పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు.

జూదరుల అరెస్టు

తాడేపల్లి, న్యూస్‌టుడే: పెనుమాక కొండ ప్రాంతంలో జూదం ఆడుతున్న 11 మందిని అదుపులోకి తీసుకున్నట్లు తాడేపల్లి పోలీసులు శనివారం తెలిపారు. వారి నుంచి రూ.7700 నగదు, 7 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.

సేంద్రియ సాగుతో అనర్థాలను నివారించవచ్చు

రైతుకు ధ్రువపత్రం అందజేస్తున్న రాజకుమారి, వేదికపై యడ్లపల్లి వెంకటేశ్వరరావు

కొర్నెపాడు (వట్టిచెరుకూరు), న్యూస్‌టుడే: రసాయన వ్యవసాయంతో వచ్చే అనర్థాలను సేంద్రియ సాగుతో నివారించవచ్చని జిల్లా ప్రాజెక్టు మేనేజర్ రాజకుమారి సూచించారు. కొర్నెపాడు రైతునేస్తం ఫౌండేషన్‌లో సేంద్రియ పంటల సాగు, ఉత్పత్తులకు విలువల జోడింపుపై నాబార్డు ఆధ్వర్యంలో మూడు రోజుల శిక్షణ ముగింపు సమావేశంలో శనివారం మాట్లాడారు. పశువైద్యులు రాంబాబు మాట్లాడుతూ రైతులు పంటలతోపాటు పశుపోషణతో అదనంగా ఆదాయం పొందవచ్చన్నారు. మార్కెట్‌లో నాణ్యమైన పుట్టగొడుగుల పెంపకం యువతకు ఉపాధి ఇస్తుందని పుట్టగొడుగుల పెంపకందారు జ్యోతి వివరించారు. సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులకు విలువల పెంపును రైతునేస్తం ఫౌండేషన్ ఛైర్మన్ యడ్లపల్లి వెంకటేశ్వరరావు వివరించారు. రైతులకు చిరుధాన్యాల సాగు పుస్తకాలను ఉచితంగా అందించారు. శిక్షణలో పాల్గొన్న రైతులకు ధ్రువీకరణ పత్రాల్ని అందించారు. రైతు ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనే లక్ష్యం

ఎంపికైన వారికి ధ్రువపత్రాన్ని అందజేస్తున్న సంజీవరావు, సమతావాణి

తాడికొండ, న్యూస్‌టుడే: నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి కొండా సంజీవరావు తెలిపారు. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో తాడికొండ మండల పరిషత్ కార్యాలయంలో శనివారం మెగా జాబ్ మేళా జరిగింది. కార్యక్రమంలో సంజీవరావు మాట్లాడుతూ నిరుద్యోగ యువత ఉద్యోగ మేళాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎంపీడీవో సమతావాణి మాట్లాడారు. మేళాకు 154 మంది నిరుద్యోగులు హాజరయ్యారు. తొలుత వారి విద్యా ధ్రువీకరణపత్రాలను పరిశీలించారు. అనంతరం సంస్థల ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహించారు. 32 మంది అభ్యర్థులను ఎంపిక చేశారు.

నారాయణ గురూజీ జయంతి వేడుకలు

గురూజీ చిత్రపటానికి పూలమాల వేసిన శంకరరావు తదితరులు

మంగళగిరి: మానవులందరిదీ ఒకే కులం, ఒకే మతం, ఒక్కరే దేవుడు అంటూ మానవత్వంతో నిండిన సద్ధర్మాన్ని బోధించిన మహాసంఘ సంస్కర్త, ఆధ్యాత్మిక గురువు నారాయణ అని ఏపీ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు అన్నారు. మంగళగిరిలోని సంఘం రాష్ట్ర కార్యాలయంలో గురూజీ జయంతి వేడుకలను శనివారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేశారు. సంఘం యువజన రాష్ట్ర అధ్యక్షులు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

స్త్రీ విద్య సమాజ వికాసానికి పునాది

తాడేపల్లి, న్యూస్‌టుడే: చిర్రావూరులో కేఎల్‌యూ ఉమెన్ డెవలప్‌మెంట్‌సెల్ ఆధ్వర్యాన జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మహిళా సమానత్వ దినోత్సవ చైతన్య ర్యాలీ శనివారం నిర్వహించారు. స్త్రీవిద్య సమాజ వికాసానికి పునాది అని, మహిళలకు సమానహక్కులు, అవకాశాలు కల్పించినప్పుడే సంపూర్ణమైన అభివృద్ధి సాధ్యపడుతుందని మానసిక వైద్య నిపుణులు శంకరి అన్నారు. పలువురు ఆచార్యులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణానికి భూమిపూజ

తాడేపల్లి: తాడేపల్లి కేఎల్‌రావు కాలనీలో మంత్రి నారాలోకేశ్ చొరవతో రూ.64 లక్షలతో నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు తెదేపా పట్టణ అధ్యక్షుడు వల్లభనేని వెంకట్రావు శనివారం భూమి పూజ చేశారు. ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధిపై మంత్రి లోకేశ్ ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు.

(c) eenadu

గుంటూరు తూర్పు

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
94406 38515, 80085 73097

స్పందన: గాంధీనగర్ రెండోలైన్‌లో చెత్తకుప్పల్ని కొన్ని రోజులుగా తీయకపోవడంతో వీధి అపరిశుభ్రంగా మారిందని స్థానికుడు మస్తాన్‌వలీ ఫిర్యాదు చేశారు. సమస్యను శానిటరీ సూపర్‌వైజర్ అయూబ్‌ఖాన్ దృష్టికి తీసుకెళ్లగా చెత్తకుప్పలు తొలగించారు.

★ ఆనందపేట ప్రధాన రహదారి డ్రెయిన్‌లో పూడికలు చేరి మురుగు పారుదలకు ఆటంకం ఏర్పడిందని స్థానికుడు సుధీర్ బాబు తెలిపారు. సమస్యను ప్రజారోగ్య విభాగం అధికారులకు తెలియజేయగా కాలువలో పూడికలు తీయించారు.

- న్యూస్‌టుడే, నగరపాలకసంస్థ

స్పందించి.. పిచ్చిమొక్కలు తొలగించి

నెహ్రూనగర్: ఎల్బీ నగర్‌లో ఇళ్ల మధ్య ఖాళీ స్థలంలో పిచ్చి మొక్కలు దట్టంగా పెరగడం వల్ల స్థానికుల ఇబ్బందులపై 'ఈనాడు'లో ఈనెల 29న 'పిచ్చి మొక్కలతో సమస్యలు' శీర్షికతో వార్త ప్రచురితమైంది. స్పందించిన అధికారులు పిచ్చిమొక్కలు తొలగించి, శుభ్రం చేయించడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

ఎన్టీఆర్ రైతుబజారులో ధరలు నిన్నటివి.. (కిలో రూపాయల్లో) టమాట 24, వంగ 25, బెండ 15, పచ్చిమిర్చి 33, కాకర 35, బీర 32, క్యారెట్ 56, క్యాబేజీ 27, దొండ 24, బంగాళదుంప 23, ఉల్లి 46, గోరుచిక్కుళ్లు 28, దోస 15, పొట్ల 12, చామ 34, గోంగూర 8, తోటకూర 10, చుక్కకూర 10, మెంతికూర 5, కొత్తిమీర 25, బీట్‌రూట్ 42, కీర 54, క్యాప్సికం 55, అల్లం 175, ఫ్రెంచి బీన్స్ 104, సొర 10, అరటి 8. -న్యూస్‌టుడే, పట్నంబజారు

మాజీ ఎమ్మెల్యే బెయిల్‌పై విడుదల

నెల్లూరు(జీవీ నగర్), న్యూస్‌టుడే: నెల్లూరు జిల్లా కేంద్ర కారాగారంలో రిమాండ్‌లో ఉన్న గుంటూరు తూర్పు వైకాపా మాజీ ఎమ్మెల్యే ముస్తఫా శనివారం బెయిల్‌పై విడుదల అయ్యారు. ఈ సందర్భంగా కారాగారం వద్ద వైకాపా శ్రేణులు చేరుకుని ఆయనను కలిశారు.

ఒక్కో విద్యార్థి ఒక్క మొక్కైనా పెంచాలి

గుంటూరు సాంస్కృతికం: విద్యార్థులు ఒక్కొక్కరు కనీసం ఒక మొక్కనైనా నాటి.. వారికి ఇష్టమైన వారి పేరు పెట్టి పెంచటం అలవాటు చేసుకోవాలని రోటరీ జిల్లా 3150 గవర్నర్ [illegible] పిలుపునిచ్చారు. రోటరీ క్లబ్ ఆఫ్ [illegible] ఆధ్వర్యంలో లక్ష విత్తన బంతుల (సీడ్ బాల్స్) మహా తయారీ కార్యక్రమం గుంటూరు చిన్మయ విద్యాలయంలో శనివారం నిర్వహించారు. ఆయన ముఖ్యఅతిథిగా ప్రసంగించారు. విత్తన బంతుల తయారీలో ప్రొఫెసర్ ఎంవీఎస్ కోటేశ్వరరావు మెమోరియల్ స్కూల్, చిన్మయ విద్యాలయం, నెక్స్ట్ ఇంటర్నేషనల్ స్కూల్, చేబ్రోలు మహాలక్ష్మి పుల్లయ్య మున్సిపల్ హైస్కూల్ విద్యార్థులు, అభ్యుదయ మహిళా కళాశాల విద్యార్థినులు 350 మందికి పైగా పాల్గొన్నారు.

స్వచ్ఛ ఆటోనగర్ మాటలకే పరిమితమా..?

ఎక్కడ చూసినా వ్యర్థాలు ✪ పట్టించుకోని అధికారులు

ఆటోనగర్, న్యూస్‌టుడే

ఆటోనగర్‌లోని వాహన వ్యర్థాలు కాలుష్యానికి కారకాలుగా మారుతున్నాయి. స్థానిక పరిశ్రమలు, పాతవాహనాలు తుక్కుచేసే దుకాణాల నుంచి వివిధ రూపాల్లో రోజూ టన్నుల కొద్దీ ప్లాస్టిక్, ఇతర వ్యర్థాలు వెలువడుతున్నాయి. ఎప్పటికప్పుడు తొలగించకపోవడంతో వ్యర్థాలు కుప్పలుగా పేరుకుపోతున్నాయి. ఎన్నేళ్లైనా పరిస్థితిలో మార్పు రావడం లేదు. ఇలా అధికారులు పట్టించుకోకపోవడం గమనార్హం. దూర ప్రాంతాల నుంచి వచ్చిన వారు కాసేపు నిల్చోవడానికి చెట్టు కూడా లేకపోవడం గమనార్హం. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

ఫేజ్-4లోని ఏపీఐఐసీ స్థలంలో ఇలా..

రూ.లక్షలు వెచ్చిస్తున్నా..

ఆటోనగర్‌ని శుభ్రంగా ఉంచేందుకు ఏటా పారిశుద్ధ్య నిర్వహణకు రూ.లక్షలు ఖర్చు చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో మాత్రం దానికి భిన్నంగా ఉంది. టెండర్ ద్వారా పారిశుద్ధ్య నిర్వహణను చేజిక్కించుకున్న వారు లోపాలకు పాల్పడడం వల్లే దీనికి కారణమన్న ఆరోపణలున్నాయి. స్వచ్ఛ ఆటోనగర్‌గా మారుస్తామని ఏపీఐఐసీ అధికారులు, ప్రజాప్రతినిధులు చెప్పిన మాటలు ఆచరణకు నోచుకోవడం లేదు. రాజధానికి కూతవేటు దూరంలో ఈ ప్రాంతంలో భవనాలు వెలుస్తున్నాయిగానీ శుభ్రత కరవైంది.

వంద అడుగుల రోడ్డులో చెత్తతో నిండిన కాలువ

కాలుష్యవాడగా..

డ్రైనేజీకి పక్కన సర్వీసు రోడ్డు 'ఫేజ్-4'లోని ఏపీఐఐసీ స్థలంలో పడేసే వ్యర్థాలు కాలుష్యం పెరగడంతో ఆటోనగర్ కాలుష్యవాడగా మారుతోంది. కాలుష్య నియంత్రణ మండలికి సంబంధించిన అధికారులు కనీసం కన్నెత్తి చూడడం లేదు. ఈ వ్యర్థాల నుంచి వచ్చే పొగ కారణంగా అనారోగ్య సమస్యలు వస్తున్నట్లు స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సెప్టెంబరు 3న చలో విజయవాడ

గోడపత్రికతో యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు

నగరపాలకసంస్థ(గుంటూరు), న్యూస్‌టుడే: ఇన్‌సర్వీసు ఉపాధ్యాయులకు టెట్ అవసరం లేకుండా సవరణపై విద్యాశాఖ మంత్రి జోక్యం చేసుకోవాలని, సెప్టెంబరు 3న చలో విజయవాడ కార్యక్రమాన్ని [illegible] యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.వెంకటేశ్వర్లు కోరారు. శనివారం బ్రాడీపేట జిల్లా యూటీఎఫ్ కార్యాలయంలో ఈ మేరకు గోడపత్రికను ఆవిష్కరించారు. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 2010 కంటే ముందు నియామకమైన ఉపాధ్యాయులంతా టెట్ అర్హత సాధించాలని సుప్రీంకోర్టు తీర్పుతో తీవ్ర మానసిక ఆందోళనతో ఉన్నారని పేర్కొన్నారు. [illegible] ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు యు.రాజశేఖరరావు, [illegible], జిల్లా సహాధ్యక్షుడు జి.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

సర్ ప్రక్రియలో 1,09,519 నోటీసుల పరిష్కారం

జిల్లా పరిషత్తు, న్యూస్‌టుడే: ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)లో ఓటర్లకు జిల్లావ్యాప్తంగా యంత్రాంగం జారీ చేసిన నోటీసుల్లో 1,09,519 పరిష్కరించారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో 30,013 నోటీసులు జారీ చేయగా.. పరిష్కారమైనవి 25,578. తూర్పు నియోజకవర్గంలో 32,768 నోటీసులు జారీ చేయగా 24,312 పరిష్కరించారు.

ఒప్పంద పారామెడికల్ సిబ్బందిని క్రమబద్ధీకరించాలి

నిరసన తెలుపుతున్న పారామెడికల్ సిబ్బంది

గుంటూరు వైద్యం, న్యూస్‌టుడే: వైద్య ఆరోగ్యశాఖలో ఏళ్ల తరబడి ఒప్పంద పద్ధతిలో పని చేస్తున్న పారామెడికల్ సిబ్బంది న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే నెరవేర్చాలని ఒప్పంద ఎంప్లాయీస్ జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) నాయకులు డిమాండ్ చేశారు. జేఏసీ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా శనివారం భోజన విరామ సమయంలో గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాల ఎదుట ఉద్యోగులు మానవహారంగా ఏర్పడి నిరసన ప్రదర్శనతో నినాదాలు చేశారు. జేఏసీ ప్రతినిధులు మాట్లాడుతూ.. అర్హులైన ఒప్పంద ఉద్యోగులందరినీ ఎలాంటి నిబంధనలు లేకుండా తక్షణమే క్రమబద్ధీకరించాలని, అప్పటి వరకు వందశాతం గ్రాస్ జీతం చెల్లించాలని డిమాండ్ చేశారు. విధి నిర్వహణలో మృతి చెందిన ఉద్యోగి కుటుంబానికి రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని, సిబ్బంది అందరికీ ఈపీఎఫ్ సౌకర్యం కల్పించాలని కోరారు. ప్రభుత్వం సమస్యను పరిష్కరించకపోతే సెప్టెంబరు 8 నుంచి విధులు బహిష్కరించి రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెబాట పడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో రేడియోథెరపీ, రేడియాలజీ టెక్నీషియన్లు తదితరులు పాల్గొన్నారు.

దళిత క్రైస్తవులకు పార్లమెంట్‌లో చట్టబద్ధత కల్పించాలి

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా ఇచ్చి పార్లమెంట్‌లో చట్టబద్ధత కల్పించాలని దళిత క్రిస్టియన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిటీ జిల్లా సమన్వయకర్త చిన్నం డేవిడ్ విలియమ్స్ కోరారు. శనివారం అమరావతి రోడ్డులోని మదర్ థెరెసా భవనంలో నిర్వహించిన దళిత క్రైస్తవుల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడారు. కార్యక్రమంలో ఆల్ ఇండియా దళిత క్రిస్టియన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షుడు, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ తదితరులు పాల్గొన్నారు.

రోజూ 150 వీధి కుక్కలకు ఏబీసీ చేసేలా చర్యలు

సిబ్బందితో మాట్లాడుతున్న కమిషనర్ మయూర్ అశోక్

నగరపాలకసంస్థ (గుంటూరు), న్యూస్‌టుడే: నగరంలో వీధి కుక్కల సమస్య ఎక్కువగా ఉన్నందున.. రోజువారీ 150 శునకాలకు యానిమల్ బర్త్‌కంట్రోల్ (ఏబీసీ) ఆపరేషన్లు చేసేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ మయూర్ అశోక్ అధికారులను ఆదేశించారు. శనివారం పొన్నూరురోడ్డులోని ఏబీసీ సెంటర్ తనిఖీ చేసి, వీధి కుక్కలకు అందిస్తున్న వైద్యసేవలు, శస్త్రచికిత్సల నిర్వహణ, ఆపరేషన్ థియేటర్ పరిశుభ్రత, మౌలిక సదుపాయాలు పరిశీలించారు. కమిషనర్ మాట్లాడుతూ.. శునకాలకు నిర్వహిస్తున్న శస్త్రచికిత్సలు, యాంటీ రేబిస్ టీకాల ప్రక్రియ వేగవంతం చేయాలని సూచించారు. శస్త్రచికిత్సల సంఖ్య మాత్రమే ప్రామాణికం కాదని, నిబంధనలు పక్కాగా అమలు చేయాలన్నారు. పూర్తిస్థాయిలో కోలుకున్న తర్వాతే వాటిని పట్టుకున్న ప్రాంతాల్లో వదిలిపెట్టాలని సూచించారు. ఏబీసీ కేంద్రం అదనపు నిర్మాణాలను వేగంగా పూర్తి చేయాలని చెప్పారు. జంతు ప్రేమికులు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు వస్తే వారికి నిర్వహణ బాధ్యతలు కేటాయించడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. అనంతరం కేవీపీ కాలనీ ప్రధానరోడ్డులో జీఎంసీ నుంచి ముందస్తు అనుమతిలేకుండా రహదారి తవ్వి కేబులింగ్ చేస్తున్న ఏజన్సీ ప్రతినిధులపై ఆగ్రహం వ్యక్తంచేశారు. వెంటనే నోటీసులు ఇచ్చి రహదారి పునర్నిర్మాణం చేసేలా డీఈఈ, ఏఈలు పర్యవేక్షించాలన్నారు. పర్యటనలో డీసీ బి.శ్రీనివాసరావు, ఎస్ఈ సుందర్రామిరెడ్డి, ఏసీపీ జకీరా, వీఏఎస్ డాక్టర్ నాగేశ్వరరావు, ఎస్ఎస్ అయూబ్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ బూత్‌ల వద్ద ప్రత్యేక శిబిరాలు

నగరపాలకసంస్థ: కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈనెల 30న బూత్ స్థాయిలో ప్రత్యేక శిబిరం నిర్వహించనున్నట్లు కమిషనర్ మయూర్ అశోక్ ఓ ప్రకటనలో తెలిపారు. బూత్‌స్థాయి అధికారులు ముసాయిదా ఓటర్ల జాబితాతోపాటు ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. ప్రజలు తమ ఓటు వివరాలను ముసాయిదా ఓటర్ల జాబితాలో తప్పనిసరిగా పరిశీలించుకోవాలని సూచించారు. ఓటర్ జాబితాలో కొత్తగా పేరు నమోదు, పేరు, ఇతర వివరాల్లో మార్పులు- చేర్పులు, సవరణలు చేసుకోవాలనుకునేవారు బీఎల్‌వోలను సంప్రదించవచ్చన్నారు. ఓటర్ జాబితాపై ఏవైనా అభ్యంతరాలు ఉన్నవారు సంబంధిత పోలింగ్ కేంద్రంలో తమ దరఖాస్తు అందించవచ్చని తెలిపారు.

నేత్రదాన ఉద్యమంలో పాల్గొనాలని పిలుపు

పోస్టర్లను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ సాయికాంత్ వర్మ

జిల్లాపరిషత్తు (గుంటూరు), న్యూస్‌టుడే: నేత్రదానం ఉద్యమంలో పాల్గొనాలని జిల్లా కలెక్టర్ సి.ఎం.సాయికాంత్ వర్మ పిలుపునిచ్చారు. జాతీయ నేత్రదాన పక్షోత్సవాల్లో భాగంగా శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆయన పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. నేత్రదానం గురించి ప్రతి వీధి, ఊరిలో ప్రచారం చేయాలని సూచించారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌వో కె.విజయలక్ష్మి, జిల్లా ఆస్పత్రుల సమన్వయ అధికారి బీవీ రంగారావు, అంధత్వ నివారణ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

రాజ్యాధికారమే లక్ష్యం

మాట్లాడుతున్న వడ్డెర సంఘం అధ్యక్షుడు తురకా రామారావు

జిల్లాపరిషత్తు (గుంటూరు), న్యూస్‌టుడే: వడ్డెర సంఘం నాయకులు రాజ్యాధికారమే లక్ష్యంగా పని చేయాలని ఆ సంఘం అధ్యక్షుడు తురకా రామారావు పేర్కొన్నారు. బ్రాడీపేటలోని సంఘం కార్యాలయంలో శనివారం సమావేశం జరిగింది. రామారావు మాట్లాడుతూ.. వడ్డెర్లను ఓటు బ్యాంకుగానే చూస్తున్నారని విమర్శించారు. తమకు ప్రాధాన్యత ఇవ్వకపోతే రాష్ట్రంలోని వడ్డెర సంఘాలతో కలిసి భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని పేర్కొన్నారు. సమావేశంలో సాధికారిక శాఖ దక్షిణ భారత సంచార జాతుల డైరెక్టర్ తురకా నరసింహం, పారిశ్రామికవేత్త తురకా హనుమంతరావు, నాయకులు పల్లపు కృష్ణ, తన్నీరు సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా విద్యుత్తు తీగలు

చేనేతకాలనీకి వెళ్లే మార్గంలో రామమందిరం సమీపంలో విద్యుత్తు తీగలు కిందకు వేలాడడంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ఓ భారీ వాహనం ఇటువైపు రావడమే ఇందుకు కారణమని తెలిపారు. గాలుల తీవ్రతకు తీగలు చెట్టు కొమ్మలకు తగులుతున్నాయని, ఎటువంటి ప్రమాదం జరగ్గ ముందే అధికారులు సమస్య పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

-న్యూస్‌టుడే, నెహ్రూనగర్

రోడ్డుపై ఇలా.. నడిచేదెలా?

కొత్తపేట నుంచి గణేశ్వరరావు వీధికి వెళ్లే మార్గంలో నడకదారి ఆక్రమణకు గురైంది. కార్లు, ఆటోలతోపాటు పలువురు వ్యాపారులు తమ వాహనాలు, సామగ్రి పెట్టడం పాదచారులకు ఇబ్బందిగా మారింది. రద్దీగా వేళ ప్రధానంగా వృద్ధులు, చిన్నారులు, విద్యార్థులు నడిచి వెళ్లడం కష్టమవుతోంది. -న్యూస్‌టుడే, గుంటూరు నేరవార్తలు

జీబ్రా లైన్లు ఏర్పాటు చేయరూ..

ఎన్టీఆర్ ఐలాండ్ సెంటర్‌లో కొన్నాళ్లుగా జీబ్రా లైన్లు లేవు. ట్రాఫిక్ పోలీసు స్టేషన్, రైతుబజారు, బి.ఆర్.స్టేడియం ఉన్న ఈ ప్రాంతంలో రద్దీ ఎక్కువ. పాదచారులు రోడ్డు దాటుతూ ప్రమాదాల బారిన పడుతున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి జీబ్రా లైన్లు ఏర్పాటు చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

-న్యూస్‌టుడే, పట్నంబజారు

రహదారి విస్తరించరు.. స్తంభాలు తొలగించరు

గుంటూరు నగరం, న్యూస్‌టుడే

రోడ్డు మధ్యలో విద్యుత్తు స్తంభాలు

తూర్పు నియోజకవర్గంలోని సుద్దపల్లి డొంక రోడ్డు పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉంది. 2015లో ఈ రోడ్డు అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించారు. పాత గుంటూరు నుంచి ప్రగతినగర్ వరకు ఉన్న ఈ రహదారి విస్తరణకు నిధులు కేటాయించారు. గుత్తేదారుడు సగంలోనే పనులు నిలిపేశాడు. అడ్డుగా ఉన్న విద్యుత్తు స్తంభాలు తొలగించలేదు. కూటమి ప్రభుత్వంలో మళ్లీ పనులు మొదలయ్యాయి. పూర్తిస్థాయిలో విస్తరించేందుకు కొన్ని ఆటంకాలు ఏర్పడడంతో కొంత బీటీ రోడ్డుగా మార్చారు. మిగతా సగం రోడ్డు విస్తరణకు నిధులు మంజూరు చేయకపోవడంతో గుత్తేదారుడు పనులు ఆపేశాడు. ఇప్పటికీ విద్యుత్తు స్తంభాలు అలాగే ఉన్నాయి. మట్టికుప్పలు డొంక రోడ్డున ఉంచడంతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది. రోడ్డుకు మరో వైపు వ్యర్థాలు పడేస్తున్నారు. వర్షం పడితే ప్రగతినగర్ వాసులు నగరంలోకి రాలేని పరిస్థితి. పదేళ్లకుపైగా ఈ అధ్వాన రహదారిపైనే ప్రయాణాలు సాగిస్తున్నారు. ఉన్నతాధికారులు దృష్టి సారించి త్వరితగతిన పనులు పూర్తి చేయించాలని కోరుతున్నారు.

WANTED

ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ **ఎలైట్ ఇన్‌ఫ్రా** నందు డిజిటల్ మార్కెటింగ్ ప్రమోషన్స్ కొరకు **డిజిటల్‌మార్కెటింగ్ పర్సన్స్** కావలెను. అభ్యర్థులకు(M/F) వివిధ డిజిటల్ ప్లాట్‌ఫామ్స్ లో డిజిటల్ యాడ్స్ ప్రిపరేషన్ మరియు పోస్టింగ్స్‌లో అనుభవము ఉండవలెను.

మంచి అనుభవము గల వారికి ఆకర్షణీయమైన జీతము ఇవ్వబడును.

✆ 9701205270,9849075371

31న కలెక్టరేట్ వద్ద ధర్నా

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: రజక కమ్యూనిటీ హాల్‌కు స్థలం కేటాయించి నిర్మాణం పూర్తి చేయాలని ఏపీ రజక వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకట నరసయ్య డిమాండ్ చేశారు. శనివారం కొరిటెపాడులో సమావేశం నిర్వహించారు. సమస్యల పరిష్కారం కోరుతూ ఈనెల 31న కలెక్టరేట్ వద్ద నిర్వహిస్తున్న ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కరపత్రాలు ఆవిష్కరించారు. కొండయ్య, రాంబాబు, కైలాసం, శ్రీను పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఉన్నతికి సమష్టి కృషి తప్పనిసరి

నూతన కమిటీకి నియామక పత్రాలు అందజేస్తున్న పీసీసీ ఉపాధ్యక్షుడు శ్రీపతి

పట్నంబజారు, న్యూస్‌టుడే: కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తెచ్చేందుకు సమష్టి కృషి చేయాలని పీసీసీ ఉపాధ్యక్షుడు శ్రీపతి ప్రకాశం సూచించారు. ఏపీసీసీ ఆమోదించిన జిల్లా నూతన కమిటీ మండల, నగర అధ్యక్షులు, సభ్యులకు శనివారం రాజీవ్‌గాంధీభవన్‌లో నియామక పత్రాల అందజేసి మాట్లాడారు. పార్టీ ఉన్నతికి కష్టపడే నాయకులు, యువతకు సామాజిక సమీకరణాల ఆధారంగా ఈ కమిటీలో ప్రాధాన్యత ఇచ్చినట్లు తెలిపారు. సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామం, వార్డు, మండలం, నగర స్థాయుల్లో కమిటీలను పటిష్ఠం చేయనున్నట్లు వివరించారు. డీసీసీ అధ్యక్షుడు యన్నం సుధీర్‌బాబు మాట్లాడుతూ.. ప్రజా సమస్యలపై పోరాడుతున్న క్రియాశీల కార్యకర్తలకు కమిటీలో పెద్దపీట వేశామన్నారు. భవిష్యత్తులో ప్రజావ్యతిరేక విధానాలపై నూతన కమిటీల ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు, పోరాటాలు చేయనున్నట్లు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే షేక్ మస్తాన్‌వలి మాట్లాడుతూ.. పార్టీని బలోపేతం చేసేందుకు అందరూ పాటుపడాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో నగర అధ్యక్షుడు ఖలీల్, మాజీ ఎమ్మెల్యే లింగంశెట్టి ఈశ్వరరావు, గడ్డం పాల్, జాన్‌బాబు, కరీం, మంగళగిరి సలీం తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆద్యక్షరం గ్రంథావిష్కరణ

బొమ్మిడాల శ్రీకృష్ణమూర్తి దంపతులకు కృతి అంకితమిచ్చి సత్కరిస్తున్న నాగభైరవ ఆదినారాయణ

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: బొమ్మిడాల శ్రీకృష్ణమూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నగరంపాలెంలోని బొమ్మిడాల ఆర్యవైశ్య హాస్టల్ సమావేశ మందిరంలో శనివారం రాత్రి డాక్టర్ నాగభైరవ ఆదినారాయణ రాసిన ఆద్యక్షరం గ్రంథావిష్కరణ, అంకితోత్సవ సభ నిర్వహించారు. సభకు డాక్టర్ భూసురపల్లి వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ నాగభైరవ సాహిత్య పీఠం ద్వారా సాహిత్య సమారాధన చేస్తున్న డాక్టర్ ఆదినారాయణ మట్టి బండి దీర్ఘ కవిత తెలుగు, ఇంగ్లీషు, హిందీ, తమిళ, భాషలలో పేరుపొందడం విశేషమన్నారు. డాక్టర్ సీహెచ్ సుశీలమ్మ, డాక్టర్ గుమ్మా సాంబశివరావు గ్రంథ సమీక్ష చేసి కృతికర్త రచనశైలి విశేషాలను వివరించారు. అనంతరం ఆద్యక్షరం ప్రతిని బొమ్మిడాల శ్రీకృష్ణమూర్తి లక్ష్మీ అన్నపూర్ణమ్మ దంపతులకు అంకితమిచ్చి రచయిత ఆదినారాయణ, కౌసల్య దంపతులు నూతన వస్త్రాలతో సత్కరించారు. మోదుగుల రవికృష్ణ, వెనిశెట్టి సింగారావు, రావి రంగారావు, డాక్టర్ జక్కంపూడి సీతారామారావు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా తెలుగు భాషా దినోత్సవం

నివాళులర్పిస్తున్న తెలుగు పండిత పరిషత్ నాయకులు

నగరపాలకసంస్థ(గుంటూరు), న్యూస్‌టుడే: తెలుగు భాషా వికాసం కోసం గిడుగు రామమూర్తి అందించిన సేవలు చిరస్మరణీయమని పండిత పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి.సాంబయ్య పేర్కొన్నారు. శనివారం పండిత పరిషత్తు ఆధ్వర్యంలో బ్రాడీపేటలోని కార్యాలయంలో గిడుగు రామమూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళిలర్పించారు.

తెలుగు వికాసానికి పాటుపడాలి.. మాతృ భాషా పరిరక్షణ అందరి బాధ్యత అని జాషువా విజ్ఞాన వేదిక కార్యదర్శి సురేశ్ పేర్కొన్నారు. స్తంభాలగరవు మహాలక్ష్మి పుల్లయ్య ఉన్నత పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవం నిర్వహించారు. ఆధునిక విద్యాబోధనకు అనుగుణంగా తెలుగు భాషను తీర్చిదిద్దిన మహనీయుడు గిడుగు రామమూర్తి అని, ఆయన స్ఫూర్తితో తెలుగు వికాసం కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలన్నారు. కార్యక్రమంలో జనవిజ్ఞానవేదిక నాయకులు హనుమంతరావు, భావనారాయణ, ప్రధానోపాధ్యాయులు ఎన్‌బీ తిలక్ తదితరులు పాల్గొన్నారు.

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: నగరంలోని పలు విద్యాసంస్థల్లో శనివారం తెలుగు భాషా దినోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఆర్టీసీకాలనీలోని సెయింట్ లారెల్స్ స్కూల్ విద్యార్థులు బుర్ర కథలు, పద్యాలు, సామెతలు, నీతి కథలతో అలరించారు. సీతానగర్‌లోని శ్రీసరస్వతి కమిటీ ఎయిడెడ్ ప్రాథమికోన్నత పాఠశాలలో తెలుగు తల్లి విగ్రహానికి పూలమాలలు వేశారు.

సెయింట్ లారెల్స్ పాఠశాలలో బుర్రకథలు చెబుతున్న విద్యార్థులు

సీతానగర్ పాఠశాలలో..

ఆకట్టుకున్న పౌరాణిక పద్య నాటక ఘట్టాలు

గయోపాఖ్యానం నాటక సన్నివేశం

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: చుట్టుగుంట పోలేరమ్మ దేవాలయ ప్రాంగణంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మకత, సంస్కృతి సౌజన్యంతో విజయ కళాసమితి నాట్యమండలి పర్యవేక్షణలో శనివారం రాత్రి పౌరాణిక పద్య నాటకాలలోని ఘట్టాలు ప్రదర్శించారు. గయోపాఖ్యానంలోని యుద్ధఘట్టంలో కృష్ణుడిగా షేక్ నాజర్, అర్జునుడిగా యు. మునుస్వామి నటించారు. శ్రీకృష్ణ రాయబారం నుంచి మయసభ ఘట్టం ప్రదర్శించారు. నటీనటులు పాత్రోచితంగా నటించి రక్తి కట్టించారు. హార్మోనియంపై పాగళ్ల సురేష్, క్లారినెట్‌తో రంగా, డోలక్ ఎం. శ్రీను వాద్య సహకారాన్ని అందించారు. అతిథులుగా పాల్గొన్న కె. నాగేశ్వరరావు, కుమ్మర కోటేశ్వరరావు, ఆడకా శ్రీనివాసరావు, అంగడి శ్రీనివాసరావు కళాకారులను సత్కరించారు.

బార్‌లో వాగ్వాదం.. ముగ్గురిపై దాడి

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: నెహ్రూనగర్‌లోని బార్ వద్ద ముగ్గురిపై దాడిచేసిన ఘటనపై శనివారం కొత్తపేట పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వెంకటాద్రిపేటకు చెందిన దీనరాజు ఆటో డ్రైవర్. ఈనెల 28న తన స్నేహితులు కోటయ్య, ధర్మేంద్రలతో కలిసి నెహ్రూనగర్‌లోని ఓ బార్‌లో మద్యం తాగారు. అక్కడ ఉన్న పెద్ద సన్ని భుజంపై కోటయ్య చెయ్యివేసి పలకరించాడు. ఈ క్రమంలో మాటామాటా పెరిగి గొడవపడ్డారు. పెద్ద సన్ని.. చిన్న సన్నికి, వాళ్ల స్నేహితులకు ఫోన్ చేసి పిలిచించాడు. కర్రలతో తమపై దాడి చేశారని దీనరాజు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ వీరయ్య చౌదరి తెలిపారు.

కూలిన విద్యుత్తు స్తంభం.. వ్యక్తికి గాయాలు

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: విద్యుత్తు స్తంభం కూలి వ్యక్తికి గాయాలైన ఘటనపై శనివారం పోలీసులు కేసు నమోదు చేశారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. ఆన్‌లైన్‌లో బుకింగ్ చేసుకున్న వస్తువుల డెలివరీ బాయ్‌గా పనిచేస్తున్న సుధాకర్ ద్విచక్రవాహనంపై నగరంపాలెంకు వెళుతున్నాడు. మస్తాన్ దర్గా వెనుక రహదారి పనుల నిమిత్తం పొక్లెయిన్‌తో సిమెంట్ పాత విద్యుత్తు స్తంభం తొలగిస్తుండగా అది సుధాకర్‌పై పడింది. తలకు గాయాలు కాగా ఆసుపత్రికి తలించారు. బాధితుడి ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

GENERAL NOTICE

IN THE COURT OF THE HON'BLE I ADDL. CIVIL JUDGE (SENIOR DIVISION):: GUNTUR

I.P. No. 27 / 2026

Between:
Boyapati Ravi Kumar, S/o. Bhaskara Rao, R/o.D.No.4-51/A, Narakoduru(Vil), Chebrolu (Md), Guntur Dist. ....Petitioner

And

1)Mannepalli Jaya Prabhu, S/o.Krishna Rao, R/o.D.No.78-2-8, Syamalanagar, Rajahmundry, East Godavari Dist., 2)Velaga Krishna, S/o.Venkateswarlu, R/o.D.No.3-157, Narakoduru(Vil), Chebrolu(Md), Guntur Dist., 3)Velaga Rama Rao, S/o. Veeraiah, R/o.D.No. 4-46, Narakoduru(Vil), Chebrolu(Md), Guntur Dist., 4)Jasthi Kiran, S/o.Koteswara Rao, R/o.D.No.2-53/2, Narakoduru(Vil), Chebrolu(Md), Guntur Dist., 5)Talluri Venkatesh, S/o.Sandhya Rani, R/o.D.No.4-48, Godavarru(V), Chebrolu (Md), Guntur Dist., 6)Murukutla Srinivasa Rao, S/o.Venkata Rao, R/o. D.No.2-10, Narakoduru(Vil), Chebrolu(Md), Guntur Dist., 7)The Official Receiver, District Court Campus, Guntur. .... Respondents

పై నెంబరు ఐ.పి.లోని పిటీషనరు తనను ఇన్‌సాల్వెంటుగా డిక్లేర్ చేయమని కొరుచూ దాఖలు చేసిన పిటిషనులో ఎవరికైనా ఏవిధమైన అభ్యంతరములు వగైరాలు ఉంటే తెలుపుకొనవలసినదిగా శ్రీ కోర్టు వారు జనరల్ నోటీసు నిమిత్తం ది.15-09-2026నకు వాయిదావేసినారు. కావున ఆక్షేపణలు ఉన్న వారు వాయిదా రోజు ఉ.గం.10-30ని.లకు పై కోర్టు వారి యెదుట హాజరై వారికి గల అభ్యంతరములు తెలుపుకొనవలెనని యావన్మందికీ తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)
వాయిదా తేది:15-09-2026

దాసరి రవీంద్రబాబు, దిరిశాల దేవకీసందన్,
పిటీషనరు తరపు అడ్వకేట్, గుంటూరు, సెల్: 98850 75069

(c) eenadu

గుంటూరు పశ్చిమ

నేత్రదాన ఉద్యమంలో పాల్గొనాలని పిలుపు

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: నేత్రదాన ఉద్యమంలో పాల్గొనాలని జిల్లా కలెక్టర్ సి. ఎ.సాయికాంత్ వర్మ పిలుపునిచ్చారు. జాతీయ నేత్రదాన పక్షోత్సవాల్లో భాగంగా శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆయన పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. నేత్రదానం గురించి ప్రతి వీధి, ఊరిలో ప్రచారం చేయాలని సూచించారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌వో కె.విజయలక్ష్మి, జిల్లా అంధత్వ నివారణ సంస్థ సమన్వయ అధికారి టీవీ రంగారావు, అంధత్వ నివారణ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

అవార్డు గ్రహీతలతో టీవీ రావు, గాజుల రామకృష్ణ, కె.రామకృష్ణ తదితరులు

క్రీడాకారులకు సత్కారం

గుంటూరు క్రీడలు: సైన గర్విష్ఠ ఉంటేనే క్రీడాకారులు రాణిస్తారని దక్షిణ విద్యాసంస్థల అధినేత డాక్టర్ టీవీ రావు అన్నారు. గ్లోబల్ స్పోర్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 15వ గ్లోబల్ స్పోర్ట్స్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు. ఫౌండేషన్ కార్యదర్శి జీవీఎస్ ప్రసాద్ మాట్లాడుతూ.. భవిష్యత్తులో ఈ అవార్డు కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకెళ్తామన్నారు. మాజీ అథ్లెట్ క్రీడాకారుడు, ప్రముఖ వైద్యుడు గాజుల రామకృష్ణ, మాజీ క్రీడాకారుడు, పెప్సీ సేల్స్ జీఎం కె.రామకృష్ణ, అంతర్జాతీయ మాస్టర్ అథ్లెట్ గారా శేషయ్య, జిల్లా చెస్ సంఘం అధ్యక్షుడు చల్లా రవీంద్రరాజు, ఏపీ బాడీ బిల్డింగ్ అసోసియేషన్ మాజీ సెక్రటరీ పోతురాజు రామకృష్ణ, ఇండియన్ అకాడమీ ఆఫ్ షూటింగ్ స్పోర్ట్స్ డైరెక్టర్ నాగిశెట్టి సుబ్రహ్మణ్యేశ్వరరావు ప్రసంగించారు. వివిధ క్రీడల్లో రాణించిన రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులను సత్కరించి జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

స్వచ్ఛ ఆటోనగర్ మాటలకే పరిమితమా..?

ఎక్కడ చూసినా వ్యర్థాలు ✪ పట్టించుకోని ఇలా అధికారులు

ఆటోనగర్, న్యూస్‌టుడే

ఆటోనగర్‌లోని వాహన వ్యర్థాలు కాలుష్యానికి కారకాలుగా మారుతున్నాయి. స్థానిక పరిశ్రమలు, పాతవాహనాలు తుక్కుచేసే దుకాణాల నుంచి వివిధ రూపాల్లో రోజూ టన్నుల కొద్దీ ప్లాస్టిక్, ఇతర వ్యర్థాలు వెలువడుతున్నాయి. ఎప్పటికప్పుడు తొలగించకపోవడంతో వ్యర్థాలు కుప్పలుగా పేరుకుపోతున్నాయి. ఎన్నేళ్లైనా పరిస్థితిలో మార్పు రావడం లేదు. ఇలా అధికారులు పట్టించుకోవడం లేదు. దూర ప్రాంతాల నుంచి వచ్చిన వారు కాసేపు సేద తీరేందుకు చెట్టు కూడా లేకపోవడం గమనార్హం. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

ఫేజ్-4లోని ఏపీఐఐసీ స్థలంలో ఇలా..

రూ.లక్షలు వెచ్చిస్తున్నా..

ఆటోనగర్‌ని శుభ్రంగా ఉంచేందుకు ఏటా పారిశుద్ధ్య నిర్వహణకు రూ.లక్షలు ఖర్చు చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో మాత్రం దానికి భిన్నంగా ఉంది. టెండర్ ద్వారా పారిశుద్ధ్య నిర్వహణను దక్కించుకున్న వారు లొసుగులకు పాల్పడడం వల్లే దీనికి కారణమన్న ఆరోపణలున్నాయి. స్వచ్ఛ ఆటోనగర్‌గా మార్చుతామని ఏపీఐఐసీ అధికారులు, ప్రజాప్రతినిధులు చెప్పిన మాటలు ఆచరణకు నోచుకోవడం లేదు. కూతవేటు దూరంలో ఈ ప్రాంతంలో భవనాలు వెలుస్తున్నాయి.

కాలుష్యవాడగా..

రైల్వేగేట్ పక్కన సర్వీసు రోడ్డు ఫేజ్-4లోని ఏపీఐఐసీ స్థలంలో పడేసే వ్యర్థాలను కాలుస్తుండడంతో ఆటోనగర్ కాలుష్యవాడగా మారుతోంది. కాలుష్య నియంత్రణ మండలికి సంబంధించిన అధికారులు కనీసం కన్నెత్తి చూడడం లేదు. ఈ వ్యర్థాల నుంచి వచ్చే పొగ కారణంగా అనారోగ్య సమస్యలు వస్తున్నట్లు స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వంద అడుగుల రోడ్డులో చెత్తతో నిండిన కాలువ

1,09,519 నోటీసుల పరిష్కారం

జిల్లా పరిషత్తు, న్యూస్‌టుడే: ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)లో ఓటర్లకు జిల్లావ్యాప్తంగా యంత్రాంగం జారీ చేసిన నోటీసుల్లో 1,09,519 పరిష్కరించారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో 30,013 నోటీసులు జారీ చేయగా.. పరిష్కారమైనవి 25,578. తూర్పు నియోజకవర్గంలో 32,768 నోటీసులు జారీ చేయగా 24,312 పరిష్కరించారు.

ఉత్సాహంగా హాకీ పోటీలు

గుంటూరు (క్రీడలు): జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా భారత హాకీ దిగ్గజ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్‌చంద్‌కు నివాళి. హాకీ గుంటూరు సంస్థ శనివారం సిక్స్-ఎ-సైడ్ హాకీ టోర్నమెంటు నిర్వహించింది. హాకీ గుంటూరు జిల్లా హాకీ అసోసియేషన్ అధ్యక్షుడు కుమ్మర క్రాంతి కుమార్ తెలిపారు. క్రీడాకారులు మురళీ, రవి, పవన్, జిమ్మీ, ప్రసన్న పాల్గొన్నారు. ☛ బీఆర్ స్టేడియంలో అమరావతి హాకీ అసోసియేషన్ అధ్యక్షుడు షేక్‌నూర్ జిలానీ ఆధ్వర్యంలో క్రీడాకారులకు హాకీ స్టిక్స్, బాల్స్, టీషర్టు పంపిణీ చేశారు. జిల్లా క్రీడా ప్రాధికార అధికారి అఫ్రోజ్ ఖాన్, ఆంధ్రప్రదేశ్ హాకీ డైరెక్టర్ నిరంజన్ రెడ్డి పాల్గొన్నారు.

31న కలెక్టరేట్ వద్ద ధర్నా

గుంటూరు నేరవార్తలు: రజక కమ్యూనిటీ హాలుకు స్థలం కేటాయించి నిర్మాణం పూర్తి చేయాలని ఏపీ రజక వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకట నరసయ్య డిమాండ్ చేశారు. శనివారం కొరిటెపాడులో ఆయన మాట్లాడారు. ఈ నెల 31న కలెక్టరేట్ వద్ద నిర్వహిస్తున్న ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

WANTED

ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ ఎలైట్ ఇన్‌ఫ్రా నందు డిజిటల్ మార్కెటింగ్ ప్రమోషన్ కొరకు డిజిటల్ మార్కెటింగ్ పర్సన్స్ కావలెను. అభ్యర్థులు(M/F) వివిధ డిజిటల్ ప్లాట్‌ఫామ్స్, సోషల్ మీడియా ప్రమోషన్ మరియు పోస్టింగ్‌లో అనుభవము ఉండవలెను.
మంచి అనుభవము గల వారికి ఆకర్షణీయమైన జీతము ఇవ్వబడును.
☎ 9701205270, 9849075371

GENERAL NOTICE

IN THE COURT OF THE HON'BLE I ADDL. CIVIL JUDGE (SENIOR DIVISION):: GUNTUR
I.P. No. 27 / 2026

Between:
Boyapati Ravi Kumar, S/o. Bhaskara Rao, R/o.D.No.4-51/A, Narakoduru(Vil), Chebrolu(Md), Guntur Dist. ....Petitioner
And
1)Mannepalli Jaya Prabhu, S/o.Krishna Rao, R/o.D.No.78-2-8, Syamalanagar, Rajahmundry, East Godavari Dist., 2)Velaga Krishna, S/o.Venkateswarlu, R/o.D.No.3-157, Narakoduru(Vil), Chebrolu(Md), Guntur Dist., 3)Velaga Rama Rao, S/o.Veeraiah, R/o.D.No.4-46, Narakoduru(Vil), Chebrolu(Md), Guntur Dist., 4)Jasthi Kiran, S/o.Koteswara Rao, R/o.D.No.2-53/2, Narakoduru(Vil), Chebrolu(Md), Guntur Dist.,
5)Talluri Venkatesh, S/o.Sandhya Rani, R/o.D.No.4-48, Godavarru(V), Chebrolu (Md), Guntur Dist.,
6)Murukutla Srinivasa Rao, S/o.Venkata Rao, R/o. D.No.2-10, Narakoduru(Vil), Chebrolu(Md), Guntur Dist.,
7)The Official Receiver, District Court Campus, Guntur. .... Respondents

పై నెంబరు ఐ.పి.లోని పిటీషనరు తనను ఇన్‌సాల్వెంటుగా డిక్లేర్ చేయమని కొరుచూ దాఖలు చేసిన పిటిషనులో ఎవరికైనా ఏవిధమైన అభ్యంతరములు వగైరాలు ఉంటే తెలుపుకొనవల సినదిగా శ్రీ కోర్టు వారు జనరల్ నోటీసు నిమిత్తం ది.15-09-2026నకు వాయిదావేసినారు. కావున ఆక్షేపణలు ఉన్న వారు వాయిదా రోజు ఉ.గం.10-30ని.లకు పై కోర్టు వారి యెదుట హాజరై వారికి గల అభ్యంతరములు తెలుపుకొనవలెనని యావన్మందికీ తెలియజేయడమైనది.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)
వాయిదా తేది:15-09-2026

దాసరి రవీంద్రబాబు, దిరిశాల దేవకీనందన్, పిటీషనరు తరపు అడ్వకేట్, గుంటూరు, సెల్: 98850 75069

రోడ్డు ప్రమాదాలు అరికట్టేందుకు చర్యలు

పట్టాభిపురం, న్యూస్‌టుడే : రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు సమన్వయంతో చర్యలు చేపట్టాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎన్.ఎస్.కె ఖాజావలి సూచించారు. శనివారం కలెక్టరేట్‌లో రోడ్డు భద్రత కమిటీ సమావేశం జరిగింది. ఇందులో ఆయన మాట్లాడుతూ జిల్లాలో రహదారి ప్రమాదాలను నివారించి, ప్రజల ప్రాణాలను కాపాడేందుకు సంబంధిత శాఖల అధికారులు పటిష్ఠమైన చర్యలు తీసుకోవాలన్నారు. గుంటూరు ఉప రవాణా శాఖ కమిషనర్ సీతారామిరెడ్డి మాట్లాడుతూ రోడ్డు భద్రతకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందని చెప్పారు. కార్యక్రమంలో ఆర్‌టీవోలు శ్రీహరిరావు, పద్మావతి, డీఎంహెచ్‌వో డాక్టర్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పశుపోషకులకు విస్తృతంగా సేవలందించండి

పట్టాభిపురం, న్యూస్‌టుడే : పశుపోషకులకు విస్తృతంగా సేవలు అందించాలని తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్, తెదేపా జిల్లా అధ్యక్షుడు పిల్లి మాణిక్యరావు సూచించారు. జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఛైర్మన్‌గా నియమితులైన కంచర్ల శివరామయ్యను వారితో పాటు రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కనపర్తి శ్రీనివాసరావు, తెదేపా బీసీ విభాగం జిల్లా అధ్యక్షులు వేములకొండ శ్రీనివాస్, శనక్కాయల రాజకుమారి పార్టీ జిల్లా కార్యాలయంలో సత్కరించారు.

మాకినేని అనుభవం.. ప్రజాసేవకు దోహదం

పట్టాభిపురం, న్యూస్‌టుడే : మాజీ మంత్రి, తెదేపా సీనియర్ నేత డాక్టర్ మాకినేని పెదరత్తయ్య అనుభవం, సలహాలు, మార్గదర్శనం ప్రజాసేవలో ఎంతగానో దోహదపడతాయని గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు పేర్కొన్నారు. గుంటూరులోని నివాసంలో పెదరత్తయ్యను ఆయన మర్యాద పూర్వకంగా కలిశారు. మాకినేని అయిదు పర్యాయాలు ఎమ్మెల్యేగా విజయం సాధించడమే కాకుండా అన్న ఎన్టీఆర్‌కు అత్యంత విధేయుడిగా గుర్తింపు పొందారన్నారు.

అవయవదానం... నలుగురిలో పునర్జీవం

గుంటూరు వైద్యం, న్యూస్‌టుడే : పుట్టెడు దుఃఖంలోనూ ఆ కుటుంబం తీసుకున్న నిర్ణయం.. నలుగురి జీవితాల్లో వెలుగులు నింపింది. మాచర్ల నియోజవర్గంలోని చెంచు గిరిజన తండాకు చెందిన ఎస్.అంజయ్య(34) ట్రాక్టరు నడుపుతూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. ఇటీవల ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా గుర్తుతెలియని ఆటో ఢీ కొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. గుంటూరులోని కిమ్స్ శిఖర ఆసుపత్రిలో చేర్చారు. ఈ నెల 24న 'బ్రెయిన్ డెడ్' అయినట్లు వైద్యులు నిర్ధారించారు. కుటుంబ సభ్యులు తీవ్ర మనోవేదనకు గురయ్యారు. ఇలాంటి పరిస్థితిలో జీవన్‌దాన్ ఛైర్మన్ డాక్టర్ మన్మథరావు, ఆసుపత్రి ట్రాన్స్‌ప్లాంట్ కో-ఆర్డినేటర్లు.. అవయవ దానం విశిష్టతను బాధిత కుటుంబ సభ్యులకు వివరించగా.. అంగీకరించారు. అంజయ్య ఊపిరితిత్తులను చెన్నై గ్లోబల్ ఆసుపత్రికి కాలేయం, ఒక కిడ్నీని గుంటూరు కిమ్స్ శిఖర హాస్పిటల్స్, మరో కిడ్నీని విజయవాడ సన్‌రైజ్ ఆసుపత్రిలోని రోగికి అమర్చి.. వారికి నూతన జీవితాలను ప్రసాదించారు. సర్వస్వం కోల్పోయినా స్థితిలోనూ.. ఇంతటి త్యాగం చేసిన కుటుంబాన్ని కిమ్స్ శిఖర హాస్పిటల్స్ యాజమాన్యం, వైద్యులు కృతజ్ఞతలు తెలిపారు.

అంజయ్య (పాత చిత్రం)

మహిళ అదృశ్యంపై ఫిర్యాదు

పట్టాభిపురం : ఒక మహిళ అదృశ్యమైనట్లు అరండల్‌పేట ఠాణాలో కేసు నమోదు అయ్యింది. హనుమయ్య నగర్‌కు చెందిన మానస భర్తతో విడాకులు తీసుకుని పుట్టింట్లోనే ఉంటున్నారు. ఆమెకు ఒక కుమార్తె ఉన్నారు. శుక్రవారం ఇంట్లో ఎవరికీ చెప్పకుండా ఎక్కడికో వెళ్లిపోయారు. ఆమె బంధువులు పలు ప్రాంతాల్లో గాలించారు. ఆచూకీ లభ్యం కాకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ఒప్పంద పారామెడికల్ సిబ్బందిని క్రమబద్ధీకరించాలి

గుంటూరు వైద్యం: వైద్య ఆరోగ్యశాఖలో ఏళ్ల తరబడి ఒప్పంద పద్ధతిలో పని చేస్తున్న పారామెడికల్ సిబ్బంది న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే నెరవేర్చాలని ఒప్పంద ఎంప్లాయీస్ జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) నాయకులు డిమాండ్ చేశారు. జేఏసీ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా శనివారం భోజన విరామ సమయంలో గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాల ఎదుట ఉద్యోగులు మానవహారంగా ఏర్పడి నిరసన ప్రదర్శనతో నినాదాలు చేశారు. జేఏసీ ప్రతినిధులు మాట్లాడుతూ.. అర్హులైన ఒప్పంద ఉద్యోగులందరినీ ఎలాంటి నిబంధనలు లేకుండా తక్షణమే క్రమబద్ధీకరించాలని, అప్పటి వరకు వందశాతం గ్రాస్ జీతం చెల్లించాలని డిమాండ్ చేశారు. విధి నిర్వహణలో మృతి చెందిన ఉద్యోగి కుటుంబానికి రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని, సిబ్బంది అందరికీ ఈపీఎఫ్ సౌకర్యం కల్పించాలని కోరారు. ప్రభుత్వం సమస్యను పరిష్కరించకపోతే సెప్టెంబరు 8 నుంచి విధులు బహిష్కరించి సమ్మెబాట పడతామని హెచ్చరించారు.

ఘనంగా 'ఆద్యక్షరం' కృతి సమర్పణోత్సవం

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: బొమ్మిడాల శ్రీకృష్ణమూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నగరంపాలెంలోని బొమ్మిడాల ఆర్యవైశ్య హాస్టల్ సమావేశ మందిరంలో శనివారం రాత్రి డాక్టర్ నాగభైరవ ఆదినారాయణ రాసిన ఆద్యక్షరం గ్రంథావిష్కరణ, అంకితోత్సవ సభ నిర్వహించారు. సభకు డాక్టర్ భూసురపల్లి వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ నాగభైరవ సాహిత్య పీఠం ద్వారా సాహిత్య సమారాధన చేస్తున్న డాక్టర్ ఆదినారాయణ మట్టిబండి దీర్ఘ కవిత తెలుగు, ఇంగ్లీషు, హిందీ, తమిళ, భాషలలో పేరుపొందడం విశేషమన్నారు. డాక్టర్ సిహెచ్ సుశీలమ్మ, డాక్టర్ గుమ్మా సాంబశివరావు గ్రంథ సమీక్ష చేసి కృతికర్త రచనశైలి విశేషాలను వివరించారు. అనంతరం ఆద్యక్షరం ప్రతిని బొమ్మిడాల శ్రీకృష్ణమూర్తి లక్ష్మీ అన్నపూర్ణమ్మ దంపతులకు అంకితమిచ్చి రచయిత ఆదినారాయణ, కౌసల్య దంపతులు నూతన వస్త్రాలతో సత్కరించారు. మోదుగుల రవికృష్ణ, వెనిశెట్టి సింగారావు, రావి రంగారావు, డాక్టర్ జక్కంపూడి సీతారామారావు తదితరులు పాల్గొన్నారు.

శ్రీకృష్ణమూర్తి దంపతులను సత్కరిస్తున్న ఆదినారాయణ

కలెక్టరేట్‌లో రామమూర్తి పంతులు చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న కలెక్టర్ సాయికాంత్ వర్మ, అధికారులు

పాటిబండ్ల సీతారామయ్య పాఠశాలలో.. యలమంచిలి శివాజీ, ఘంటా నాగేశ్వరరావు

గిడుగు తోడుగా.. తెలుగు వెలుగు

వ్యావహారిక భాషోద్యమ నిర్మాత.. గిడుగు వేంకట రామమూర్తి జయంతి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. శనివారం తెలుగు భాషా దినోత్సవం పురస్కరించుకుని ఆయన చిత్ర పటాలకు అధికారులు, నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. భాషా సేవకు ఆయన చేసిన కృషిని కొనియాడారు. విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. **- న్యూస్‌టుడే బృందం**

గోరంట్ల సెయింటు ఆన్స్ మహిళా కళాశాలలో..

టీజేపీఎస్ కళాశాలలో..

జేకేసీ కళాశాలలో విశ్వంభరానంద గిరి స్వామిని సన్మానిస్తున్న రాయపాటి శ్రీనివాస్ తదితరులు

ప్రభుత్వ మహిళా కళాశాలలో పాపినేని శివశంకర్‌ను సత్కరిస్తున్న ప్రిన్సిపల్ కల్యాణి, విజయలక్ష్మి

ఎల్ఐసీ కాలనీలోని విజ్ఞాన్ ఉన్నత పాఠశాలలో..

శ్రావ్యంగా గాత్ర కచేరి

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే : లక్ష్మీపురం త్యాగరాజ కళా వేదికపై శ్రీ త్యాగరాజ సాంస్కృతిక సంఘం ఆధ్వర్యంలో శనివారం రాత్రి సంగీత విద్వాంసుడు దీవి రవికాంత్ (హైదరాబాద్) గాత్ర సంగీత కచేరి నిర్వహించారు. వయోలిన్‌పై షణ్ముఖ శ్రీవత్స, మృదంగంపై బీరక సురేష్ బాబు వాద్య సహకారాన్ని అందించారు. కచేరీ రేవగుప్తి రాగంలో గోపాలక పాహి, ఆందోళికా రాగంలో రాగ సుధారస వంటి అనేక వాగ్గేయకార కృతులను ఆలపించి అందరినీ ఆకట్టుకున్నారు. సంస్థ కార్యదర్శి వల్లూరి కృష్ణకిశోర్, ఉపాధ్యక్షుడు ఎస్. గిరిజాశంకర్ కళాకారులను సత్కరించారు.

ఆకట్టుకున్న పౌరాణిక పద్య నాటక ఘట్టాలు

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: చుట్టుగుంట పోలేరమ్మ దేవాలయ ప్రాంగణంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మకత, సంస్కృతి సౌజన్యంతో విజయ కళాసమితి నాట్యమండలి పర్యవేక్షణలో శనివారం రాత్రి పౌరాణిక పద్య నాటకాలలోని ఘట్టాలు ప్రదర్శించారు. గయోపాఖ్యానంలోని యుద్ధఘట్టంలో కృష్ణుడిగా షేక్ నాజర్, అర్జునుడిగా యు. మునుస్వామి నటించారు. శ్రీకృష్ణ రాయబారం నుంచి మయసభ ఘట్టం ప్రదర్శించారు. నటీనటులు పాత్రోచితంగా నటించి రక్తి కట్టించారు. హార్మోనియంపై పాగళ్ల సురేష్, క్లారినెట్‌తో రంగా, డోలక్ ఎం. శ్రీను వాద్య సహకారాన్ని అందించారు. అతిథులుగా పాల్గొన్న కె. నాగేశ్వరరావు, కుమ్మర కోటేశ్వరరావు, ఆడకా శ్రీనివాసరావు, అంగడి శ్రీనివాసరావు కళాకారులను సత్కరించారు.

గయోపాఖ్యానం నాటకంలో ఓ సన్నివేశం

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

RACPC మంగళగిరి బ్రాంచ్, 1వ అంతస్తు, సిఎ-5, సిఎఫ్‌సి ఏరియా, హోండా షోరూమ్ వెనుక, ఆటోనగర్, మంగళగిరి, గుంటూరు జిల్లా-522503.

స్థిరాస్తి ఇ-వేలం అమ్మకం బహిరంగ ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం నోటీసు.

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) ఈ దిగువ తెలిపిన స్థిరాస్తులు తనఖా/చార్జ్, సెక్యూర్డ్ క్రెడిటార్ వారికి ఉంచబడినవి. సదరు ఆస్తులు అధీకృత అధికారి, **భారతీయ స్టేట్ బ్యాంక్** వారిచే లాంఛనాత్మకంగా/భౌతికంగా/నిర్మాణాత్మకంగా స్వాధీనత చేసుకోబడి దిగువ నిర్దేశించబడిన నియమ నిబంధనలకు లోబడి "ఎక్కడ ఉన్నది. అక్కడ అలానే" "ఏది ఉంటే అది అలానే" ప్రాతిపదికన దిగువ తెలిపిన వివరముల ప్రకారం ఇ-వేలం వెబ్ పోర్టల్ https://www.baanknet.com ద్వారా విక్రయించబడతాయి.

ఋణగ్రహీతలు : 1) శ్రీమతి గూడబండి వెంకట లక్ష్మి, భర్త: జి. గంగరాజు, హెచ్ నెం.14-232, లక్ష్మి నగర్, గోపాలపట్నం (రూరల్), ప్రహ్లాదపురం, విశాఖపట్నం జిల్లా-530027. మరొక చిరునామా : మైత్రి హోమ్స్ అపార్ట్‌మెంట్, 1వ అంతస్తు, ఫ్లాట్ నెం.204, బ్లాక్ నెం.6, St. Anna's డిగ్రీ కాలేజ్ ఫర్ ఉమెన్ ఎదురు రోడ్డు, హోసన్న మందిర్ దగ్గర, గోరంట్ల, గుంటూరు జిల్లా-522034. 2) శ్రీ గూడబండి గంగ రాజు, తండ్రి : జి. కన్నారావు, హెచ్ నెం.14-232, లక్ష్మి నగర్, గోపాలపట్నం (రూరల్), ప్రహ్లాదపురం, విశాఖపట్నం జిల్లా-530027. మరొక చిరునామా : మైత్రి హోమ్స్ అపార్ట్‌మెంట్, 1వ అంతస్తు, ఫ్లాట్ నెం.204, బ్లాక్ నెం.6, St. Anna's డిగ్రీ కాలేజ్ ఫర్ ఉమెన్ ఎదురు రోడ్డు, హోసన్న మందిర్ దగ్గర, గోరంట్ల, గుంటూరు జిల్లా-522034

ఆస్తి యొక్క యజమాని పేరు : శ్రీమతి గూడబండి వెంకట లక్ష్మి, భర్త: జి. గంగరాజు

బకాయి మొత్తం : 1) తేది.24.08.2026 నాటికి HTL రూ.35,53,419/- (అక్షరాల ముప్పై ఐదు లక్షల యాభై మూడు వేల నాలుగు వందల పందొమ్మిది రూపాయలు మాత్రమే). 2) తేది.24.08.2026 నాటికి సురక్ష రూ.2,34,647/- (అక్షరాల రెండు లక్షల ముప్పై నాలుగు వేల ఆరు వందల నలభై ఏడు రూపాయలు మాత్రమే) + ప్లస్ పైన పేర్కొన్న మొత్తం పై కాంట్రాక్టువల్ రేటు ప్రకారం వడ్డీ మరియు ఇతర ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు మొ॥వితో కలిపి చెల్లించవలెను.

స్థిరాస్తి వివరములు

షెడ్యూల్-ఎ : గుంటూరు జిల్లా, కొరిటెపాడు సబ్ జిల్లా, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, గోరంట్ల గ్రామం, ప్లాట్ నెం.1 నందు మొత్తం విస్తీర్ణం 723 చ॥గ॥లు స్థలంలోని అవిభాజ్యమైన మరియు నిర్దిష్టపరచని మరియు విభజించని వాటా 39.58 చ॥గ॥లు లేదా 33.09 చ॥మీ॥లులోని స్థలం. అపార్ట్‌మెంట్ హద్దులు : తూర్పు: మున్సిపల్ రోడ్డు 113'2", దక్షిణం : ఇతరులకు చెందిన ఆస్తి – 57'6", పడమర : మురికిపూడి వెంకటాచార్యులు గారికి చెందిన భూమి కొంతవరకు మరియు 33 అ॥ల వెడల్పు రోడ్డు కొంతవరకు – 113'2", ఉత్తరం : మద్దిరాల శివ నాగ రాజేంద్ర ప్రసాద్ ఇతరులు యొక్క ప్లాట్ నెం.2 కు చెందిన స్థలం – 57'6".

షెడ్యూల్-బి : "మైత్రి హోమ్స్" అపార్ట్‌మెంట్ యొక్క 3వ అంతస్తులోని ప్లింత్ ఏరియా 1024 చ॥అ॥లుతో (కామన్ ఏరియా మరియు ఒక కార్ పార్కింగ్ ఏరియాతో కలిపి) నెం.204 తో ఉన్న ఒక ఫ్లాట్ అన్ని సదుపాయాలు మరియు కామన్ మరియు ఉమ్మడి హక్కులు ఈజిమెంట్స్ సౌకర్యాలు మొ॥వి హక్కులతో ఉన్న సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.4403/2019, తేది.15.10.2019 ప్రకారం ఈ ఆస్తి శ్రీ గూడబండి వెంకట లక్ష్మి, భర్త : జి. గంగ రాజు గారికి చెందినది. ఫ్లాట్ నెం.204 హద్దులు : తూర్పు : ఓపెన్ టు స్కై, దక్షిణం : ఓపెన్ టు స్కై, పడమర : ఓపెన్ టు స్కై, ఉత్తరం : కామన్ కారిడార్ మరియు ఫ్లాట్ నెం.203.

రిజర్వు ధర : రూ. 28,72,800/- ధరావత్తు : రూ. 2,87,280/-
బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

ఇ-వేలం తేది సమయం: 08.10.2026 ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు (5 నిమిషాల చొప్పున అపరిమిత పొడిగింపుతో)

ఆస్తి తనిఖీ తేది : 07.10.2026 వరకు ఉ॥ 10.00 గం॥ నుండి సా॥ 4.00 గం॥ల వరకు ముందస్తు అపాయింట్‌మెంట్‌తో

EMD మరియు KYC పత్రాలు మరియు రుజువులను సమర్పించాల్సిన తేది & సమయం: తేది : 08.10.2026 న లేదా అంతకు ముందు ఉదయం 11.00 గం॥ల లోపు

ఇ.ఎం.డి (ధరావత్తు) సొమ్మును నెఫ్ట్ / ఆర్ టి జీయస్ ద్వారా ఇఎమ్ అకౌంట్ ఈ-ఆక్షన్ అకౌంట్ పేరున, ఖాతా నెం.42341799750, IFSC Code: SBIN0064127 నకు జమచేయవలెను.

అమ్మకం బ్యాంకు వారి నియమ నిబంధనలకు లోబడి జరుపబడును. తమ బిడ్లు దాఖలు చేయుటకు మరియు ఇ-వేలములో పాల్గొనుటకు ముందుగా **M/s PSB Alliance, https://www.baanknet.com** వారి వెబ్ పోర్టల్ **www.sbi.co.in/web/sbi-in-the-news/auction-notices** మరియు హెల్ప్ లైన్ నెం.8291220220, హెల్ప్ లైన్ ఇ-మెయిల్ ఐడి: **support.baanknet@psballiance.com** మరియు ఇ-వేలము నియమ, నిబంధనలు పూర్తి వివరములు పరిశీలించవలసినదిగా బిడ్డర్లను కోరడమైనది.

ఆసక్తి గల బిడ్డర్లు ఆస్తికి సంబంధించిన వివరాలకు చీఫ్ మేనేజర్, మొబైల్: 89217 68455, ఇ-మెయిల్ ఐడి: **sbi.64127@sbi.co.in** (లేదా) M/s శ్రీ విజయ మార్కెటింగ్ రికవరీ ఏజన్సీ, బ్రాంచ్ ఆఫీస్, గుంటూరు, సెల్ నెం.93475 44565 మరియు హెడ్ ఆఫీస్, గుంటూరు, సెల్ నెం : 9603061724, ఇ-మెయిల్ ఐడి: **srikanthdharmaraju@gmail.com** వారిని సోమవారం నుండి శనివారం వరకు పనిదినములలో సంప్రదించవచ్చును.

తేది : 25.08.2026, ప్రదేశం : మంగళగిరి సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

రాజ్యాధికారమే లక్ష్యం

జిల్లాపరిషత్తు (గుంటూరు), న్యూస్‌టుడే: వడ్డెర సంఘం నాయకులు రాజ్యాధికారమే లక్ష్యంగా పని చేయాలని ఆ సంఘం అధ్యక్షుడు తురకా రామారావు పేర్కొన్నారు. బ్రాడీపేటలోని సంఘం కార్యాలయంలో శనివారం సమావేశం జరిగింది. రామారావు మాట్లాడుతూ.. వడ్డెర్లను ఓటు బ్యాంకుగానే చూస్తున్నారని విమర్శించారు. తమకు ప్రాధాన్యత ఇవ్వకపోతే రాష్ట్రంలోని వడ్డెర సంఘాలతో కలిసి భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని పేర్కొన్నారు. సమావేశంలో సాధికారిక శాఖ దక్షిణ భారత సంచార జాతుల డైరెక్టర్ తురకా నరసింహం, పారిశ్రామికవేత్త తురకా హనుమంతరావు, నాయకులు పల్లపు కృష్ణ, తన్నీరు సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వడ్డెర సంఘం అధ్యక్షుడు రామారావు

కేఎల్‌పీ క్రీడా పోటీల ప్రారంభం

నవభారత్‌నగర్, న్యూస్‌టుడే: జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని జేకేసీ కళాశాల రోడ్డులోని డాక్టర్ కేఎల్‌పీ పాఠశాలలో 43వ క్రీడా వార్షిక పోటీలు శనివారం ప్రారంభమయ్యాయి. పోటీలను పాఠశాల కార్యదర్శి డాక్టర్ కె.కృష్ణప్రసాద్ క్రీడాజ్యోతిని వెలిగించి ప్రారంభించారు. విద్యార్థులతో ఆయన క్రీడా ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మేజర్ ధ్యాన్‌చంద్, వ్యవహారిక భాషోద్యమకారుడు గిడుగు రామమూర్తి చిత్రపటాలకు నివాళులర్పించారు. విద్యార్థుల మార్చ్‌ఫాస్ట్, నృత్యాలు, కోలాటం, కర్రసాము ఆకట్టుకున్నాయి.

విద్యార్థుల ప్రదర్శన

ఒక్కో విద్యార్థి ఒక్క మొక్కనైనా పెంచండి

మాట్లాడుతున్న ఉదయ్ పిలాని

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: విద్యార్థులు ఒక్కొక్కరు కనీసం ఒక మొక్కనైనా నాటి.. వారికి ఇష్టమైన వారి పేరు పెట్టి పెంచటం అలవాటు చేసుకోవాలని రోటరీ జిల్లా 3150 గవర్నర్ ఉదయ్ పిలాని పిలుపునిచ్చారు. రోటరీ క్లబ్ ఆఫ్ ఆదర్శ్ ఆధ్వర్యంలో లక్ష విత్తన బంతుల (సీడ్ బాల్స్) మహా తయారీ కార్యక్రమం గుంటూరు చిన్మయ విద్యాలయంలో శనివారం సందడిగా జరిగింది. ఆయన ముఖ్యఅతిథిగా ప్రసంగించారు. విత్తనబంతుల తయారీలో ప్రొఫెసర్ ఎంవీఎస్ కోటేశ్వరరావు మెమోరియల్ స్కూల్, చిన్మయ విద్యాలయం, నెక్స్ట్ ఇంటర్నేషనల్ స్కూల్, చేబ్రోలు మహాలక్ష్మి పుల్లయ్య మున్సిపల్ హైస్కూల్ విద్యార్థులు, అభ్యుదయ మహిళా కళాశాల విద్యార్థినులు 350 మందికి పైగా పాల్గొన్నారు. రోటరీ గుంటూరు ఆదర్శ్ అధ్యక్షురాలు అన్నే శివకుమారి మాట్లాడుతూ ఈ మహా యజ్ఞానికి నాలుగు నెలలు ముందు నుంచే ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. ప్రభుత్వ సహాయంతో డ్రోన్ల ద్వారా విత్తన బంతులను వెదజల్లుతామని చెప్పారు. రోటరీ జిల్లా పర్యావరణ ఛైర్మన జేవీ మోహనరావు, రోటరీ అసిస్టెంట్ గవర్నర్ కేవీస్ రమేష్, సీనియర్ రొటేరియన్ పి రవీంద్రనాథ్, క్లబ్ కార్యదర్శి జవ్వాది జయశ్రీ, రోటరీ జిల్లా పూర్వ గవర్నర్‌లు వడ్లమాని రాజ్యలక్ష్మి, అన్నే రత్న ప్రభాకర్, తాళ్ల రాజశేఖరరెడ్డి తదితరులు మాట్లాడారు.

'దళిత క్రైస్తవులకు పార్లమెంట్‌లో చట్టబద్ధత కల్పించాలి'

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా ఇచ్చి పార్లమెంట్‌లో చట్టబద్ధత కల్పించాలని దళిత క్రిస్టియన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిటీ జిల్లా సమన్వయకర్త చిన్నం డేవిడ్ విలియమ్స్ కోరారు. శనివారం అమరావతి రోడ్డులోని మదర్ థెరెసా భవనంలో నిర్వహించిన దళిత క్రైస్తవుల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడారు. కార్యక్రమంలో ఆల్ ఇండియా దళిత క్రిస్టియన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షుడు, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ తదితరులు పాల్గొన్నారు.

ఉచితంగా శిరస్త్రాణాల పంపిణీ

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే : నందమూరి హరికృష్ణ వర్ధంతి సందర్భంగా టీం తారక్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గుంటూరులో రోడ్డు ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ నిబంధనలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు రోడ్ సేఫ్టీ అవేర్‌నెస్ క్యాంపెయిన్ నిర్వహించారు. వాహనదారులకు 200 హెల్మెట్లు ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమానికి గుంటూరు సిటీ పోలీసులు అందించిన సహకారానికి టీం తారక్ ట్రస్ట్ కృతజ్ఞతలు తెలిపింది.

ఆటో డ్రైవర్‌పై దాడి

పట్టాభిపురం, న్యూస్‌టుడే : ఆటో డ్రైవర్‌పై దాడికి పాల్పడిన కొందరిపై అరండల్‌పేట ఠాణాలో కేసు నమోదు అయ్యింది. ద్వారకానగర్‌కు చెందిన షేక్ కరిముల్లా ఆటో డ్రైవర్‌గా జీవనం సాగిస్తున్నాడు. శనివారం తెల్లవారుజామున ఇంటి పక్క యువతితో ఇద్దరు కుర్రోళ్లు కలసి నడుచుకుంటూ వెళ్లడం చూసి ఈ సమయంలో ఏమిటీ..అని ప్రశ్నించారు. దీంతో ఆ ఇద్దరు కొందరిని పిలిపించుకొని వచ్చి గొడవ పెట్టుకొని కరిముల్లాపై దాడి చేయగా తలకు గాయాలయ్యాయి. ఈ క్రమంలో బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

(c) eenadu

శ్యామలానగర్ ఆర్వోబీకి తొలగిన అడ్డంకులు

భూసేకరణపై కొలిక్కి వచ్చిన ప్రక్రియ ● రూ.78.64 కోట్లతో వంతెన నిర్మాణం

ఈనాడు - అమరావతి

శ్యామలానగర్ ఆర్వోబీ నిర్మించే ప్రాంతం

గుంటూరు-నల్లపాడు రైల్వేమార్గంలో శ్యామలానగర్ ఎల్‌సీ నంబరు 312 వద్ద రూ.78.64 కోట్లతో రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్వోబీ) నిర్మాణానికి అడ్డంకులు తొలగిపోయాయి. ఇప్పటికే రైల్వేశాఖ నిధులు మంజూరు చేయడంతో త్వరలోనే భూసేకరణ ప్రకటనకు రెవెన్యూశాఖ కసరత్తు చేస్తోంది. వంతెన నిర్మాణం పూర్తయితే దశాబ్దాలుగా నగరవాసులు పడుతున్న కష్టాలకు పరిష్కారం లభిస్తుంది.

పదేళ్లుగా పెండింగ్‌లో...: గతంలోనే నిధులు మంజూరైనా ఆర్వోబీ నిర్మాణానికి భూసేకరణ సమస్య కొలిక్కి రాకపోవడంతో పనులు ప్రారంభం కాలేదు. ఓ దశలో ఆర్‌యూబీ నిర్మాణాన్ని సైతం ప్రతిపాదించారు. పదేళ్లుగా వివిధ కారణాలతో నిర్మాణం పట్టాలెక్కలేదు. కేంద్రసహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ చొరవ తీసుకుని రైల్వేశాఖతో నిధులు మంజూరు చేయించడంతోపాటు రెవెన్యూవర్గాలు, స్థానికులతో పలుమార్లు చర్చించి మార్గం సుగమం చేశారు. ఇటీవలే రెవెన్యూ యంత్రాంగం అవసరమైన స్థలాన్ని సర్వే చేసి తుది నివేదికను రైల్వేశాఖకు పంపింది. అక్కడి నుంచి అలైన్‌మెంట్ ప్రకారం ఎల్‌పీ షెడ్యూల్ ఇచ్చిన వెంటనే భూసేకరణ ప్రకటన ఇచ్చి ప్రక్రియ ప్రారంభిస్తారు. వంతెనకు ఇరువైపులా 3.28 ఎకరాలను సేకరించాల్సి ఉంటుందని తేల్చారు.

నిత్యం నరకయాతన: శ్యామలానగర్‌లో రైల్వేగేటు పడితే వాహనచోదకుల కష్టాలు వర్ణనాతీతం. గేటు తెరిచాక ఇరుకు మార్గంలో అటుఇటు రాకపోకలకు 15 నిమిషాలకుపైగా సమయం పడుతోంది. ఉదయం, సాయంత్రం వేళల్లో గేటు తీశాక ట్రాఫిక్ క్రమబద్ధీకరణ కాకముందే మళ్లీ రైలు రావడంతో గేటు మూసేస్తున్నారు. ఫలితంగా ట్రాఫిక్ భారీగా నిలిచిపోతోంది.

తగిన జాగ్రత్తలతో అలైన్‌మెంట్

ఎస్వీఎన్ కాలనీ, గుజ్జనగుండ్ల, జేకేజీ కళాశాల రోడ్డు, విద్యానగర్, నవభారత్‌నగర్, రాజేంద్రనగర్, పట్టాభిపురం, శ్యామలానగర్ ప్రాంతవాసులు పల్నాడు వైపు శ్యామలానగర్ గేటు మీదుగా వెళ్తారు. గేటుకు అటువైపు ప్రముఖ విద్యా సంస్థలు ఉండడంతో విద్యార్థుల బస్సులూ వెళ్తుంటాయి. వర్షం వచ్చినప్పుడు కంకరగుంట ఆర్‌యూబీ నీటితో నిండిపోతే వంతెనపై రద్దీ ఎక్కువై ఏటీ అగ్రహారం జీరో లైను మీదుగా ప్రయాణించి శ్యామలానగర్ గేటు దాటి నగరంలోకి వస్తుంటారు. స్థానికుల సమస్యలను పరిగణనలోకి తీసుకుని సాంకేతికంగా అవసరమైన స్థలాన్ని మాత్రమే తీసుకోవడంతోపాటు అలైన్‌మెంట్‌లో తగిన జాగ్రత్తలతో నిర్ణయం తీసుకోవడంతో సమస్య కొలిక్కి వచ్చింది.

తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు

481 మందిపై కేసులు.. రూ.2.91 లక్షల జరిమానా

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: రహదారుల భద్రత, ట్రాఫిక్ నిబంధనల అమలు కట్టుదిట్టంలో భాగంగా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాలతో శనివారం జిల్లా వ్యాప్తంగా పోలీసులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ప్రధాన కూడళ్లు, రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న ప్రదేశాలు, 20 బ్లాక్ స్పాట్‌లు, మరో 15 కీలక ప్రాంతాల్లో పోలీసులు వాహనాలు తనిఖీలు చేశారు. శిరస్త్రాణం ధరించని వారిపై, ట్రిబుల్ రైడింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్, మద్యం తాగి వాహనం నడపడం, మైనర్ డ్రైవింగ్.. ఇలా ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించిన 481 మందిపై కేసులు నమోదు చేసి కౌన్సెలింగ్ నిర్వహించారు. రూ.2,91,541 జరిమానా విధించారు.

ఈ శ్రావణ మాసంలో మీ ఈనాడు పెళ్లిపందిరితో... సంతోషకరమైన పెళ్లిళ్లకు శ్రీకారం!

కమ్మ కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు కమ్మ కుల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, **కమ్మ కుల అవివాహిత** వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు **నేడు (30 ఆదివారం, ఆగస్టు 2026) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు** ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు **92475 20500 & 95501 28306** ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు పైన తెలిపిన ఫోన్ నెంబర్లకు సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

నోట్: ఈ శ్రావణమాసంలో ప్రతి ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ నమోదుతో ★ ఒక నెల ప్రొఫైల్ హైలైటర్ (మీ ప్రొఫైల్‌ను ఎక్కువ మంది చూసుకునే అవకాశం) ★ అపరిమిత ఎక్స్‌ప్రెస్ ఇంట్రెస్ట్‌లు (మీకు నచ్చిన సంబంధాలకు ఆసక్తి తెలియజేసే అవకాశం)

మానవతా దృక్పథంతో సమస్యల పరిష్కారం

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ సాయికాంత్ వర్మ

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే : అధికారులు మానవతా దృక్పథంతో వ్యవహరించి వృద్ధులు, దివ్యాంగులకు సేవలు అందజేయాలని కలెక్టర్ సి.ఎం.సాయికాంత్ వర్మ ఆదేశించారు. శనివారం కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలోని ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో దివ్యాంగులు, వృద్ధులు, ఒడ్డీగులు, ఎస్సీ, ఎస్టీల సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించారు. ఆయన బాధితుల నుంచి అర్జీలు స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుంచి విభిన్న ప్రతిభావంతులు.. తాము ఎదుర్కొంటున్న సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. కలెక్టర్ మాట్లాడుతూ ఆయా వర్గాలకు చెందిన వారు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా చర్యలు చేపట్టామని తెలిపారు. కార్యక్రమంలో డీఆర్వో ఖాజావలి, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ● కుటుంబ పింఛను కోసం దరఖాస్తు చేసుకున్న అర్జీదారుడి నుంచి జిల్లా ఆడిట్ శాఖ అధికారి కార్యాలయంలో పనిచేస్తున్న ఓ ఉద్యోగి డబ్బులు తీసుకున్నారు. పింఛను ప్రతిపాదనలు పంపకుండానే బదిలీ అయ్యారని, ఇప్పుడు వచ్చిన ఉద్యోగి సైతం ప్రతిపాదనలు పంపడం లేదని బాధితుడు ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణ చేసి నివేదిక ఇవ్వాలని డీఏవో శ్రీకాంత్‌ను కలెక్టర్ ఆదేశించారు.

అమరావతి రింగ్ రోడ్డు ప్రాజెక్టుపై కేంద్రంతో సంప్రదింపులు

పనులను పరిశీలిస్తున్న మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్యే రామాంజనేయులు, అధికారులు

గుంటూరు (పట్టాభిపురం), న్యూస్‌టుడే : ఇన్నర్ రింగ్‌రోడ్డు పూర్తయితే అభివృద్ధి మరింత వేగవంతమవుతుందని, ప్రాంతీయ అభివృద్ధికి ఇది ఉపయోగపడుతుందని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ పేర్కొన్నారు. అమరావతి రింగ్‌రోడ్డు ప్రాజెక్టుపై కేంద్రంతో సంప్రదింపులు జరుగుతున్నట్లు చెప్పారు. భవిష్యత్ అవసరాల దృష్ట్యా సీఎం చంద్రబాబు భారీ ప్రణాళికలు ప్రతిపాదించారని తెలిపారు. జాతీయ రహదారి అధికారులతో మాట్లాడి ఒక్కో సమస్య పరిష్కరించుకుంటూ వస్తున్నామని వివరించారు. శ్యామలాపురం నుంచి పెదపలకలూరు వరకు చేపడుతున్న ఇన్నర్ రింగ్‌రోడ్డు మూడో విడత పనుల్ని.. శనివారం ఆయన ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు, అధికారులతో కలిసి పరిశీలించారు. పెమ్మసాని మాట్లాడుతూ.. 4.25 కిలోమీటర్ల మేర మూడో విడత పనులు చేపట్టినట్లు చెప్పారు. వైకాపా హయాంలో పనులు ముందుకు సాగలేదన్నారు. ఇప్పుడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు సహకారంతో రహదారి పరిధిలో అపరిష్కృతంగా ఉన్న సమస్యల్ని పరిష్కరించి.. పనులకు మార్గం సుగమం చేశామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారంతో రూ.48 కోట్లు మంజూరు చేసి పనులు ప్రారంభించామన్నారు. కొన్ని ప్రాంతాల్లో ఎత్తు పెరగడం వల్ల హై టెన్షన్ విద్యుత్ తీగలు మార్చాల్సి ఉందన్నారు. దీనికి రూ.2 కోట్ల నుంచి రూ.3 కోట్ల వరకు అదనంగా ఖర్చు అయ్యే అవకాశం ఉందని తెలిపారు. సాగర్ కాల్వల క్రాసింగ్ వద్ద అదనపు కల్వర్టులు నిర్మించాలని చెప్పారు. ప్రస్తుత ఇన్నర్ రింగ్‌రోడ్డును పేరేచర్ల జంక్షన్ వరకు విస్తరించాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. ఇది పూర్తయితే పల్నాడు ప్రజలకు అమరావతి అనుసంధానం పెరుగుతుందని చెప్పారు. దీనికి రూ.15 కోట్లు నుంచి రూ.20 కోట్లు వరకు వ్యయం అవుతుందన్నారు. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఇప్పటికే లేఖ రాశామన్నారు. గుంటూరు కార్పొరేషన్, సీఆర్‌డీఏకు మరిన్ని అభివృద్ధి అవకాశాలు ఏర్పడతాయని ఆయన వివరించారు.

రైతులకు మెరుగైన సేవలు

యువ రైతుకు ధ్రువపత్రం అందజేస్తున్న డైరెక్టర్ మీరా, వీసీ రమణ

జిల్లాపరిషత్తు (గుంటూరు), న్యూస్‌టుడే : రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు వసతి గ్గినన్ని ప్రతిపాదనలు చేసినట్లు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు తెలిపారు. శ్రీవేంకటేశ్వర పశు విశ్వవిద్యాలయం, ఐకార్-అటారి ఏడో జోన్ సంయుక్త భాగస్వామ్యంతో గుంటూరుకు సమీపంలోని లాం కృషి విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన రైతుల పసిడి గ్రుహిస్తున్న ఢిల్లీ నుంచి ఐకార్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ రాజ్‌బీర్ సింగ్ వర్చువల్ విధానంలో కార్యక్రమం ప్రారంభించారు. ఎమ్మెల్యే రామాంజనేయులు కిసాన్ మేళాను ప్రారంభించి మాట్లాడారు. వ్యవసాయంలో ఆధునిక సాంకేతికత, శాస్త్రీయ పద్ధతులపై అవగాహన కల్పించాలని చెప్పారు. ఐకార్-అటారి ఏడో జోన్ డైరెక్టర్ షేక్ ఎన్.మీరా మాట్లాడుతూ.. రైతులు మెరుగైన పంటల వినియోగం, సమగ్ర పంట, పశు సంవర్ధక నిర్వహణ, నైపుణ్యాభివృద్ధి, గ్రామీణ యువతకు ఉపాధి కల్పనపై దృష్టి సారించాలన్నారు. వాతావరణ అనుకూల వ్యవసాయం, హెచ్‌డీపీఎస్ పత్తి, నాణ్యమైన విత్తనాలు, తేనెటీగల పెంపకం, వ్యవసాయ ఆధారిత వ్యాపారాలు రైతుల వద్దకు తీసుకెళ్లాలని సూచించారు. రైతులకు పంటల విత్తనాలు పంపిణీ చేశారు. తేనెటీగల పెంపకంలో శిక్షణ పొందుతున్న గ్రామీణ యువతకు శ్రీవేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ జె.వి.రమణ ధ్రువపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఎస్వీవీయూ డీఈ బి.శోభామణి, లాం కేవీకే అధిపతి, ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎం.యుగంధర్‌కుమార్, శాస్త్రవేత్తలు, రైతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తప్పులు లేని ఓటరు జాబితానే లక్ష్యం

మాట్లాడుతున్న జిల్లా ఓటరు జాబితా పరిశీలకులు రోణంకి కూర్మనాథ్

జిల్లా పరిషత్తు (గుంటూరు), న్యూస్‌టుడే : తప్పులు లేని ఓటరు జాబితా రూపొందించడమే సర్ (ఎస్.ఐ.ఆర్) లక్ష్యమని జిల్లా ఓటరు జాబితా పరిశీలకులు రోణంకి కూర్మనాథ్ అన్నారు. కలెక్టర్ కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో శనివారం సర్‌పై సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో ఇప్పటి వరకు పొన్నూరు, తెనాలి మినహా అన్ని నియోజకవర్గాల్లో పర్యటించినట్లు తెలిపారు. రాజకీయ పార్టీలు క్రియాశీలకంగా పని చేయాలని కోరారు. బూత్ స్థాయి అధికారులు, ఏజెంట్ల విధానాలు వివరించారు. కలెక్టర్ సి.ఎం.సాయి కాంత్ వర్మ మాట్లాడుతూ.. సర్ నోటీసుల జారీ ప్రక్రియ పూర్తయిందన్నారు. జిల్లాలో మొత్తం 1,68,218 మందికి నోటీసులు ఇవ్వగా.. 1,07,427 కేసుల విచారణ పూర్తయిందన్నారు. 12,590 మందికి నోటీసులు జారీ చేసిన సమయంలోగా విచారణ పూర్తి కాకపోవడంతో మళ్లీ విచారణ తేదీలు ఇచ్చినట్లు చెప్పారు. అర్హత లేని కేసులు 742 గుర్తించినట్లు తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు స్థానిక సంస్థల ఎన్నికలకు ఓటరు జాబితా పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుందని రాజకీయ పార్టీల ప్రతినిధుల ప్రశ్నలకు స్పందనగా చెప్పారు. ఫారం-6పై త్వరితగతిన చర్యలు తీసుకోవాలని.. ఫారం-7లో తొలగించిన ఓటర్ల వివరాలు అందజేయాలని పార్టీల ప్రతినిధులు కోరారు. సమావేశంలో డీఆర్వో ఖాజావలి, గుంటూరు, తెనాలి ఆర్డీవోలు శ్రీనివాసరావు, శ్రీరమణి, ఈఆర్వోలు గంగరాజు, పద్మావతి, లక్ష్మీకుమారి, పార్టీల ప్రతినిధులు కంచర్ల శివరామయ్య (తెదేపా), వై.పిచ్చిరెడ్డి (వైకాపా), సి.హెచ్.త్రినాథ్ (జనసేన), బోట్ల బ్రహ్మయ్య (కాంగ్రెస్), టి.సేవకుమార్ (ఆప్), సి.హెచ్.వాసు (బీఎస్పీ) తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్తు అంతరాయాల నివారణే లక్ష్యం

సమీక్షలో సీఎండీ పుల్లారెడ్డి, అధికారులు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: అంతరాయాలు లేని మెరుగైన విద్యుత్తు సరఫరాను అందించడమే లక్ష్యమని, ఈ మేరకు సమస్యలను పరిష్కరించాలని ఏపీసీపీడీసీఎల్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ పుల్లారెడ్డి స్పష్టం చేశారు. శనివారం తెనాలి కార్యాలయంలో డివిజన్‌లో విద్యుత్తు సేవల తీరుపై సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వం నుంచి బీసీలకూ అందనున్న సౌర విద్యుత్తు ఏర్పాట్లు, ఆన్‌లైన్ సేవలు, నూతన కనెక్షన్లు, నూతన సబ్‌స్టేషన్ల నిర్మాణం తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు. పలు సూచనలు చేశారు. ఆవుల మురళీకృష్ణ యాదవ్, చల్లా రమేష్, అక్కల సత్యనారాయణ డివిజన్‌లోని అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మచిలీపట్నం, శివమొగ్గ టౌన్ మధ్య ప్రత్యేక రైలు

విజయవాడ(రైల్వేస్టేషన్), న్యూస్‌టుడే: ప్రయాణికుల సౌకర్యార్థం మచిలీపట్నం, శివమొగ్గ టౌన్ మధ్య ప్రత్యేక రైలు నడుపుతున్నట్లు విజయవాడ రైల్వే అధికారులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రైలు నంబరు 07217 ప్రత్యేక రైలు ఈ నెల 30వ తేదీ ఆదివారం మధ్యాహ్నం 3.55కి మచిలీపట్నంలో బయలుదేరి సోమవారం మధ్యాహ్నం 3గంటలకు శివమొగ్గ టౌన్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో ఇదే రైలు 07218 శివమొగ్గ టౌన్‌లో సెప్టెంబరు 2వ తేదీ సాయంత్రం 5.40కి బయలుదేరి మరుసటిరోజు మధ్యాహ్నం 3.55కి మచిలీపట్నం చేరుతుంది. ఈ రైలు గుడివాడ, విజయవాడ, కృష్ణకెనాల్, గుంటూరు, నరసరావుపేట, దొనకొండ, మార్కాపురం, కంభం, గిద్దలూరు, నంద్యాల, బేతంచర్ల, డోన్, గుత్తి, అనంతపురం, ధర్మవరం, సత్యసాయి ప్రశాంతి నిలయం, హిందూపురం, యలహంక, భద్రావతి స్టేషన్లలో ఆగుతుంది.

అదరగొట్టారు.. ఛాంపియన్లుగా నిలిచారు

ఈనాడు, చిత్తూరు, న్యూస్‌టుడే, తిరుపతి క్రీడలు: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన అమరావతి ఛాంపియన్ షిప్ పోటీలు అంగరంగ వైభవంగా ముగిశాయి. శనివారం కబడ్డీ, హాకీ, ఖోఖో, వాలీబాల్, బాస్కెట్‌బాల్ క్రీడల ఫైనల్ పోటీలు నిర్వహించారు. విజేతలకు అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, మంత్రులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, కొల్లు రవీంద్ర, శాప్ ఛైర్మన్ రవినాయుడు, ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాస్, తిరుపతి కలెక్టర్ వెంకటేశ్వర్ బహుమతులు అందజేశారు.

వాలీబాల్ అండర్-23 మహిళా విభాగంలో మొదటి స్థానం సాధించిన గుంటూరు జట్టు

బాస్కెట్‌బాల్ అండర్-23 పురుషుల విభాగంలో విజేతగా గుంటూరు జట్టు

ఎల్‌నినో దెబ్బకు ఎండిపోతున్న పంటలు

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: రెండేళ్ల నుంచి సాగు చేసిన ఉద్యాన పంటలు ఎల్‌నినో ప్రభావంతో నీరు లేక వడపడి ఎండిపోతున్నాయని యువ రైతు చెన్నారెడ్డి రామకోటిరెడ్డి తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రత్తిపాడుకు చెందిన రామకోటిరెడ్డి తనకున్న 4 ఎకరాల పొలంలో మామిడి, సపోటా, అంజీరా, సీతాఫలం, జామ మొక్కలను నాటి ప్రకృతి సాగు చేస్తున్నారు. పొలం చుట్టూ కంచె, బిందుసేద్యం పరికరాలు, సాగు, ఇతర అవసరాలకు రూ.27 లక్షల వరకు ఖర్చు చేశారు. ఉద్యానశాఖ ద్వారా నీటికుంట తీయించుకుని బిందుసేద్యం పద్ధతి అనుసరిస్తున్నారు. వర్షాలు లేకపోవడంతో కుంటలో నీరు పూర్తిగా తగ్గిపోయింది. సమీపంలోని మరో కుంటలో ఉన్న నీటిని ఇప్పించాలని ఈనెల 17న తహసీల్దారు కార్యాలయంలో అర్జీ ఇచ్చారు. అర్జీని సిబ్బంది ఆన్‌లైన్ చేయలేదు. అధికారుల నుంచి ఎలాంటి స్పందన లేదు. దీంతో పంట మొక్కలు వడిపడి గాలులకు ఎండుముఖం పట్టడంతో యువరైతు తీవ్ర ఆవేదన చెందుతున్నారు. పంటలకు బీమా చేయిద్దామని అధికారులను అడిగితే అయిదేళ్ల తర్వాత చేస్తామని, రెండేళ్లకు బీమా చేయడం వీలుకాదని చెబుతున్నారని వాపోతున్నారు. అధికారులు ఏదైనా మార్గం చూపాలని కోరుతున్నారు.

వడబడిన జామ మొక్క

అమరావతిలో రూ.120 కోట్లతో ఇంటర్నేషనల్ స్కూల్

సెయింట్ మేరీస్ సంస్థ ప్రతినిధులకు రిజిస్ట్రేషన్ పత్రాలు అందజేస్తున్న జుబిన్ రాయ్

తుళ్లూరు, న్యూస్‌టుడే: రాజధాని అమరావతిలో సెయింట్ మేరీస్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో శంక్టా మారియా ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటు కానుంది. ఈ సంస్థకు తుళ్లూరు సమీపంలో ఏపీ సీఆర్డీఏ 7.97 ఎకరాల భూమిని కేటాయించింది. అత్యుత్తమ సదుపాయాలతో నిర్మించనున్న ఈ ప్రాజెక్టు కోసం సెయింట్ మేరీస్ ఎడ్యుకేషనల్ సంస్థ రూ.120 కోట్లను అమరావతిలో పెట్టుబడి పెట్టనుంది. దీంతోపాటు మరికొంత వర్కింగ్ క్యాపిటల్‌ను సమకూర్చుకోనున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. తొలి దశలో 1.70 లక్షల చదరపు అడుగుల నిర్మాణాన్ని చేపట్టనున్నారు. అనంతరం 2.70 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణానికి అభివృద్ధి చేయనున్నారు. సుమారు 800 మంది విద్యార్థులకు విద్య, వసతి, క్రీడలు తదితర సౌకర్యాలను అందుబాటులోకి తీసుకురానున్నారు. ఈ సంస్థ ద్వారా సుమారు 200 మందికి ప్రత్యక్షంగా, మరో 100 మందికి పరోక్షంగా ఉపాధి కల్పించనున్నారు. శనివారం ఈ ప్రాజెక్టుకు సంబంధించిన అగ్రిమెంట్ పూర్తి చేశారు. ఏపీ సీఆర్డీఏ ఎస్టేట్స్ విభాగం జాయింట్ డైరెక్టర్ జుబిన్‌రాయ్ అగ్రిమెంట్ పత్రాలను సంస్థ ప్రతినిధులకు మందడం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అందజేశారు.

పీఆర్సీ బకాయిల విడుదలకు డిమాండ్

నిరసన తెలుపుతున్న డాక్టర్స్ అసోసియేషన్ నాయకులు

గుంటూరు వైద్యం, న్యూస్‌టుడే : రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ బోధనాసుపత్రిలో పని చేస్తున్న వైద్యుల సమస్యలను పరిష్కరించాలని గవర్నమెంట్ డాక్టర్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (జీడీఏ-ఏపీ) జనరల్ సెక్రటరీ డాక్టర్ స్వరూప్ కాంత్ డిమాండ్ చేశారు. శనివారం గుంటూరు జీఎంసీ, జీజీహెచ్ యూనిట్ ఆధ్వర్యంలో వైద్య కళాశాల ప్రిన్సిపల్ కార్యాలయం వద్ద నల్లబ్యాడ్జిలు ధరించి నిరసన తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. డీఎంఈ ప్రభుత్వ వైద్యులకు 2016 నుంచి రావాల్సిన పీఆర్సీ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. పీహెచ్‌సీ, సెకండరీ హెల్త్ వైద్యులకు టైమ్ బౌండ్ ప్రమోషన్లు ఇవ్వాలని, వైద్యాధికారులందరికీ సీనియారిటీ ప్రకారం పదోన్నతులు కల్పించాలని కోరారు. నాన్ ప్రైవేట్ ప్రాక్టీస్ అలవెన్సు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. పెండింగ్‌లో ఉన్న ఇతర బకాయిలు చెల్లించాలని కోరారు. తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం తీర్చాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జీడీఏఏపీ జీఎంసీ, జీజీహెచ్ గుంటూరు యూనిట్ కార్యవర్గ సభ్యులు, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

గాంధీ మార్గం.. ఆదర్శనీయం

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: 21వ శతాబ్దంలోనూ గాంధీ చూపిన మార్గాలు ఆదర్శనీయమని ఉన్నాయని ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కేపీసీ గాంధీ అన్నారు. శనివారం ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని మహాత్మాగాంధీ అధ్యయన కేంద్రం ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ ఫర్ ఆల్ టైమ్స్ పేరుతో నిర్వహించిన జాతీయ సదస్సుకు డాక్టర్ కేపీసీ గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. 21వ శతాబ్దంలోనూ గాంధీ ఆచరించిన శాంతి, సత్యం, అహింస, ధర్మం, అనేవి ప్రగతిశీల మార్గాలని చెప్పారు. ఇన్‌ఛార్జి వీసీ ఆచార్య గంగాధర్ మాట్లాడుతూ జెన్ జీ కూడా మహాత్మగాంధీ చూపించిన అహింసా పద్ధతిలోనే నడుస్తోందన్నారు. తొలిసారి ఏఎన్‌యూకి విచ్చేసిన కేపీసీ గాంధీని ఇన్‌ఛార్జి వీసీ ఆచార్య గంగాధర్ ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మాజీ ఉపకులపతి ఆచార్య బాలమోహన్‌దాస్, ఆచార్య ప్రసాద్, డాక్టర్ క్రాంతి, రెక్టార్ ఆచార్య శివరామ్‌ప్రసాద్, ఆచార్య త్రిమూర్తిరావు, ఆచార్య సురేష్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ కేపీసీ గాంధీకి జ్ఞాపిక అందజేస్తున్న ఇన్‌ఛార్జి వీసీ ఆచార్య గంగాధర్

ప్రసంగిస్తున్న జిల్లా రెవెన్యూ అధికారి ఖాజావలి

మాదకద్రవ్యాలు అరికట్టేందుకు కఠిన చర్యలు

జిల్లా పరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే : జిల్లాలో గంజాయి, ఇతర మాదకద్రవ్యాల వ్యాప్తిని అరికట్టేందుకు ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పని చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి ఖాజావలి అన్నారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలో నార్కోటిక్స్ కో-ఆర్డినేషన్ సెంటర్ జిల్లా స్థాయి కమిటీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. మాదక ద్రవ్యాలు వల్ల కలిగే అనర్థాల గురించి పాఠశాల, కళాశాలల స్థాయిలో ప్రతి విద్యార్థికి అవగాహన కలిగించాలని సూచించారు. పీఐటీ, ఎన్‌డీపీఎస్ చట్టాలు అమలు చేసి.. డ్రగ్స్ హాట్ స్పాట్లను గుర్తించాలన్నారు. పాడుబడిన భవనాలను కూల్చి వేసేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా అదనపు ఎస్పీ రమణమూర్తి గత సమావేశంలో తీసుకున్న చర్యల నివేదికను వివరించారు. సమావేశంలో ఆయా శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

క్రీడా మైదానాల అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి పెట్టాలి

పట్నంబజారు, న్యూస్‌టుడే: రాష్ట్రంలో క్రీడా మైదానాల అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని ఏపీ కాంగ్రెస్ కమిటీ స్పోర్ట్స్ సెల్ ఛైర్మన్ జీవీవీఎస్ కమలాకరరావు కోరారు. రాష్ట్ర పర్యటనలో భాగంగా ఆయన శనివారం గుంటూరు వచ్చారు. రాజీవ్‌గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్న క్రీడాకారులకు ప్రభుత్వం నుంచి తగిన ఆర్థిక సహాయం అందడం లేదని పేర్కొన్నారు. క్రీడాకారులకు ప్రభుత్వం ఉద్యోగ అవకాశాలు, రిజర్వేషన్లు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. డీసీసీ అధ్యక్షుడు యన్నం సుధీర్‌బాబు మాట్లాడుతూ ఆట స్థలాల్ని ఇతర అవసరాలకు వినియోగిస్తున్నారని ఆరోపించారు. త్వరలో కాంగ్రెస్ పార్టీ క్రీడా విభాగం తరఫున పోటీలు నిర్వహించి ప్రతిభను వెలికి తీస్తామని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే షేక్ మస్తాన్‌వలి మాట్లాడుతూ క్రీడాకారుల్ని ప్రోత్సహించేందుకు కాంగ్రెస్ నూతన విధానాల్ని అవలంబిస్తోందని పేర్కొన్నారు. సమావేశంలో నగర అధ్యక్షుడు ఖలీల్, గడ్డం పాల్, జాన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఛైర్మన్ కమలాకరరావు. ప్రతినిధులు

అనుమానాస్పద స్థితిలో బాలిక మృతి

పట్నంబజారు: తీవ్ర రక్తస్రావంతో.. అనుమానాస్పద స్థితిలో 11 ఏళ్ల బాలిక మృతి చెందిన ఘటన గుంటూరు నగరంలో చోటుచేసుకుంది. నల్లచెరువుకు చెందిన భార్యాభర్తలది ప్రేమ వివాహం. వీరికి ముగ్గురు ఆడపిల్లలు, ఒక అబ్బాయి సంతానం. 2021లో మనస్పర్థలొచ్చి విడిపోయారు. పెద్ద కుమార్తె, కుమారుడు భార్య పోషణలో ఉన్నారు. మిగిలిన ఇద్దరు కుమార్తెలతో భర్త వేరేగా మరో మహిళతో కలిసి ఉంటున్నాడు. భార్య మరో వ్యక్తితో సన్నిహితంగా అల్లినగర్‌లో ఉంటోంది. ఇటీవల పెద్ద కుమార్తె నిద్రిస్తున్నప్పుడు బల్లి పడడంతో ఉలిక్కిపడి మంచంపైకి దూకిందని, ఆ సమయంలో ఆమె తొడకు గాయమైందని.. అప్పట్నుంచి నొప్పితో బాధపడుతున్న ఆమెకు ఆర్ఎంపీ వద్ద చికిత్స చేయించారు. తీవ్ర రక్తస్రావం కావడంతో ఈ నెల 25న గుంటూరు ప్రభుత్వాసుపత్రిలో చేర్చారు. రక్తస్రావం గురించి చెప్పకుండా కడుపునొప్పి అని ఓపీ రాయించారు. చికిత్స అనంతరం కుమార్తెను తల్లి ఇంటికి తీసుకెళ్లిపోయింది. శనివారం ఆమె తన భర్తకు ఫోన్ చేసి పెద్ద కుమార్తెకు ఆరోగ్యం బాగోలేదని.. ఆసుపత్రికి తీసుకెళ్లాలని కోరింది. కళ్లు తిరిగి పడిపోయి.. ముక్కు వెంబడి రక్తం కారుతున్న స్థితిలో ఉన్న కుమార్తెను ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లారు. అప్పటికే ఆమె ప్రాణాలు కోల్పోయిందని వైద్యులు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు. పోస్టుమార్టం నివేదిక వచ్చాక తదుపరి చర్యలు తీసుకుంటామని సీఐ వెంకటప్రసాద్ తెలిపారు. గుర్తు తెలియని వ్యక్తులు బాలికపై అఘాయిత్యానికి పాల్పడడంతో తీవ్ర రక్తస్రావం జరిగి ప్రాణాలు కోల్పోయిందని తండ్రి ఆరోపిస్తున్నారు. బాలిక ఒంటిపై గాయాలున్నట్లు వైద్యులు గుర్తించినట్లు తెలిసింది.

అవినీతి ఆరోపణలపై జడ్పీ సీఈవో విచారణ

దుగ్గిరాల, న్యూస్‌టుడే: దుగ్గిరాల ఎంపీడీవోగా కుసుమ శ్రీదేవి ఉన్న సమయంలో అవినీతి జరిగిందంటూ వచ్చిన ఫిర్యాదుపై జడ్పీ సీఈవో జ్యోతిబసు శనివారం విచారణ చేపట్టారు. జగనన్న కాలనీలో స్థలాలకు మెరకలు, రోడ్లు వేసే విషయంలో 2019 నుంచి 2022 వరకూ జరిగిన పనుల్లో అవినీతి జరిగిందని నర్రా పిచ్చయ్య పలు ఫిర్యాదులు చేశారు. దీనిపై జ్యోతిబసు రికార్డులు పరిశీలించారు. ఆ సందర్భంగా దుగ్గిరాల వచ్చిన అప్పటి ఎంపీడీవో, ప్రస్తుతం సెలవులో ఉన్న డీఎల్‌డీవో సునీత మాట్లాడుతూ దుగ్గిరాలలో నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు అనే కార్యక్రమంలో అవినీతి జరిగినట్లు నర్రా పిచ్చయ్య అర్జీలు పెడుతూ రూ.10 లక్షలు డిమాండ్ చేసినట్లు ఆరోపించారు. అప్పట్లో ఇళ్లస్థలాల సేకరణ, మౌలిక సదుపాయాల కల్పనకు 11 గ్రామాల్లో 20 పనులు చేశామన్నారు. దాదాపు 70 ఎకరాల్లో మెరక వేయడం, రోడ్డు పనులు చేశామన్నారు. నర్రా పిచ్చయ్య తనపై గతంలోనూ అవినీతి ఆరోపణలు చేశారన్నారు. అప్పట్లో జడ్పీ డిప్యూటీ సీఈవో విచారించి ఎటువంటి అవినీతి లేదని తేల్చారన్నారు. అయినా మళ్లీ మళ్లీ ఫిర్యాదులు చేస్తూ ఇబ్బంది పెడుతున్నారన్నారు. అవినీతి జరగలేదని, దీనికి సంబంధించిన రికార్డులన్నీ ఉన్నాయని చెప్పారు. తాజాగా అతను ఇచ్చిన ఫిర్యాదుతో మళ్లీ తనపై విచారణ జరుగుతోందని చెప్పారు. విచారణ అనంతరం చట్టపరంగా తాము చర్య తీసుకుంటామని చెప్పారు.

స్థలం అమ్మకానికి ఉందని మోసం

గుంటూరు, న్యూస్‌టుడే: స్థలం అమ్మకానికి ఉందని చెప్పి మోసం చేసిన ఘటనపై మేడికొండూరు స్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు ప్రస్తుతం తెనాలి పట్టణ పోలీస్‌స్టేషన్‌లో పనిచేస్తున్న కానిస్టేబుల్ స్వామిదాస్ 2013-18 మధ్య కాలంలో మేడికొండూరు స్టేషన్లో విధులు నిర్వర్తించారు. ఆ సమయంలో ఆయనకు రాజా అనే వ్యక్తితో పరిచయమైంది. ఈ క్రమంలో 2025 మార్చిలో కానిస్టేబుల్ తాను 50 సెంట్ల స్థలం కొనాలని భావిస్తున్నట్లు రాజాతో చెప్పారు. డోకిపర్రు గ్రామ పరిధిలో 3.20 ఎకరాల ప్లాట్ ఉంది. రూ.1.01 కోట్ల ఖరీదని స్వామిదాస్‌కు రాజా చెప్పారు. సరిపడా డబ్బులు కానిస్టేబుల్ దగ్గర లేకపోవడంతో ఇతరుల ద్వారా సొమ్ము సమకూర్చుకొని మూడు నెలల వ్యవధిలో విడతల వారీగా రూ.1.01 కోట్లు చెల్లించాడు. తర్వాత స్థలం గురించి రాజాని కానిస్టేబుల్ అడగ్గా భూమి విలువ బాగా పెరిగిందని చెబుతూ..కాలయాపన చేస్తూ వచ్చారు. ఆ తరువాత ఈ విషయమై అడుగుతుంటే రాజా బెదిరింపులకు పాల్పడుతున్నాడని కానిస్టేబుల్ మేడికొండూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

91.9FM Vijayawada ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

ఆదివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్	ఉ. 7 - ఉ. 9
రాశి వాసి	ఉ. 9 - ఉ. 10
ఎక్స్‌ట్రా డోస్	ఉ. 10 - మ. 2
ఈవారం అతిథి	మ. 2 - సా. 5
టెస్ట్ డ్రైవ్	సా. 5 - రా. 7
#హాష్‌టాగ్	రా. 7 - రా. 9
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 9 - తె. 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 80080 03297

(c) eenadu